


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



మా జోలికొస్తే బిజెపి పునాదులు కదిలిస్తాం

గందరగోళానికి పార్టీ హైకమాండ్ ఫుల్‌స్టాప్ పెట్టాలి 05

అంబేద్కర్, రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్ క్రూర దాడి : కాంగ్రెస్



సంపుటి 08, సంచిక: 355 | బుధవారం | 26-11-2025 | ఖమ్మం | Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




# జిహెచ్‌ఎంసి విస్తరణ

### విలీనమయ్యే మున్సిపాలిటీలు

పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్

## 27 మున్సిపాలిటీలు గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం

- మూడు సర్కిళ్లుగా హైదరాబాద్ విభజన
- భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు
- వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లు
- మూడువేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు త్వరలోనే టెండర్లు
- కొత్త పరిశ్రమలకు సొంతంగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి
- జూబ్లీహిల్స్‌తో పాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు

**రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం**

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లన్నింటినీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి)లో విలీనం చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఒఆర్‌ఆర్‌ను ఆనుకుని ఉన్న 27 పట్టణ పురపాలక సంస్థలు పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్‌లను జిహెచ్‌ఎంసిలో విలీనం చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన జిహెచ్‌ఎంసి చట్టం, తెలంగాణ మున్సిపల్ చట్టాలకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ఎన్‌పిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం దాదాపు 4 గంటల పాటు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. మంత్రివర్గ నిర్ణయాలను తరువాయి 2లో

# మూడు విడతల్లో.. గ్రామ పంచాయతీ పోరు

**గ్రామాల్లో మోగిన ఎన్నికల నగారా**

- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- 12,728 సర్పంచ్, 1,12,242 వార్డులకు ఎన్నికలు
- అమలులోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు పోలింగ్
- 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఇసి



ప్రజాపక్షం/హైదరాబాద్

'గ్రామ పంచాయతీ' ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను మంగళవారం జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు డిసెంబర్ 11, 14, 17న మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చినట్టు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె గ్రామ పంచాయతీ ఎన్నికల వివరాలను వెల్లడించారు. ఇప్పటికే రిజర్వేషన్లు కూడా ఖరారు చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ జరుగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఈనెల 27వ

| | గ్రామ పంచాయతీ ఎన్నికలు | | |
|---|---|---|---|
| ఎన్నికల కార్యక్రమం | మొదటి | రెండవ | మూడవ |
| నామినేషన్ల స్వీకరణ | 27.11.2025 | 30.11.2025 | 03.12.2025 |
| నామినేషన్లకు చివరి తేదీ | 29.11.2025 | 02.12.2025 | 05.12.2025 |
| నామినేషన్ల ఉపసంహరణ | 03.12.2025 | 06.12.2025 | 09.12.2025 |
| ఎన్నికల తేదీ | 11.12.2025 | 14.12.2025 | 17.12.2025 |

తేదీ నుంచి మొదటి దశగా 4,236 సర్పంచ్ స్థానాలు,37,440 వార్డులకు, 30న రెండవ దశగా 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు, డిసెంబర్ 3వ తేదీన మూడవ దశగా 4,159 సర్పంచ్ స్థానాలకు 36,452 వార్డులకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. రాష్ట్రంలో కోటి 66 లక్షల మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారు. మూడు విడుతల ఎన్నికల తేదీలకు మధ్య రెండు రోజుల వ్యవధిని విధించారు.

**త్వరలోనే ఫిర్యాదు కోసం యాప్: రాణి కుముదిని**

పంచాయతీ రాజ్ ఎన్నికలకు ఈ సారి గ్రీవియన్స్ మాడ్యూల్‌ను కొత్తగా ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తెలిపారు. తమ వెబ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, రెండు,మూడు వారాల తర్వాత యాప్ ద్వారా ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పిస్తామని వివరించారు. ఇది వరకే సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్‌ను తరువాయి 2లో

# పైరసీతో పాటు బెట్టింగ్ ప్రమోషన్

- గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల ద్వారా రవికి డబ్బులు
- యాడ్ బుల్ బెట్టింగ్ కంపెనీ ఆయనదే
- నెదర్లాండ్‌లో సర్వర్లు, కరేబియన్ దీవుల్లో రవి బృందం : అదనపు సిపి శ్రీనివాస్



ప్రజాపక్షం/హైదరాబాద్

ఐ బొమ్మ రవి కేసులో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకున్న పోలీసులు అనేక విషయాలను రాబట్టారు. మంగళవారం సైబర్ క్రైమ్ అడిషనల్ పోలీసు కమిషనర్ శ్రీనివాస్ ఈ కేసుకు సంబంధించి కీలక విషయాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వెల్లడించారు. రవి సినిమాల పైరసీతో పాటే బెట్టింగ్ ప్రమోషన్ కూడా చేశారని గేమింగ్, బెట్టింగ్ యాప్ ద్వారా రవికి డబ్బులు వచ్చేవన్నారు. యాడ్ బుల్ అనే బెట్టింగ్ కంపెనీ రవికి చెందినదేనని ఈ కంపెనీకి డాలర్ల రూపంలో డబ్బ వచ్చేదని తెలిపారు. రవి సర్వర్లన్నీ నెదరలాండ్స్లో ఉన్నాయని రవి టీం ఇంకా కరేబియన్ దీవుల్లోనే ఉందన్నారు. హైదరాబాద్, వైజాగ్లో రవి తరువాయి 2లో

### జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లకు

# బంపర్ ఆఫర్

- ప్రతీ డివిజన్ అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయింపు
- రూ.కోటి నిధులతో నేరుగా ప్రతిపాదనలు చేయొచ్చు
- ఇన్‌చార్జి మంత్రి అనుమతితో మరో కోటి
- అభివృద్ధి నిధులు ప్రతిపాదనకు పాలకమండలి అమోదం

ప్రజాపక్షం/హైదరాబాద్

మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) పాలకమండలి సభ్యులు(కార్పొరేటర్ల) పదవీకాలం త్వరంలో ముగియనుంది. అయితే ప్రభుత్వం పదవీకాలం ముగిసే చివరి సమయంలో కార్పొరేటర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ.కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.ఒక కోటి నిధులతో నేరుగా కార్పొరేటర్లు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయవచ్చు అని, మరో రూ.కోటి నిధుల ప్రతిపాదనలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో నిధులు విడుదల చేయనున్నట్లు మేయర్ ప్రకటించారు. రూ.2 కోట్లతో డివిజన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలు కలుగుతుందని మేయర్ చెప్పారు. 150 డివిజన్‌లకు గాను రూ.300 కోట్లు కేటాయించనున్నట్లు మేయర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోగా, అందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని వెల్లడించారు. డివిజన్‌కు రూ.2 కోట్ల చొప్పున నిధుల మంజూరుకు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేయర్ విజయలక్ష్మి సభలో ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ సభ్యులు బాబా ఫసియుద్దీన్, సిఎన్ రెడ్డిలు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రతిపాదన జిహెచ్‌ఎంసి పరిధిలోని మొత్తం తరువాయి 2లో






### రాష్ట్రంలో కొత్త 'లేబర్ కోడ్'లు


# అమలు చేయొద్దు

- టియుడబ్ల్యుజె (ఐజెయు) రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానం
- వైట్‌కాలర్ ఉద్యోగులు పరోక్షంగా హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన
- లేబర్ కోడ్‌ల రద్దును డిమాండ్ చేస్తూ కార్మికుల నిరసనగళంలో పాల్గొనాలని పిలుపు

ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నూతన 'లేబర్ కోడ్'లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయాలని టియుడబ్ల్యుజెఐజెయు, కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయి. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలతో పాటు ఇందిరాపార్క్ వద్ద 'కార్మికుల నిరసన గళం' కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె రౌండ్ టేండ్ సమావేశం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) అధ్యక్షుడు కె.విరాహత్ అలీ అధ్యక్షతన హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 4 లేబర్ కోడ్‌లతో కార్మికులతో పాటు వైట్ కాలర్ ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కనీసం తరువాయి 2లో

# నేడు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**న్యూఢిల్లీ :** రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం పాత పార్లమెంట్ భవనంలోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో జరగనున్నాయి. వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించనున్నారు. నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా 2015 నుండి, రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్‌ను నవంబర్ 26న జరుపుతున్నారు. రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలు వెంటనే అమల్లోకి వచ్చినప్పటికీ, మరికొన్ని జనవరి 26, 1950న భారతదేశం గణతంత్ర రాజ్యంగా మారినప్పుడు అమల్లోకి వచ్చాయి. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ కార్యక్రమాన్ని పాత పార్లమెంట్ భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంగళవారం తరువాయి 12లో

### పోలీస్ కస్టడీలో హింస, మరణాలు

# వ్యవస్థకే మచ్చ

**దేశం దీనిని సహించదు : సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ :** పోలీస్ కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ', దీనిని దేశం సహించదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు స్టేషన్లలో సిసిటివిలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం దానిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గడచిన 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం మంగళవారం ఈ కేసు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, కస్టడీ మరణాలను ఎవరూ సమర్థించరని, సమర్థించడానికి కూడా ప్రయత్నించలేరని అన్నారు. కస్టడీ మరణాలపై కేంద్రం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని కూడా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'కేంద్రం ఈ కోర్టును ఎందుకు తేలికగా తరువాయి 12లో

### ఆర్మీకి మతంతో

# సంబంధం లేదు

**సుప్రీంకోర్టు కీలక తీర్పు**



**న్యూఢిల్లీ :** ఆర్మీ సెక్యులరిజంపై మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆలయంలోకి ప్రవేశించేందుకు తిరస్కరించిన హిందూయేతర ఆర్మీ అధికారి తొలగింపును సమర్థించింది. ఒక వ్యవస్థగా ఆర్మీ లౌకికమైందని, దాని క్రమశిక్షణ విషయంలో రాజీ పడలేమని తేల్చి చెప్పింది. ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించేందుకు ఒక మత వర్గానికి చెందిన ఆర్మీ అధికారి శామ్యూల్ కమలేశన్ నిరాకరించారు. ఉన్నతాధికారి ఆదేశాలను ధిక్కరిస్తూ.. అది తన మత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు, సైనిక క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు కమలేశన్‌ను విధుల నుంచి తొలగించారు. తనపై తీసుకున్న చర్యలను ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఆర్మీ నిర్ణయాన్ని మే నెలలో ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యమైన చర్య అని తన తీర్పులో పేర్కొంది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా చుక్కెదురైంది. ఈ తీర్పు సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయన ఎలాంటి సందేశం తరువాయి 12లో



# రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్స్ దాడులు

**318 వాహనాలు సీజ్..**

**రూ.78 లక్షల జరిమాన**

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు రెండు రోజులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిఎస్‌టి ఎగవేత, చిన్న ఖనిజాలపై సీనియరేజ్, వ్యవసాయ మార్కెట్ ఫీజు మొదలైన వాటికి సంబంధించిన ప్రభుత్వానికి ఆదాయ నష్టాన్ని అరికట్టేందుకు ఈ దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ డిజి శిఖాగోయల్ తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలలో తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## అఫ్గానిస్థాన్‌పై పాక్ బాంబు దాడులు : పిల్లలు సహా 10మంది మృతి

**కాబూల్:** అఫ్గానిస్థాన్–పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు రేగాయి. పెషావర్‌లో పారామిలిటరీ ప్రధాన కార్యాలయంపై తెహ్రీక్ ఎ తాలిబన్ అనుబంధ ఉగ్రవాద సంస్థ ఆత్మాహుతి దాడి చేసిన మరునాడే మంగళవారం పాకిస్థాన్‌సైన్యం అఫ్గానిస్థాన్‌పై దాడులకు పాల్పడింది. దాడుల్లో 10 మంది మరణించారు. మరణించిన వారిలో తొమ్మిదిమంది ఉన్నారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. రాత్రికిరాత్రే పాకిస్థాన్ సైన్యం అఫ్గానిస్థాన్ తూర్పు ప్రాంత రాష్ట్రాలపై బాంబుదాడులకు దిగిందని ఆ దేశ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు. కునార్, పక్తిక ప్రాంతాలలో కూడా దాడులు చేయగా నలుగురు గాయపడినట్లు పేర్కొన్నారు.

**దాడులు చేయలేదు : పాకిస్థాన్**

అఫ్గానిస్థాన్‌లో తాము పౌర ప్రాంతాలపై దాడులు చేయలేదని పాకిస్థాన్ ఇంటర్‌సర్వీసెస్‌పబ్లిక్‌రిలేషన్స్‌డైరెక్టర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరి అన్నారు.

# కెనడాలో భారత్ వ్యతిరేక నినాదాలు

### ఎస్ఎఫ్‌జె రిఫరెండం



**ఒట్టావా:** కెనడాతో సంబంధాలు ఇప్పుడిప్పుడే తిరిగి మెరుగుపడుతున్న దశలో రాజధాని ఒట్టావా మంగళవారం భారత్ వ్యతిరేక నినాదాలతో ప్రతిధ్వనించింది. సిఖ్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె) సంస్థ కెనడాలో ఆదివారం అనధికారికంగా ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించింది. జాతి వ్యతిరేక కార్యకలాపాల కారణంగానే ఎస్ఎఫ్‌జె సంస్థ భారతదేశంలో నిషేధానికి గురైంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ సంస్థ ఒట్టావాలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించింది. అంటారియో, అల్బెర్టా, బ్రిటిష్ కొలంబియా, క్విబెక్ తదితర ప్రాంతాలలో 53,000 మంది ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారని ఎస్ఎఫ్‌జె ప్రకటించింది. ఈ సందర్భంగా ఒట్టావా నగరంలో భారత్ వ్యతిరేక నినాదాలు హోరెత్తాయి. భారతదేశ రాజకీయ నాయకులను చంపండి అని అక్కడ గుమిగూడిన వారంతా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలను సిఖ్ ఫర్ జస్టిస్ సంస్థ సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసింది. ఈ నినాదాలు చేస్తున్న సమయంలో స్థానిక పోలీసు అధికారులు కూడా పక్కనే ఉన్నారు. ఖలిస్థాన్ మద్దతు దారులు భారత జాతీయ పతాకాన్ని అవమానించారు. భారతదేశం ఉగ్రవాదిగా ప్రకటించిన ఈ ఎస్ఎఫ్‌జె జనరల్ కౌన్సిల్ నాయకుడు గురుపత్వంత్ పన్నున్ కూడా ఈ ప్రదర్శన సందర్భంగా శాటిలైట్ ద్వారా సందేశం ఇచ్చినవారిలో ఉన్నాడు. ఈ పరిణామాలపై కెనడాలో ఉన్న భారతదేశ దౌత్యవేత్త దినేశ్ పట్నాయక్ స్పందిస్తూ ఇదంతా ఒక ప్రహసనమని కొట్టిపారేశారు. ఎవరైనా రాజకీయ డిమాండ్ లేవనెత్తితే భారతదేశం ఎలాంటి అభ్యంతరం చెప్పబోదన్నారు. ''ఈ రిఫరెండంకు విలువ లేదు, గతంలో కూడా వాళ్ళు రిఫరెండం చేశారు, అసలు రిఫరెండం అంటే ఏమిటి? రిఫరెండంకు కొన్ని నిబంధనలు, పద్ధతులు ఉన్నాయి, వారు చేసింది ఒక ప్రహసనం తప్ప రిఫరెండం కాదు, ఈ రిఫరెండంను కెనడాలో కెనడా ప్రజలు చేశారు, దీనికీ భారతీయులకు ఎలాంటి సంబంధం లేదు, మీరు రిఫరెండం చెయ్యాలనుకుంటే చెయ్యండి, కానీ మీరు చేస్తే భారతీయులు దీనిని కెనడా జోక్యంగా భావిస్తారు, కెనడియన్లు కూడా కెనడాలో భారతదేశ జోక్యంగా చూస్తారు, ఈ విషయాన్ని కెనడా అర్థంచేసుకోవాలి అని సిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో దినేశ్ పట్నాయక్ చెప్పారు. గడచిన జూన్‌లో కెనడా గూఢచారివర్గం తన నివేదికలో కెనడాలో ఖలిస్థానీ ఉగ్రవాదుల కార్యకలాపాలు దేశ జాతీయ భద్రతకు ముప్పు అని పేర్కొంది. ఈ విధంగా ఖలిస్థానీయులను ఉగ్రవాదులుగా మొదటిసారి కెనడా ప్రభుత్వం సంబోధించింది. జోహాన్నెస్‌బర్గ్‌లో జరిగిన జి–20 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోదీని కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ కలిసిన మరునాడే అంటే నవంబరు 23వ తేదీన ఖలిస్థానీ రిఫరెండం కెనడాలో జరిగింది.

## అగ్రరాజ్యనేతల స్నేహగీతం

### వచ్చే ఏడాది ట్రంప్–జిన్‌పింగ్ పరస్పర పర్యటనలు

**వాషింగ్టన్:** ప్రపంచ అగ్రదేశాలు రెండూ స్నేహగీతం ఆలపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇద్దరూ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా తమ దేశాన్ని సందర్శించాలని ట్రంప్, తమ దేశాన్ని సందర్శించాలంటూ జిన్‌పింగ్ పరస్పరం ఆహ్వానాలు ఇచ్చిపుచ్చుకున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో తాను చైనాలో పర్యటిస్తానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అదేవిధంగా జిన్‌పింగ్ కూడా వచ్చే ఏడాది చివరినాటికి అమెరికాలో పర్యటిస్తారని రాశారు.

నెలరోజుల క్రితం దక్షిణ కొరియా బుసాన్‌లో ట్రంప్–జిన్‌పింగ్ మధ్య సమావేశం జరిగింది. ఆ తర్వాత ఫోన్‌లో మాట్లాడుకుందామని ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం మేరకు ఈ ఫోన్ సంభాషణ జరిగింది.వచ్చే ఏడాది ఏప్రిల్ బీజింగ్‌ను సందర్శించేందుకు తాను అంగీకరించానని, అదేవిధంగా అమెరికాకు రావాలని జిన్‌పింగ్‌ను ఆహ్వానించానని, ఆ ఆహ్వానాన్ని ఆయన మన్నించారని, వచ్చే ఏడాది చివరలో ఆయన అమెరికాలో పర్యటిస్తారని ట్రంప్ తన సోషల్ మీడియాలో రాశారు. చైనాతో మా సంబంధం చాలా బలంగా ఉంది అని ఆయన రాశారు.అదేవిధంగా చైనా ప్రభుత్వ వార్తాసంస్థ కూడా ఒక ప్రకటన ప్రచురించింది. "రెండు దేశాలూ పరస్పర గౌరవం, సమానత్వంతో ముందుకు సాగాలి, ఇదే వేగాన్ని కొనసాగించాలి" అని పేర్కొంది. బుసాన్‌లో జరిగిన సమావేశం తర్వాత ట్రంప్ రెండు దేశాలమధ్యా సానుకూల సంబంధాల గురించి మాట్లాడటం ప్రారంభించారు.

### శాంతి చర్చల మధ్య

## రష్యా – ఉక్రేన్ పరస్పర దాడులు : ఆరుగురు మృతి



**కీవ్:** ఒకవైపు శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలోనే రష్యా–ఉక్రేన్ మధ్య డ్రోన్, క్షిపణి దాడులు కొనసాగాయి. మంగళవారం తెల్లారకముందే రెండు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. రష్యా చేసిన దాడిలో ఆరుగురు ఉక్రేనియన్లు మరణించారు. రష్యా తమ ప్రాంతాలపై 22 క్షిపణులు, 460 డ్రోన్లు ప్రయోగించిందని జెలెన్స్కీ టెలిగ్రామ్‌లో రాశారు. ఈ దాడుల్లో ఆరుగురు మరణించారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఉక్రేన్ ఇంధన మౌలిక వనరులపై కూడా దాడులు జరిగాయని సంబంధితమంత్రి తెలిపారు. ఉక్రేన్ కూడా తమ భూభాగాలపై దాడులు చేసిందని, ఈ సందర్భంగా 249 డ్రోన్లు కూల్చేసినట్లు రష్యా సైన్యం ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం నివారించేందుకు ఒకవైపు శాంతి చర్చలు, సంప్రదింపులు వివిధ స్థాయిల్లో ముమ్మరంగా జరుగుతున్నాయి.

కాగా మంగళవారం రష్యా,అమెరికా ప్రతినిధులమధ్య అబుధాబిలో సంభాషణలు జరిగాయి. అమెరికా ప్రతినిధుల బృందానికి ఆర్మీ కార్యదర్శి డాన్ డ్రిస్కోల్ నాయకత్వం వహించారు. ఐతే చర్చల సారాంశం వివరించేందుకు ఆయన తిరస్కరించారు. ఉక్రేన్ అధికారులకు ఈ చర్చల గురించి సమాచారం తెలుసునన్నారు. యుద్ధం ముగించేందుకు చర్యలు ముమ్మరం చేయాలని జెలెన్స్కీ అన్నారు. మంగళవారం జెలెన్స్కీ తరపున ఆయన సీనియర్ సలహాదారు రస్టెమ్ ఉమెరోవ్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెడుతూ,ట్రంప్‌తో ఒప్పందం ఖరారవుతుందని ఆశాభావంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఐతే రష్యా మాత్రం ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు.

**ఈ వారంలోనే ట్రంప్–జెలెన్స్కీ సమావేశం!**

సమస్య పరిష్కారానికి ఈ వారంలోనే ట్రంప్–జెలెన్స్కీ మధ్య ఒక సమావేశం జరుగుతుందని ఉక్రేన్ సెక్యూరిటీ చీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. జెనీవా చర్చల్లో ట్రంప్ ప్రతిపాదించిన 28 అంశాల ప్రణాళికను 19 అంశాలకు కుదించారు. ఈ మేరకు అంగీకారం కుదిరింది. దీనిపై జెలెన్స్కీ స్పందిస్తూ, ఈ మార్పులపట్ల హర్షం ప్రకటించారు. ముఖ్యంగా యూరప్ దేశాల ప్రతినిధులు జోక్యం చేసుకుని సవరణలు చేశారు. ఐతే క్రెమ్లిన్ అధికారులు ఈ సవరణలను తిరస్కరించారు.

## ఇరాన్‌లో 36 మందికి ఉరిశిక్షలు



**టెహ్రాన్:** ఇరాన్‌లో గడచిన పది రోజుల్లో వివిధ జైళ్ళల్లో 36 మందికి ఉరిశిక్షలు అమలు చేశారు. హత్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా ఆరోపణలపై వీరందరినీ ఉరితీసినట్లు ఇరాన్ పత్రిక తెలిపింది. ఈనెల 16 నుండి 23 వ తేదీ వరకూ ఈ ఉరిశిక్షలు అమలు చేశారు. ఉరిశిక్షకు గురైనవారి పేర్లు, ఇతర వివరాలను, జైళ్ళ పేర్లు, ఊరిపేర్లు కూడా ఇరాన్ మానవ హక్కుల సంఘాన్ని ఉటంకిస్తూ పత్రిక వివరించింది.

## విజిలెన్స్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా అధికారులు 2623 వాహనాలను తనిఖీ చేశారు. రవాణా నిబంధనల ఉల్లంఘనలకు గాను 195 వాహనాలను స్వాధీనం చేసుకుని రూ.37,45,370 జరిమానాలను విధించారు. అదనంగా, మైనింగ్ చట్టం, జిఎస్‌టి చట్టం, వ్యవసాయ మార్కెట్ ఫీజు వర్తించే ఇతర చట్టాల ప్రకారం బకాయిలు చెల్లించని కారణంగా మరో 123 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాటికి రూ.40,96,002 జరిమానాలు విధించారు. దీని ద్వారా నిఘా, పారదర్శకత, ప్రజా భద్రతపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ దాడులలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన 30 ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. ఈ తనిఖీల్లో అధికారులు ప్రయాణీకులతో నేరుగా సంభాషించారు, వారు భద్రత మరియు సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడంపై చూపిన ప్రాధాన్యతను అభినందిస్తూ, విభాగం యొక్క చురుకైన చర్యలపై సంతృప్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి తనిఖీలను క్రమం తప్పకుండా చేపట్టాలని చాలా మంది ప్రయాణీకులు ఆకాంక్షించారు. ఏదైనా అవకతవకలు లేదా ప్రభుత్వ నిధులు,వనరుల దుర్వినియోగం గురించి సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 14432 కు తెలియజేయాలని ప్రజలకు శిఖాగోయల్ విజ్ఞప్తి చేశారు.

## బెట్టింగ్ ప్రమోషన్

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తుల్ని గుర్తించాం. ఇప్పటిదాకా రూ.3 కోట్లు సీజ్ చేశామని చెప్పారు. రవి సోలో లైన్ జీవిస్తున్నారని అమెరికాలో ఆయన సోదరి ఉంటోంది. ఆమెకు గాని కుటుంబ సభ్యులకు గానీ రవి డబ్బులు పంపించినట్లు ఎక్కడా ఆధారాలు లభించలేదన్నారు. మరికొన్ని పైరసీ వెబ్సైట్లు నడుస్తూనే ఉన్నాయని మూవీరూల్జ్, తమిళ్‌ఎంవి లాంటి పలు పైరసీ వెబ్‌సైట్లు నడుస్తున్నాయని చెప్పారు. వీటి నుంచి రవి సినిమాలను సేకరించేవాడని తెలిపారు. వాటి క్వాలిటీ సరిగా లేకుంటే క్వాలిటీ పెంచుకునే సాఫ్ట్ వేర్ కూడా రవి వద్ద ఉందన్నారు.

**రవిని పట్టించింది భార్య కాదు..**

రవిని పోలీసులు పట్టుకోవడం వెనుక అతడి భార్య టిప్ అందించారని వస్తున్న సమచారాన్ని అడిషనల్ సిపి ఖండించారు. రవి భార్య మాకు ఇప్పటి వరకు కాంటాక్ట్ లో లేరని నిజానికి రవి మాకు దొరుకుతాడనే గ్యారెంటీ కూడా లేకుండేనని చెప్పారు. పోలీసులకు రవి చాలెంజ్ చేశాక ఒక్కొ లీడ ను విశ్లేషించుకుంటూ వెళ్తున్న క్రమంలోరవికి నిఖిల్ అనే మిత్రుడు ఉన్నాడని అతడి నంబర్ మాకు దొరికిందని దాన్ని విశ్లేషించడం ద్వారా రవి దొరికాడన్నారు. ఐ బొమ్మ, బొప్పం వెబ్ సైట్ కు ఈ నిఖిల్ డిజైన్లు చేశారని తెలిపారు. రవిని పట్టుకోవడం వెనుక పోలీసుల కృషి మాత్రమే ఉందని ఎవరు మాకు సమాచారం ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో రవికి వస్తున్న మద్దతు తమకు తెలియదని చెప్పారు. రవికి మద్దతు తెలుపుతున్నారనే వారు ఐ బొమ్మలో ఉచితంగా సినిమాలు చూడవచ్చు. ఒక సినిమా చూస్తే రూ. వెయ్యి పోతుందేమో కానీ మీ లక్షల విలువైన వ్యక్తిగత డాటా వారి చేతుల్లోకి వెళ్తోందని ఇది గమనించాలన్నారు. రవి ప్రతివారం ఒక్కో దేశానికి ట్రావెల్ చేసేవాడని అతనికి జాబ్ చేసే ఉద్దేశం లేదని ఈజీ మనీ కోసమే ఈ విధానాన్ని ఎంచుకున్నట్లు తమతో చెప్పాడన్నారు. రవిపై ఉన్న మిగతా కేసులపై పిటి వారెంట్ వేస్తామన్నారు. ఒక సందర్భంలో గెట్టింగ్ అప్ అనే యాప్లో హోస్టింగ్ కు సంబంధించి సైబర్ ఇన్ స్పెక్టర్ మెయిల్ పెడితే దానికి రవినే బ్యాక్ ఎండ్లో సమాధాం ఇచ్చారని తెలిపారు. అయితే మీ వద్ద ఏం ఆధారాలు ఉన్నాయని తమనే ప్రశ్నించాడు. దాంతో తమకు సందేహం కలిగి రివర్స్ ఇంజనీరింగ్ చేయడంతో అతడు దొరికాడన్నారు.

## బంఫర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

150 వార్డులలో పౌర సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రతి కార్పొరేటర్ డివిజన్‌కు రూ.2 కోట్లు కేటాయించే ప్రతిపాదనకు పాలకమండలి సర్వసభ్య సమావేశం అమోదం తెలిపింది. రూ. ఒక కోటి నేరుగా కార్పొరేటర్ ప్రతిపాదించిన పనులకు, రూ. ఒక కోటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనుమతితో కార్పొరేటర్ సూచించిన పనులకు కేటాయించనున్నారు.

## పంచాయతీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న స్టే విధించామని రాణి కుముదిని వివరించారు. బ్యాలెట్ పేపర్‌లో నోటా ఉంటుందని, ఎన్నికల పరిశీలకను కూడా నియమించామని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా ఆయా పోలింగ్ తేదీల్లో నిర్వహిస్తామని ఆమె చెప్పారు.

## జిహెచ్‌ఎంసి విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మ ణ్, వాకిటి శ్రీహరిలతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్‌బాబుమీడియాకువివరించారు.

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ప్రభుత్వ విద్యుత్ కనెక్షన్లు**

3000 మెగా వాట్ల సోలార్, పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, రానున్న పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను మంత్రివర్గం సమగ్రంగా చర్చించింది. విద్యుత్తు విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పా యింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయని స్పష్టం చేసింది.

**3000 మెగా వాట్ల సోలార్, పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు**

పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉందని, 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు ఐదేళ్ళ కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్లు వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయంతీసుకుంది.రాష్ట్రంలో10వేలమెగావాట్లపంప్డ్‌స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లనుఏర్పాటుచేసేందుకుఅనుమతులుఇవ్వాలని నిర్ణయించింది

**కొత్త పరిశ్రమలు విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి**

రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్‌కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధిత ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదని తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుందని మంత్రివర్గం స్పష్టం చేసింది.

### మంత్రివర్గం నిర్ణయాలు :

* రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్‌టిపిసి అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ఎన్‌టిపిసి అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్‌టిపిసికి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది, జెన్‌కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో ముందుగా అంచనాలు వేసుకుని తుది పరిశీలన చేయాలని మంతివర్గం నిర్ణయించింది.
* హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరు లో అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జిహెచ్‌ఎంసి పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14,725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.
* హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకుని ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.
* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
* ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపింది.
* జూబ్లీహిల్స్‌నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం.

### బిఆర్‌ఎస్ నేతల ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్లను త్వరలోనే వెల్లడిస్తాం

''బిఆర్‌ఎస్ నేతలు ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్‌ను వారికి కావలసిన వారి కోసం, వ్యక్తుల కోసం చేశారు. అంతర్లీనంగా ఎంపిక చేసిన కొద్దిమందికే చేశారు. పాలసీ లేదు. మంత్రివర్గం అనుమతి కూడా లేదు. ఇండస్ట్రియల్ పార్కులో కావలసిన వారికి భూములను కన్వర్ట్ చేశారు. బిఆర్‌ఎస్ నేతలు ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్లు ఎన్ని చేశారు, ఎవరెవరికి చేశారో తొందరలోనే వివరాలను వెల్లడిస్తాం'' అని డిప్యూటీ సిఎం, నిధుల మొబిలైజేషన్ మంత్రివర్గ ఉప సంఘం కన్వీనర్ మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందాలనే అక్ష్యంతో పనిచేస్తున్నామని, ప్రతి ఏటా ఖర్చు పెరుగుతుందని, ప్రజలపై పన్నులు మోపే ఆలోచన లేదని, ఆదాయం సమకూర్చుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా చేయడం, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడం అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీనీ పారదర్శకంగా తీసుకువచ్చామని ఆయన చెప్పారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ అంశంపై ఉన్నతాధికారులతో లోతుగా చర్చించామని, భాగస్వాములతోనూ మాట్లాడి మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించామని, బిఆర్‌ఎస్ నేతల మాదిరిగా వ్యక్తి కోసం, వ్యక్తుల కోసం కాంగ్రెస్ ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ చేయడంలేదని డిప్యూటీ సిఎం తెలిపారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీని పారదర్శకంగా తీసుకొచ్చి అందరికీ అవకాశం ఇస్తూ 50 శాతం ఎస్‌ఓఆర్ ప్రకారం 80 ఫీట్ల రోడ్లు ఉన్నవారికి అవకాశం ఇస్తే కన్వర్షన్ చేసుకుంటారని డిప్యూటీ సిఎం తెలిపారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పెరిగితే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. నాచారం, మౌలాలి, ఉప్పల్, జీడిమెట్ల, బాలానగర్, కూకట్‌పల్లి వంటి ఇండస్ట్రియల్ కాలనీలు 50 ఏళ్ల కింద హైదరాబాద్ అవతల ఉండేవని, పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి ఆనాడు ప్రభుత్వాలు ప్రోత్సహించాయన్నారు. 50 ఏళ్ల కాలంలో హైదరాబాద్ నగరం పెద్ద ఎత్తున విస్తరించి ఇండస్ట్రియల్ పార్కుల చుట్టూ పెద్ద ఎత్తున ఇళ్ళ నిర్మాణం జరిగిందని, హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి విముక్తి కలిగించేందుకు ప్రస్తుతం ఆ పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డు బయటకి తరలించాల్సి ఉందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య తీవ్రత పెరిగి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితి హైదరాబాదు నగరానికి రావొద్దనేది ప్రభుత్వం ఆలోచన అని వెల్లడించారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ పార్కుల్లో ఉన్న వ్యక్తులను ఒత్తిడి చేసి బయటికి పంపలేమని, నగరాన్ని పొల్యూషన్ రెడ్ జోన్ ఆరంజ్ జోన్ల నుంచి విముక్తి కల్పించాలని కోర్టులు సూచించాయని డిప్యూటీ సిఎం తెలిపారు. ఆ మేరకు పారదర్శకంగా సమగ్ర ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీని తీసుకువచ్చామన్నారు.



## అమలు చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండానే నూతన లేబర్ కోడ్‌లను అమలు చేయడం గర్హనీయమన్నారు. జాతీయ మీడియాతో పాటు తెలుగు ప్రధాన పత్రికలు సైతం ప్రస్తుతం అమల్లోకి వచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులు, ఉద్యోగులకు కలిగే లాభ, నష్టాలను వివరించకపోవడం బాధాకరమని చెప్పా రు. కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా బందీ అయిందని విమర్శించారు. రానున్న రోజుల్లో న్యాయవ్యవస్థ కూడా రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోవడంఖాయమనేఅభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో వర్కింగ్ జర్నలిస్టు అంటే మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగంతో సమానంగా చూస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 26 మందితో కమిటీ వేసి1955లో మొదటి న్యూస్ పేపర్ యాక్ట్ తీసుకొచ్చారని, దాని ఫలితమే ప్రస్తుత ఆర్‌ఎన్ఐ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఏర్పాటు, జర్నలిస్టుల అపాయింట్‌మెంట్స్, 6 గంటల పని, మహిళలకు రక్షణ, సెలవులు తదితర అంశాలు జర్నలిస్టులకు రక్షణగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. మొదట్లో వేతన సవరణ ప్రతి ఏడాది అమలు చేసేవారని, కాలక్రమేణ 3 నుంచి 5 సంవత్సరాలకు పెరిగిందని, ప్రస్తుతం వేతన సవరణ అమలు 15ఏళ్లు దాటినప్పటికీ చేయడం లేదన్నారు.

ఎఐబిఈఎ నాయకులు పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ బ్యాంకులను ప్రోత్సహించడం, మెర్జ్ పేరుతో బ్యాంకుల విలీనం తదితర చర్యలు బ్యాంకు ఉద్యోగులను శ్రమదోపిడీ చేయడమేనన్నారు. కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి ప్రైవేటైజేషన్ పేరుతో బ్యాంకులను విదేశీ సంస్థలకు అప్పగించడంతో పాటు మనీలెండర్స్ చేతుల్లోకి దేశ ప్రజలను నెట్టివేసేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందన్నారు.

ఐఎన్‌టియుసిప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రం అమల్లోకి తెచ్చిన నూతన లేబర్ కోడ్‌లతో 'కంపెనీలకు లాభం, కార్మికులకు నష్టం' అన్నారు. ఐటి ఎంప్లాయిస్, స్పెషల్ జోన్ (ఆదిభట్ల) ప్రాంతాలలో ఉద్యోగులకు యూనియన్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నూతన లేబర్ కోడ్‌ల రద్దు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడంతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైతం నూతన లేబర్ కోడ్‌ల వల్ల కలిగే నష్టాలను వివరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్మిక సంఘాలన్నీ కలిసి 10 రోజులు నిర్విరామంగా సమ్మె చేస్తే కేంద్రం దిగివస్తుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసుఫ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే యూనియన్లు లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని, శ్రామికులను నష్ట పరిచి పరిశ్రమలకు లాభం చేకూర్చేలా నిర్ణయాలు తీసుకుంటుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఏకమై తమ నిరసన గళంతో నూతన లేబర్ కోడ్‌లు రద్దు చేసేలా మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

టియుసిఐ నాయకులు సూర్యం మాట్లాడుతూ నూతన లేబర్ చట్టాల ద్వారా గిగ్ వర్కర్లకు మేలు జరుగుతుందని ప్రధాని మోదీ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కంపెనీలకు వచ్చే లాభాల నుంచి కాకుండా గిగ్ వర్కర్లకు వచ్చే వేతనంలో కొద్ది మొత్తం పన్నుల రూపంలో వసూలు చేసి, వారి రక్షణ కోసమని గొప్పలు చెప్పుకొవడం విడ్డూరమని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా సుమారు 40 కోట్ల మంది కార్మికులు ఉంటే, అందులో కేవలం 7 కోట్ల మందికి మాత్రమే పిఎఫ్, 3 కోట్ల మందికి ఇఎస్ఐ అమలు కావడం శోచనీయమన్నారు. నూతన లేబర్ కోడ్‌లతోకలిగే నష్టాలను ప్రతి కార్మికునికి తెలిసే విధంగా విస్తృతంగాప్రచారం చేయాలని సూచించారు.

ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్.పద్మ మాట్లాడుతూ సత్యమేవ జయతేశ్రమయేవ జయతే అని మోదీ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. మహిళ ఉద్యోగులకు పట్టపగలే రక్షణ లేని పరిస్థితులు కనిపిస్తుంటే, రాత్రి సమయాల్లో కూడా మహిళలు ఉద్యోగం చేసుకొవచ్చనే హక్కు కల్పించడం బాధకరమన్నారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లు 'శుష్క ప్రియాలు శూన్య హస్తాలు' అనే సామేత చందంగా ఉందని ఎద్దేవా చేశారు. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరును శాశ్వతంగా రూపుమాపడానికే ఆయన అమలు చేసిన లేబర్ చట్టాలను ప్రస్తుత ప్రధాని మోదీ రద్దు చేసి, వాటి స్థానాల్లో నూతన చట్టాలను తీసుకొచ్చారని విమర్శించారు. ఎప్పుడు లేని విధంగా ప్రధాని మోదీ తన ట్విట్టర్ ఖాతా ద్వారా నూతన లేబర్ కోడ్‌ల గురించి క్లుప్తంగా వివరించడం విడ్డూరమన్నారు. సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, కార్యదర్శి బి.వెంకటేశం, టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి బి.రాములు, కార్యదర్శి వి.యాదగిరి, హెచ్‌యుజె అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసఫ్, ఐఎఫ్‌టియు నాయకులు శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# జనరల్
STATE & REGIONAL NEWS

## గల్ఫ్ ఎన్ఐఆర్ పాలసీ అధ్యయనం కోసం జిల్లాల పర్యటన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనలో భాగంగా గల్ఫ్ కార్మికుల వలసలు, సమస్యలు, పరిష్కారాలపై అధ్యయనం చేసే క్రమంలో డిసెంబర్ నెలలో గల్ఫ్ ప్రభావిత జిల్లాలలో పర్యటిస్తామని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికులు, అక్కడి నుంచి తిరిగి వచ్చిన వారితో సహా గల్ఫ్ కుటుంబాలను కలిసి వారి నుంచి సమాచారం సేకరిస్తామని వారు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, జన్నారం ప్రాంతాలలో డిసెంబర్ 3, 4 తేదీలలో పర్యటిస్తామని వినోద్, భీంరెడ్డిలు తెలిపారు.



మహిళా షూటర్ ఈషా సింగ్ శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్‌ను డిజిపి కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఈజిప్ట్ దేశ రాజధాని కైరో లో జరిగిన ప్రపంచ షూటింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడంతో పాటు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మిక్స్‌డ్, బృందం పోటీలలో మరో రెండు సిల్వర్ మెడల్స్‌ని గెలుచుకున్నారు.

# సిబ్బందిపై దాడులు ఆపకపోతే విధుల బహిష్కరణ


**ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ హెచ్చరిక**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్‌టిసి సిబ్బందిపై దాడులు క్రమంగా పెరుగుతున్నాయని, ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా బస్సులు నిలిపివేసి విధులను బహిష్కరిస్తామని ఎంప్లాయీస్ యూ నియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్నలు హెచ్చరించారు. ఇటీవల సిరిసిల్ల డ్రైవర్‌పై దాడిని మరువక ముందే 24న హకీంపేట డిపో సిబ్బందితో పాటు అడ్డువచ్చిన ప్రయాణికులపై అమానుషంగా దుండగులు దాడి చేశారని, వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో ఫారూఖ్ నగర్ డిపోలో పని చేస్తున్న యు.రమేష్(కండక్టర్)పై డ్యూటీలో ఉండగా దుండగులు దాడి చేసి తీవ్రంగాగా యపరచడంతో ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉండి కండక్టర్ డ్యూటి చేయలేకపోతున్నాడని, అతనికి ఒడి డ్యూటి ఇవ్వాలని బస్‌భవన్ చుట్టూ తిరిగినప్పటికి అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీ ఇవ్వడానికి ఒప్పుకోకపోవడం తో జీవనోపాధి కోల్పోయి పూట గడవని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ యాదగిరిగుట్టకు చెందిన డ్రైవర్‌ను ఒక ప్రయాణికురాలు ఆపమన్నచోట ఆపలేదని తన భర్తకు ఫోన్ చేయగా, ఆమె భర్త, కుమారుడు కలిసి డ్రైవర్‌ను విచక్షణా రహితంగా కొట్టారని, దాడి చేసినవారికి ఎలాంటి శిక్ష విధించలేదన్నారు. అలాగే హయత్ నగర్ డిపోకు చెందిన డ్రైవర్‌ను ఒక మహిళా ప్రయాణికురాలు మెడపై కొట్టడంతో ఎముకలు దెబ్బతిని మెడికల్ అన్‌ఫిట్ అయ్యాడని, ప్రస్తుతం అతడు జీవనోపాధి కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం నెట్టివేయబడిందని చెప్పారు. వీటికితోడు ఎదురుగా వచ్చే వాహనాల తప్పిదాల వలన యాక్సిడెంట్లకు గురైన డ్రైవర్లు, కండక్టర్లు తీవ్ర గాయాల కారణంగా తమ తమ విధులు నిర్వహించలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. వీరికి యాజమా న్యం మానవతా దృష్టితో ఇతర డ్యూటీలు కేటాయించి ఆ కు టుంబాలను ఆదుకోవాల్సి ఉండగా యా జమాన్యం కనికరం లేకుం డా వారిని రాజీనామా చేసి వెళ్ళిపోయేలా చేస్తోందని విమర్శించారు. కావున విధి నిర్వహణలో దాడులకు గురైన సిబ్బందితో పాటు ప్రమాదాలకు గురైన సిబ్బందికి అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి సిబ్బందిపై జరుగుతున్న దాడుల పట్ల తెలంగాణ ప్రభు త్వం వెంటనే స్పందించి, తగిన రక్షణ కల్పించడంతో పాటు సి బ్బందిపై దాడులకు పాల్పడినవారిని అరెస్ట్ చేసేలా చట్టం రూ పొందించాలన్నారు. తక్షణ ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు పోలీసు డిపార్ట్‌మెంట్ కు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రితో పాటు మెనెజింగ్ డైరెక్టర్‌కి లేఖలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### టూరిజం కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు
# సమాన పనికి సమాన వేతనాలివ్వాలి

**టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) మంత్రి జూపల్లికి లేఖ**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** టూరిజం కార్పొరేషన్‌లో గత 23 సంవత్సరాల నుండి పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని, పదవీ విరమణ వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్, కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌ఎ చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు వి.ఎస్.బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బురాజమౌలితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజం కార్పొరేషన్‌లో శాశ్వత ఉద్యోగులతో సమానంగా గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరికి సమాన పనికి సమాన వేతనాలు ఇస్తామని గతంలోనే యాజమాన్యం చెప్పినప్పటికీ, అమలు కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వయోపరిమితి 61 సంవత్సరాలకు పెంచాలని ఉద్యోగులు గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించారని ప్రస్తుతం చెల్లించడం లేదన్నారు. మానవతాదృక్పథంతో శాశ్వత ఉద్యోగుల తరహాలోనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి మృతి

**సిపిఐ నాయకుల సంతాపం**





**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, ఎఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకులు వి.ఎల్ నరసింహారెడ్డి మృతి పట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం నిజామాబాద్ జిల్లా సిపిఐ పార్టీకి, ఎఐటియుసికి తీరని లోటు అని అన్నారు. ఆయన న్యాయవాదిగా కూడా పని చేశారని, ప్రజాసమస్యలపైన అనేక పోరాటాలు చేశారని పల్లా వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. నరసింహారెడ్డి మృతి పట్ల పల్లా తన సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**పేద ప్రజల అభ్యున్నతికి అనేక పోరాటాలు చేశారు : కూనంనేని**

నరసింహారెడ్డి గుండెపోటుతో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు అన్నారు. నరసింహారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కార్మికులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేశారని కూనంనేని సాంబ శివ రావు అన్నారు.

**కష్టజీవులందరికీ తీరని లోటు : పశ్యపద్మ**

ప్రముఖ న్యాయవాదిగా, సిపిఐ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నాయకునిగా, కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా పని చేసిన నరసింహారెడ్డి మరణం కష్టజీవులందరికీ తీరని లోటు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ అన్నారు. నరసింహారెడ్డి పిన్న వయస్సులోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై విద్యార్థి ఫెడరేషన్‌లో పని చేశారన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో లా గ్రాడ్యుయేట్ పూర్తి చేశారని, ఢిల్లీ విద్యార్థి ఫెడరేషన్‌లో కార్యవర్గ సభ్యునిగా పని చేశారని పేర్కొన్నారు. నరసింహారెడ్డి కష్టజీవులకు అండగా నిలబడి స హాయ సహకారాలను అందించారని, ఆయనకు విప్లవ జోహార్లు అని, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులకు పశ్యపద్మ సానుభూతిని వ్యక్తం చేశారు.

**పేదల కోసం చివరి శ్వాస వరకు కృషి : బొమ్మగాని ప్రభాకర్**

ప్రముఖ న్యాయవాది, సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి వి.ఎల్.నరసింహారెడ్డి మృతిపట్ల ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్. ఐఎఎల్ నాయకులు కెవిఎల్ విచారం వ్యక్తం చేశారు. కామారెడ్డిలోని ఆయన నివాసంలో నరసింహారెడ్డి భౌతికఖాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛలతో నివాళులు అర్పించారు. అనంతరం సంతాపం తెలిపారు.



# హుస్నాబాద్ నియోజకవర్గానికి రూ.5,66,16,000 వడ్డీలేని రుణాల

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,66,16,000 వడ్డీలేని రుణాల చెక్కులను తెలంగాణ బిసి,రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం మినిస్టర్ క్వాటర్స్‌లో హుస్నాబాద్ నియోజకవర్గం 7 మండలాలకు చెందిన చెక్కులను 5329 స్వయం సహయక సంఘాలకు పంపిణీ చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలు ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు మహిళ సంఘాలు అర్థికంగా ఎదుగుతున్న సందర్భంగా బ్యాంకులు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నయని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క మహిళ సంఘాల్లో చేరి అర్థికంగా ఎదగాలని మీకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కోన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

Gaz. No. 165/2025
ఫైల్ నెం. G2/1586/2025 Dt: 24.11.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

**ఫారం. 6, ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని చౌటపల్లి గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము చౌటపల్లి గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 21.23 గుంటలు / సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్ -1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు.
కాబట్టి **ఎ.లు 21.23 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**
గ్రామము: చౌటపల్లి మండలం: అచ్చంపేట్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 73 | పట్టా | మెట్ట | 1.33 | పాత్లావత్ రాములు తండ్రి గన్యా (0.19) పాల్లావత్ శంకర్ తండ్రి హన్యా (0.18) పాత్లావత్ శారద భర్త సూర్య (0.18) సాత్లావత్ లక్ష్మ ణ్ తండ్రి రాములు (0.18) పి. నిరంజనమ్మ భర్త హన్య పి. భాస్కర్ తండ్రి హన్య పి. రవి తండ్రి రాములు పి. సేవ్య తండ్రి రాములు పి. అశోక్ తండ్రి లక్ష్మ ణ్ పి. శంకర్ తండ్రి రాములు [illegible] | 74 | 72/1 | 80 | 147 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 71 | పట్టా | మెట్ట | 5.02 | [illegible] | 69 | 72/7 | 51 | 70/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 70 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | 69 | 80 | 71 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 69 | పట్టా | మెట్ట | 2.24 | [illegible] | 68 | 71/3 | 51 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 68 | పట్టా | మెట్ట | 4.10 | [illegible] | 63 | 69 | 67 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 66 | పట్టా | మెట్ట | 3.02 | [illegible] | 65 | 67 | 51 | 64/8 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 50 | లావుని పట్టా | మెట్ట | 4.00 | [illegible] పి. నాగేందర్ తండ్రి లాల్యా పి. సీత భర్త పెద్ద రాములు కొడావత్ లక్ష్మి భర్త బాలు వడ్త్య రమణి భర్త రాజా (1.14) వడ్త్య తండ్రి కాద్య తండ్రి రావుజ (1.13) వడ్త్య సరోజ తండ్రి రవి (1.13) మీసాల దుర్గమ్మ భర్త రవి సాట సరిత భర్త రాము కుమార్ కదారి లింగమ్మ భర్త నర్సయ్య వడ్త్య కాద్య తండ్రి రాజ్య వడ్త్య రోజా భర్త రవి పి. మల్లమ్మ భర్త కృష్ణయ్య యం. శైలజ భర్త సతీష్ | 46 | 51 | VB/1 | 49 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | వాగు | పట్టా | మెట్ట | 0.29 | వాగు | 47 | 51/23 | 50 | 53 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 21.23 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన ఆభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్ గారి ఎదుట ఆభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-1, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 870/LA/PP/Advt/Pub/2025-26



**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

Gaz. No. 159/2025
ఫైల్ నెం. G2/1597/2025 Dt: 24.11.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

**ఫారం. 6, ప్రాథమిక ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని ఆలేయి గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము ఆలేరు గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.13.07 గుంటలు/సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు.
కాబట్టి **ఎ.లు 13.07 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**
గ్రామము: ఆలేరు మండలం: తెల్కపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 260 | పట్టా | మెట్ట | 2.26 | కొట్టె బిచ్చాలు తండ్రి అచ్చయ్య (0.23) కొట్టె వెంకటయ్య తండ్రి అచ్చయ్య (0.21) కొట్టె నాగరాజు తండ్రి రామకృష్ణ (0.19) కొట్టె లక్ష్మ మ్మ భర్త సలేశ్వరం (0.23) | 261 | x -1 | 259 | 269 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 261 | పట్టా | మెట్ట | 2.02 | కెసాని రామేశ్వరమ్మ భర్త రమణ రావు కెసాని శ్రీనివాస రావు [illegible] | 260 | 260 | x -2 | 268 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 257 | పట్టా | మెట్ట | 2.37 | [illegible] | 254 | 258 | 14 | 256 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 254 | పట్టా | మెట్ట | 1.11 | [illegible] | 253 | 257 | x -2 | 16 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 253 | పట్టా | మెట్ట | 0.31 | [illegible] | 252 | 254 | 18 | 251 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 252 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] | 247 | 253 | 328 | 248 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 243 | పట్టా | మెట్ట | 1.33 | [illegible] | 363/18 | 247 | 340 | 242 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 242 | పట్టా | మెట్ట | 1.26 | [illegible] కడెం బచ్చయ్య తండ్రి చిన్న నాగయ్య కడెం నిరంజన్ తండ్రి చిన్న నాగయ్య కడెం బాలయ్య తండ్రి కడెం నాగయ్య కడెం శంకర్ తండ్రి కడెం వీరయ్య కడెం కాశన్న తండ్రి కడెం బాలయ్య కడెం ఈశ్వరమ్మ భర్త కడెం క్రన్న | 241 | 243 | 363/18 | 363 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 13.07 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన ఆభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్ గారి ఎదుట ఆభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-1, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 873/LA/PP/Advt/Pub/2025-26



**తెలంగాణ ప్రభుత్వము**
**రెవెన్యూ శాఖ**
**జిల్లా కలెక్టర్ కార్యాలయం,**
**కరీంనగర్**

ప్రో.నెం.జి1/3162/2025 తేది: 22-11-2025

**ఫారం-VI**

(భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013, కేంద్ర చట్టము నెం. 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1) ను అనుసరించి).

**(ప్రాథమిక ప్రకటన)**

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టరు, కరీంనగర్ గారి ఆదేశానుసారము దిగువ నిర్దిష్ట పరచిన గంగాధర మండలం లోని నారాయణ పూర్ గ్రామ పరిధిలో గల యీ దిగువ షెడ్యూలు నందు చూపబడిన **(2.31)** ఎకరముల భూమి 'గంగాధర (నారాయణ పూర్) చెరువు కట్ట పొడగింపు' కొరకు ప్రజా ప్రయోజనార్థమై అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్ -11, ఫేజ్ - 1 క్రింద మరియు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారు బావిస్తున్నందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013 లోని. సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.
తెలంగాణ రాష్ట ప్రభుత్వము ప్రభుత్వ ఉత్తర్వు నెం. 47, ఐ&సిఎడి (ఎల్.ఎ.ఆర్ఆర్ /ఎ2), శాఖ, తేది: 25-07-2017 ద్వారా శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్- II, ఫేస్ - 1 ను భూ సేకరణ చట్టము, 2013. (30/2013) లోని చాప్టర్ - II & III ల లోని నిభంధనల నుండి మినహాయింపు ఇస్తూ ఆదేశాలను జారీ చేసినారు.
కావున కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలం లోని నారాయణ పూర్ గ్రామ పరిధిలో గల ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న భూమి ప్రామాణిక కొలతల విస్తీర్ణం **ఎ. 2.31 గుం.ల** భూమి యొక్క వివరములతో ఈ క్రింద చూపిన విధముగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

**షెడ్యూలు**
గ్రామము: నారాయణపూర్ మండలము: గంగాధర జిల్లా: కరీంనగర్

| సర్వే నెం. | భూమి రకం (మెట్ట/తరి/ప్రభుత్వ భూమి/ఇనాం మొ.) | భూ సేకరణ విస్తీర్ణము (ఎకరములలో) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా | అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా | ఇతర వివరములు (నిర్మాణాలు, చెట్లు) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | పట్టా/ మెట్ట | 0.08 | బాబు సాయెబు (నల్లగొండయ్య); బొంగాని లచ్చయ్య (లింగయ్య); పలకల పుష్పలత (నర్సయ్య) | బాబు సాయెబు (నల్లగొండయ్య); బొంగాని లచ్చయ్య (లింగయ్య); పలకల పుష్పలత (నర్సయ్య) | - |
| 320 | పట్టా/ మెట్ట | 0.21 | రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); రాచకొండ లక్ష్మ ణ్ రావు (కిష్టయ్య); రాచకొండ సుధాకర్ (నారాయణరావు); ఇళ్ళు (గృహ స్థలాలు) | రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); రాచకొండ లక్ష్మ ణ్ రావు (కిష్టయ్య); రాచకొండ సుధాకర్ (నారాయణరావు); ఇళ్ళు (గృహ స్థలాలు) | - |
| 321 | పట్టా/ మెట్ట | 0.00 1/2 | ఇళ్ళు (గృహ స్థలాలు) | ఇళ్ళు (గృహ స్థలాలు) | - |
| 344 | ప్రభుత్వ | 0.10 | చింతలతాడెం నారాయణ (నర్సయ్య); చింతలతాడెం నర్సయ్య (లింగయ్య); కొత్తపల్లి సత్యనారాయణ (రామస్వామి); ప్రభుత్వ భూములు; కొత్తపెల్లి బ్రహ్మయ్య (రాఘవులు) | చింతలతాడెం నారాయణ (నర్సయ్య); చింతలలాడం నర్సయ్య(లింగయ్య); కొత్తపల్లి సత్యనారాయణ (రామస్వామి); ప్రభుత్వ భూములు; కొత్తపెల్లి బ్రహ్మయ్య (రాఘవులు) | - |
| 509 | ప్రభుత్వ | 0.18 | రాచకొండ అనసూయ (నర్సింగరావు); సుంకె పెద్ద వీరయ్య (ఎల్లయ్య); సుం భూమయ్య (మల్లయ్య); సుంకె నర్సయ్య (రాజయ్య) ఎల్లయ్య; సుంకె మల్లయ్య (చిన్న లింగయ్య); షరా సుంకే (జాన్సన్); సుంకె పెద్ద రాజయ్య (నర్సయ్య); సుంకె రాజయ్య (ఎల్లయ్య); బావండ్ల మల్లయ్య; రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); సుంకి ఎల్లయ్య (ఎల్లయ్య); చిల్కుల మహంకాళి (మల్లయ్య); ఎం. వెంకట్రాజం; సుంకె శంకరయ్య (రాగయ్య) | అనసూయ (నర్సింగరావు); సుంకి పెద్ద వీరయ్య (ఎల్లయ్య); సుంకె భూమయ్య (మల్లయ్య); సుంకె నర్సయ్య (రాజయ్య) ఎల్లయ్య; సుంకి మల్లయ్య (చిన్న లింగయ్య); షరా సుంకే (జాన్సన్); సుంకె పెద్ద రాజయ్య (నర్సయ్య); సుంకె రాజయ్య (ఎల్లయ్య); బావండ్ల మల్లయ్య; రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); సుంకి ఎల్లయ్య (ఎల్లయ్య); చిల్కుల మహంకాళి (మల్లయ్య); ఎం. వెంకట్రాజం; సుంకె శంకరయ్య (రాగయ్య) | - |
| ఆబాది | - | 0.10 | ఆబాది | ఆబాది | - |
| ఆబాది పేరడి నం.1 | - | 0.07 | న్యాలకొండ అనంతరావు | న్యాలకొండ అనంతరావు | - |
| ఆబాది పేరడి నం.4 | - | 0.19 1/2 | ఎలగందుల శంకరయ్య; ఎలగందుల కొమురయ్య; ఎలగందుల మల్లేశం; బొడ్డ సుగుణ; బొడ్డ మల్లేశం; తమ్మిశెట్టి శంకరయ్య; ఎలగందుల భూమయ్య | ఎలగందుల శంకరయ్య; ఎలగందుల కొమురయ్య; ఎలగందుల మల్లేశం; బొడ్డ సుగుణ; బొడ్డ మల్లేశం; తమ్మిశెట్టి శంకరయ్య; ఎలగందుల భూమయ్య | - |
| ఆబాది పేరడి నం.5 | - | 0.05 | సాయిల్ల చిన్న బక్కయ్య; సాయిల్ల పెద్ద బక్కయ్య; ఒళ్లెం బక్కయ్య; మేర వెంకయ్య | సాయిల్లు చిన్న బక్కయ్య; సాయిల్ల రాజలింగయ్య సాయిల్ల పెద్ద బక్కయ్య; ఒళ్లెం బక్కయ్య; మేడిశెట్టి నర్సయ్య & ఒళ్లెం బక్కయ్య | - |
| ఆబాది పేరడి నం.6 | - | 0.12 | మెరుపాల మొండయ్య; మెరుపాల బీరయ్య; మర్రి భూమయ్య; మెరుపాల పోచయ్య; సాయిల్ల మల్లయ్య | మెరుపాల మొండయ్య; మెరుపాల బీరయ్య; మరి భూమయ్య; బోయినపల్లి మల్లయ్య ఒళ్లెం బక్కయ్య; సాయిల్ల మల్లయ్య | - |
| | మొత్తం | 2.31 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013, సెక్షన్ 11(1) ప్రకారము, సంబంధిత భూ యజమానులందరికీ తెలియజేయుటకు గాను జారీ చేయనైనది.
భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, కరీంనగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెకట్స్ కరీంనగర్ గారి కార్యాలయములందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు, ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనఖీ చేసుకొవచ్చును. తెలంగాణ రాష్ట ప్రభుత్వము / జిల్లా కలెక్టరు, కరీంనగర్ మరియు భూసేకరణ అధికారి/ ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెకట్స్ కరీంనగర్ గారలు గాని, వారి సిబ్బంది ఇట్టి భూ సేకరణకు సంబందించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారము, భూమిని త్రవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనయినది.
సదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా, ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి, షెడ్యూలులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్లకు సంబంధించి చర్యలు చేపట్టరాదు.
ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో, వ్యవసాయ బావిలో ఎలాంటి సంబంధము ఉన్న వ్యక్తులైన భూ సేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోగా జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారికి/ ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెకట్స్ కరీంనగర్ గారికి లిఖిత పూర్వకముగా తెలియచేసుకోవచ్చును.

సం/- భూ సేకరణ అధికారి & ప్రత్యేక ఉప కలెక్టర్, సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్స్ కరీంనగర్. | సం/- అదనపు కలెక్టర్, కరీంనగర్ | సం/- జిల్లా కలెక్టర్, కరీంనగర్

DIPR RO NO. 883/LA/PP/Advt/Pub/2025-26



**సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం**
**తెలంగాణ విద్య & సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ :: హైదరాబాద్**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్

టెండర్ నోటీసు నెం. SE/TGEWIDC/HYD/NIT/824 to 893/2025-26, తేదీ: 25-11-2025

అర్హత కలిగిన కాంట్రాక్టర్లందరి నుండి ఈ క్రింది వాటి కోసం టెండర్లు ఆహ్వానించడమైనది : (1) NABARD RIDF-XXIX కింద ఆదిలాబాద్, కుమురం భీమ్ అసిఫాబాద్. మంచిర్యాల, నిర్మల్ జిల్లాలలోని 68 KGBVs లలో అదనపు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం (అంచనా వ్యయం రూ.15.62 నుండి రూ.172.05 లక్షలు). (2) అదిలాబాద్‌లోని చింతమానేపల్లి వద్ద (రూ.31లక్షలు) c/o MRC బిల్డింగ్. (3) మంచిర్యాల జిల్లా TSMS లింగాపూర్ (2nd call) (రూ.45.50లక్షలు) బాలికల హాస్టల్ నుండి మోడల్ స్కూల్ వరకు బ్యాలెన్స్ వర్క్.
సమర్పణ మరియు రశీదు కోసం చివరితేదీ, ఆన్‌లైన్‌లో బిడ్ వేయండి : తేదీ 20-12-2025 సాయంత్రం 5గంటల వరకు.
మరిన్ని పూర్తి వివరాల కోసం https:tender.telangana,gov.in లో చూడవచ్చు. లేదా సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, TGEWIDC,3వ బ్లాక్, 4వ ఫ్లోర్, రాజీవ్ విద్యా మిషన్ బిల్డింగ్, SCERT కాంపౌండ్, Opp : E-Gate, L.B.స్టేడియం, హైదరాబాద్ వద్ద వ్యక్తిగతంగా కలువవచ్చు. లేదా ఫోన్ నెం: 29565991లో సంప్రదించగలరు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TGEWIDC, హైదరాబాద్.
DIPR R.O. No. : 11401-PP/CL/ADVT/1/2025-26, Date: 25-11-2025



**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, TGEWIDC.**
**సంక్షేమ భవన్ ఆఫీస్ కాంప్లెక్స్, మిర్యాలగూడ రోడ్, నల్లగొండ.**

CTN-టెండర్ నోటీస్ నెం. 11/EE/TGEWIDC/NLG/WHS/NIT Nos. 74 to 87/2025-26,
తేదీ : 22-11-2025

నల్లగొండ, సూర్యాపేట మరియు భువనగిరి జిల్లాల అంచనా వ్యయం ఒక్కో పనికి రూ.1.10లక్షలతో ZPHS/MPUPS/MPPS/TSMS/TW ఆశ్రమ పాఠశాలలు / TSWREIS పాఠశాలల్లో (14 ప్యాకేజీలకు 99 పనులు) వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థల నిర్మాణం కోసం అర్హులైన కాంట్రాక్టర్లందరి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.
1) సమర్పణ మరియు రసీదుకు చివరి తేదీ: 12-12-2025 సాయంత్రం 4గంటల వరకు ఆన్‌లైన్‌లో బిడ్ చేయండి.
**గమనిక : G.O.Ms.No. 59, I & CAD (సంస్కరణలు) విభాగం తేదీ 21-05-2018 ప్రకారం SC సొసైటీలు మరియు NIT No. 80 ST సొసైటీలు మరియు Nit No. 85 వడ్డెర / సగర సొసైటీలకు NIT No.s. 74 & 81 రిజర్వు చేయబడ్డాయి.**
పూర్తి వివరాల కోసం https://tender.telangana.gov.in లో చూడవచ్చు. లేదా పైన పేర్కొన్న పనిదినాలలో, కార్యాలయ వేళల్లో నల్లగొండలోని TGEWIDC ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను వ్యక్తిగతంగా సంప్రదించవచ్చు. లేదా ఫోన్ నెం. 8008102825 లో సంప్రదించవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ TGEWIDC, నల్లగొండ.
DIPR R.O. No. : 11344-PP/CL/ADVT/1/2025-26, Date: 25-11-2025

## పిల్లల్లో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట : తల్లిదండ్రులు పిల్లల్లో క్రీడల నైపుణ్యాన్ని గుర్తించి నైపుణ్యం ఉన్న రంగంలో ప్రోత్సహించాలని జిల్లా ఎస్‌పి కె.నరసింహ కోరారు. మంగళవారం అగర్తల పట్టణంలో జరిగే జాతీయస్థాయి క్రీడా చెస్ పోటీలకు సూర్యాపేట పట్టణానికి చెందిన రాడికల్ చెస్ అకాడమీ విద్యార్థిని మాస్టర్ ఇందిర ఎంపికైన సందర్భంగా చెస్ అకాడమీ నిర్వాహకులు అనిల్ కుమార్ విద్యార్థులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిశారు. 17 సంవత్సరాల విభాగంలో జాతీయస్థాయి చెస్ క్రీడా పోటీలకు ఎంపికైన మాస్టర్ ఇందిరను ఎస్‌పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని కోరారు.

## ఇసుక రీచ్‌లను ఆకస్మికంగా సందర్శించిన తహసీల్దార్



ప్రజాపక్షం/అర్వపల్లి : మండల పరిధిలోని తుంగగూడెం ఇసుక రీచ్‌లను మండల తహసీల్దార్ బి.శ్రీకాంత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి ఇసుక రవాణా నిర్వహిస్తున్న ట్రాక్టర్లను పరిశీలించారు. ఇసుక వే బిల్లును, ట్రాక్టర్ల డ్రైవర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుకను ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం రవాణా నిర్వహించాలన్నారు. అక్రమ రవాణా నిర్వహిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్‌ఐ రాములు, తుంగతుర్తి డిప్యూటీ తహశీల్దార్ బి.శ్రీకాంత్‌లు ఉన్నారు.

## హత్యా? ప్రమాదమా?

### కొంపల్లి కాటన్ మిల్లులో మహారాష్ట్ర కూలీ మృతిపై అనుమానం



ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ పత్తి మిల్లులో అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మహారాష్ట్రకు చెందిన ముస్తఫా జలాలు(30)అనే వ్యక్తి గత 15 రోజుల క్రితం పత్తి మిల్లులో పనిచేసేందుకు మహారాష్ట్ర నుండి రాగా సోమవారం అతనికి సెలవు ఉండడంతో అతనితోపాటు మరొక వ్యక్తి కలిసి మునుగోడు పట్టణానికి వచ్చి వంట సరుకులు కొనుక్కొని మద్యం సేవించి రూముకు వచ్చిన అనంతరం రాత్రి సమయంలో రూమ్‌లో మరొక వ్యక్తితో ఇరువురి మధ్య ఘర్షణ పెట్టుకున్నారు. రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కనపడకపోవడంతో తోటి కూలీలు వెతికిన ఆచూకీ కనపడలేదు పత్తిని జిన్నింగ్ చేసేందుకు జెసిబి సహాయంతో పత్తిని తీస్తున్న క్రమంలో పత్తి కుప్పలో మృతదేహంగా కనిపించాడు. విషయం తెలుసుకున్న చండూర్ సిఐ ఆదిరెడ్డి, ఇన్చార్జి తాహసిల్దార్ నరేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కూలీ మృతి పట్ల హత్య, ప్రమాదమా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## పకడ్బందీగా పంచాయతీ ఎన్నికలు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/యాదాద్రి : గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడొచ్చిన పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. తదుపరి కార్యాలయంలో ఉన్న ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ శోభారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా చీరల పంపిణీ



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి జేజేఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వంఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రావి సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చుక్క స్వామి, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కరుణాకర్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కనుకుంట్ల కొండల్ గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో... :** ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. కాంగ్రెస్ నాయకులు, సిపిఐ సింగిల్ విండో డైరెక్టర్ నాయకుడు ముత్యాల అంజయ్యలు లబ్ధిదారులకు చీరలను అందజేశారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేపట్టిందని, తమకు నాణ్యమైన చీరను అందజేసినందుకు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్, ముత్యాల విజయ్, నల్లబోతు సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలి

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కోరారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మండల కౌన్సిల్ సమావేశం మండల కేంద్రములో గల జేఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మజ్జిగ నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్నటువంటి బహిరంగ సభకు అధిక సంఖ్యలో జనం తరలిరావాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్నీ చోట్ల పోటీ చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండి నయీం, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాశికంటి లక్ష్మీనరసయ్య, మండల కార్యవర్గ సభ్యులు జల్లి రాములు, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, యాస బుచ్చిరెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, కల్వల నరసయ్య, మారుపాక స్వామి, సుల్తాన్ పురుషోత్తం, దుర్గపతి నరసయ్య,సోమనబోయిన నరసింహ, కూరెళ్ల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ప్రభుత్వం పెద్దపీట

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### మహిళా సంఘాలకు రూ.10.11కోట్ల రుణాల పంపిణీ



ప్రజాపక్షం/మిర్యాలగూడ: మహిళల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం స్థానిక కళాభారతిలో మిర్యాలగూడ నియోజకవర్గంలోని 3689 స్వయం సహాయక సంఘాలకు రూ.10.11కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణాలో మహిళలకు ప్రభుత్వాలు చాలా ప్రాముఖ్యతను ఇస్తున్నాయని, అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. అంతకుముందు పట్టణంలో ఉన్న నైట్ షెల్టర్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సెర్ప్, మెప్మా అధికారుల బక్కయ్య, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం



### తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలో జివివి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సూర్యాపేట నియోజక వర్గమునకు చెందిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, చీరల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. వడ్డీలేని రుణాలు నేరుగా మహిళల ఖాతాలోకి జమ అవుతాయని, మహిళలకు రూ.30లక్షల రుణాలు ఇచ్చి ఆర్‌టిసి బస్సు కొనుగోలు చేసి లీజ్‌కు తీసుకొని నెలకు రూ.70వేల ఆదాయం వచ్చేలా చూస్తున్నామన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం సూర్యాపేట నియోజక వర్గంలోని 4 మండలాలకు చెందిన 1998 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.1.51కోట్ల చెక్కును, ఇందిరా మహిళా శక్తి చీరలను లబ్ధిదారులకు అందజేశారు. సూర్యాపేట నియోజక వర్గంలో 40,533 మంది లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, తహశీల్దార్ కృష్ణయ్య, ఏపిడి సురేష్, ఎంపిడిఓ బాలకృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

### రూ.13.16 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



ప్రజాపక్షం/హాలియా: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అభ్యర్థుల గెలుపునకు దోహదపడాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం హాలియా పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు మహిళా శక్తి పథకం కింద రూ.13.16 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో మహిళలకు ఇచ్చిన హామీల మేరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు, వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, మార్కెట్ చైర్మన్‌లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, బిపిఎం శ్రీనివాస్, తహసీల్దార్ రఘు, మాజీ జెడ్‌పిటిసిలు నందికొండ రామేశ్వరి, గాలి రవి కుమార్, అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, పబ్బు యాదగిరి, ఏపీఎం లక్ష్మీనారాయణ, కాకునూరి నారాయణ గౌడ్, భగవాన్ నాయక్, చింతల చంద్రారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు పద్మ, సువర్ణ, మాలే అరుణ, నందికొండ రామేశ్వరి, వెంపటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, కుందూరు రాజేందర్ రెడ్డి,నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రజాపక్షం/మోటకొండూర్ : బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని నాంచారి పేట గ్రామంలో మహమ్మద్ సబియా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో ఆయన మంగళవారం పాల్గొని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, యాటపోతును కానుకగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు పక్కా ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందని అన్నారు. అన్ని రంగాలలో మండలాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన మహమ్మద్ కరీం కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, నెమ్మాని సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, బుగ్గ కొమురయ్య, పైళ్ళ వినోద సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు నాయకులు ఎంపీఓ చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పెళ్లి కొడుకు ఆటకట్టు

### ఒకరికి తెలియ కుండా మరొకరితో పెళ్లి

### మాయమాటలు చెప్పి పెళ్లి పేరుతో డబ్బులు, బంగారు ఆభరణాలతో జంప్



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : మాయమాటలు చెప్పి పెళ్లి పేరుతో మహిళల దగ్గర డబ్బు, బంగారు ఆభరణాలు తీసుకొని పారిపోయిన నిత్య పెళ్లి కొడుకుని భువనగిరి పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం భువనగిరిలో విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాకు చెందిన సోమారపు సురేంద్ర 2021లో క్రిస్టియన్ మ్యాట్రిమోనీ ద్వారా భువనగిరి పట్టణానికి చెందిన మహిళ ఫిర్యాదురాలికి పరిచయమయ్యాడు. ఆమెను తప్పుడు ఉద్యోగ, వ్యాపార వివరాలు చెప్పి నమ్మబలికి మైనింగ్‌లో ఉన్నాను, కన్సల్టెన్సీ నడుపుతున్నాను, పెట్రోల్ బంక్ వచ్చేసింది అంటూ తప్పుడు హామీలు ఇచ్చి రూ.15,00,000 నగదు, 30 తులాల బంగారు నగలు తీసుకొని మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సిఐ తెలిపారు. అలాగే సురేంద్ర ముందుగా మరొక మహిళ కృష్ణవేణిని వివాహం పేరుతో రూ.12 లక్షల వరకు మోసం చేసి, రూ.7,00, 000కు రాజీ చేసుకున్న విషయం బయటపడిందని చెప్పారు. కృష్ణవేణి అతన్ని వెతుక్కుంటూ ఫిర్యాదురాలి ఇంటికి రావడంతో, ఫిర్యాదురాలి తల్లిదండ్రులు బయట తెలిస్తే పరువు పోతుందని కృష్ణవేణికి ఫిర్యాదురాలి తల్లిదండ్రులు రూ.6,00,000 ఇచ్చినట్లు తెలిపారు. అలాగే మిడియేటర్ జూపల్లి కిరణ్ కుమార్ ద్వారా మరో మహిళ శైలజ విషయంలో కూడా రూ.2.50 లక్షలు తీసుకొని మోసం చేసినాడని, తరువాత విజయవాడకు చెందిన రత్నకుమారి కూడా సురేంద్ర తనను రూ.2 లక్షలు మోసగించినట్లు ఫిర్యాదురాలికి తెలిసిందన్నారు. వివాహం అయిన తర్వాత కూడా తనను ఇంటికి తీసుకెళ్లకుండా, తరచూ డబ్బులు, హౌస్ పేపర్లు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ, శారీరక, మానసిక హింస చేశాడని పెర్కొన్నారు. అతడి ప్రవర్తనపై విసుగు చెందిన ఫిర్యాదురాలు అతనిని ప్రశ్నించగా మీకు నాకు సంబంధం లేదు, మీరు నాకు ఫ్రీడమ్ ఇవ్వడం లేదని మెసేజ్ పెట్టి ఆమె ఫోన్ నంబర్‌ని బ్లాక్ చేసి ఆమెని వదిలి పారిపోయాడని చెప్పారు. నిందితుడికి కరీంనగర్‌కి చెందిన మహిళను 2017లో వివాహం చేసుకొని 2020లో ఆమెతో కూడా విడాకులు తీసుకున్నట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. ఒకరికి తెలియకుండా మరొకరిని మోసం చేసి ఎంతోమంది మహిళలను వివాహం పేరుతో మోసం చేశాడని, ఫిర్యాదురాలు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన భువనగిరి పట్టణ సీఐ రమేష్ ప్రత్యేక బృందం ద్వారా నిందితుడు సోమవారపు సురేంద్రను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రమేష్ తెలిపారు.

## పోలీసుల చిత్రహింసతోనే రాజేష్ మృతి

### బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్



ప్రజాపక్షం/కోదాడ: పోలీసుల చిత్రహింసలతో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి రూ.5 కోట్లు ఇచ్చి ఆదుకోవాల్సిందేనని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో చిలుకూరు పోలీసుస్టేషన్‌లో చిత్రహింసలతో మృతి చెందిన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ గాంధీనగర్‌కు చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని ఆయన మంగళవారం పరామర్శించి మాట్లాడారు. తొలుత రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ రాష్ట్రంలో నాజీలను మించి రేవంత్‌రెడ్డి రాక్షస పాలన సాగుతుందని, హోం మంత్రిగా రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమైనారని, లాకప్‌లోనే పేదల బతుకులు తెల్లవారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి నేర చరిత్ర లేదని కుంటుంబానికి ఆతనొక్కడే ఆధారమని త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానాని తల్లి లతితమ్మను ఓదార్చారు. తన కుమారుడి ఆరోగ్యం బాగాలేదని ప్రైవేటు దవఖానాకు తీసుకెళ్తామని కాళ్లమీద పడి వేడుకున్నా పోలీసులు కనికరించలేదని ముమ్మాటికి ఇది పోలీసుల హత్యగా పరిగణించాలని తీవ్రస్థాయిలో విమర్శించారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాల సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయిం, యువజన నాయకులు కర్ల సుందర్‌బాబు, శ్రావణ్, లలిత, భాగ్యమ్మ, ఎస్‌కె నిసార్, ఎస్‌కె ముగ్దూం, ఎస్‌కె దస్తాగిరి, ఆరిఫ్, బడ్డే మియా, నసీరుద్దీన్, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.



## జాతాకు సహకరించినందుకు ధన్యవాదాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేసిన శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయడం కోసం ఈనెల 15న బయలుదేరిన ప్రచార జాత 23, 24 తేదీలలో తుంగతుర్తి నియోజక వర్గం, సూర్యాపేట నియోజక వర్గంలోకి వచ్చిన ప్రచార జాతను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, సానుభూతిపరులు, కార్యకర్తలు సహకరించారన్నారు. జాతాకు సహకరించిన దాతలకు, సంఘీభావం తెలిపిన వివిధ పార్టీ ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు వివిధ వర్గాల ప్రజలకు సిపిఐ జిల్లా పార్టీ, పట్టణ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు పెండ్ర కృష్ణ, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు దేశగాని హేమలతలు పాల్గొన్నారు.

## చింతల భూపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సత్యం



ప్రజాపక్షం/చౌటుప్పల్ : సీపీఎం సీనియర్ నాయకుడు చింతల భూపాల్ రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపాల్ రెడ్డి ప్రజా ఉద్యమాల్లో, కార్మిక, రైతుల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసే నాయకుడిని గుర్తు చేశారు. ఆయన మరణం తీరనిలోటని ప్రజలకు, వామపక్ష ఉద్యమానికి పెద్ద దెబ్బ అని ఎమ్మెల్సీ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకుడు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు




### ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/తుంగతుర్తి (తిరుమలగిరి) : వడ్డీలేని రుణాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు నియోజక వర్గ మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రుణాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు ఎన్నో పథకాలు అమలు చేశామన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో గల 1724 మహిళ సంఘాలకు రూ.1కోటి 24లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, డిపిఓ యాదగిరి, తిరుమలగిరి ఎంపిడిఓ లాజర్, తహశీల్దార్ హరిప్రసాద్, మార్కెట్ కమిటి చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుటిపాటి సైదులు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకన్న, డిపిఎం బెనర్జీ, మహిళా గ్రూప్ సంఘాలు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల సాకారం

ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా చందంపేట మండలం నేరేడుగొమ్ము మండల కేంద్రం, ఇంద్రావత్ తండా, చందంపేట మండలంలోని గాగిళ్లాపురం గ్రామాల డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా ప్రజలకు చేరాలనే సంకల్పంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నేరేడుగొమ్ము మండల కేంద్రం, ఇంద్రావత్ తండాకు 45 డబుల్ బెడ్రూం ఇండ్లు, చందంపేట మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, పిడి రాజ్‌కుమార్, డిఎస్పి శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్లు నర్సింహారెడ్డి, శ్రీశైలం, గోవింద్, వెంకటయ్యగౌడ్, మండల తహశీల్దార్లు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గ నాయకులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు.



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తు మరణించలేదు: సిఎం హిమంత శర్మ

**న్యూఢిల్లీ:** అసోం ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన మృతిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సంచలన ప్రకటన చేశారు. జుబీన్ ప్రమాదంలో చనిపోలేదని.. ఆయన హత్యకు గురయ్యారంటూ అసెంబ్లీలో వెల్లడించారు. గాయకుడి మృతిపై చర్చించేందుకు ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం సందర్భంగా సిఎం ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు.'జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ మరణించలేదు. ఆయన్ని హత్య చేశారు' అని వ్యాఖ్యానించారు. 52 ఏళ్ల సింగర్ జుబీన్ గార్గ్ సెప్టెంబర్ 19న సింగపూర్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన విషయం తెలిసిందేస్కూబా డైవింగ్ సందర్భంగా చోటుచేసుకున్న ప్రమాదంలో దుర్మరణం చెందారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz.No.171.25
ఫైల్ నం. G2/1604/25 తేది: 24-11-2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం.6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని బల్మూర్ గ్రామము వద్ద **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రిజర్వాయర్ యొక్క బండు నిర్మాణ నిమిత్తము బల్మూర్** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 52.07 గుంటలు/సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్** కెనాల్ నిర్మాణ నిమిత్తము సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1** నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 52.07 గుం॥** భూమి **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్** క్రింద **రిజర్వాయర్ యొక్క బండు నిర్మాణ** నిమిత్తము భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: బల్మూర్ మండలం: బల్మూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం/ ఎస్.డి. నం. | పట్టా/ ఇనాం మొ॥ | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కుల గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 334 | లావుణి పట్టా | మెట్ట | 3.16 | నిమ్మల చెన్నయ్య తండ్రి వీరస్వామి (1.23) కాట్రాజు పర్వతాలు లింగయ్య (0.20) కాట్రాజు పోశమ్మ భర్త చింతపల్లి కాశన్న (0.13) నిమ్మల పోశమ్మ భర్త కుర్మయ్య (0.10) నిమ్మల బక్కమ్మ భర్త శాయిలు (0.10) వలిగే వెంకటయ్య తండ్రి నారాయణ (0.10) రాయ నాగరాజు తండ్రి వీరయ్య (0.10) | 341 | 333 | 335 | 337 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 237 | లావుణి పట్టా | మెట్ట | 17.24 | బిజ్జ చంద్రమౌళి తండ్రి చెన్నయ్య (3.00) అనంత వెంకట నారాయణ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి (4.30) అనంత నారాయణమ్మ భర్త అనంత సుధాకర్ రెడ్డి (3.14) బిజ్జ చెన్నమ్మ భర్త చెన్నయ్య (3.20) ప్రభుత్వ భూమి (1.00) ఇరిగేషన్ శిఖము (వాటర్ వాడీస్) (2.00) | 158 | 414 | 235 | 458 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 235 | పట్టా | తరి | 0.20 | సుచరిత భర్త శ్యాంసుందర్ రెడ్డి (0.20) | X-1 | 237 | 234 | 237 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 234 | పట్టా | తరి | 0.30 | సుచరిత భర్త శ్యాంసుందర్ రెడ్డి (0.30) | X-1 | 233 | 232 | 235 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 233 | పట్టా | మెట్ట/ తరి | 2.00 | బిజ్జ చంద్రమౌళి తండ్రి చెన్నయ్య (1.00) బిజ్జ రాములు తండ్రి బిజ్జ మహంకాళి (1.00) | 234 | 237 | 232 | 235 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 232 | పట్టా | మెట్ట/ తరి | 2.13 | చాకలి గుర్గి జంగయ్య తండ్రి సలేశ్వరం (0.20) పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (0.37) పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.05) పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య (0.06) దుగ్గి చెంద్రమ్మ భర్త చిన్న లక్ష్మయ్య (0.02) దుగ్గి చిన్నమ్మ భర్త బక్కయ్య (0.03) దుగ్గి తిరుపతయ్య తండ్రి సాలెయ్య (0.02) పగడాల లక్ష్మి భర్త భాస్కర్ (0.05) పగడాల తిరుపతి తండ్రి బాలయ్య (0.01) పగడాల కృష్ణయ్య తండ్రి బాలయ్య (0.02) పగడాల సందీప్ తండ్రి బాలయ్య (0.02) దుగ్గి మణెమ్మ భర్త దుగ్గి సలేశ్వరం (0.01) దుగ్గి ఖాసీం తండ్రి దుగ్గి బరయ్య (0.05) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) | X-1 | 231 | 230 | 233 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 231 | పట్టా | తరి | 0.36 | పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (0.26) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.10) | 232 | 237 | 230 | 233 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 230 | పట్టా | తరి | 1.29 | చాకలి గుర్గి జంగయ్య తండ్రి సలేశ్వరం (0.01) పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (1.01) పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.03) పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య (0.03) దుగ్గి చెంద్రమ్మ భర్త చిన్న లక్ష్మయ్య (0.01) దుగ్గి చిన్నమ్మ భర్త బక్కయ్య (0.02) దుగ్గి తిరుపతయ్య తండ్రి సాలెయ్య (0.01) పగడాల లక్ష్మి భర్త భాస్కర్ (0.02) పగడాల తిరుపతి తండ్రి బాలయ్య (0.01) పగడాల కృష్ణయ్య తండ్రి బాలయ్య (0.02) పగడాల సందీప్ తండ్రి బాలయ్య (0.02) దుగ్గి మణెమ్మ భర్త దుగ్గి సలేశ్వరం (0.01) దుగ్గి ఖాసీం తండ్రి దుగ్గి బరయ్య (0.05) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) | X-1 | 237 | 228 | 232 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 220 | లావుణి పట్టా | మెట్ట | 2.39 | మేడం చంద్రయ్య తండ్రి బాలయ్య (0.39) ప్రభుత్వ భూమి (2.00) | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 227 | పట్టా | తరి | 1.34 | టి. శశిధర్ చారి తండ్రి పాపయ్య (1.34) | 226 | 228 | 223 | X-1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 226 | పట్టా | తరి | 0.21 | తోడుగంటి శ్రీధరాచారి తండ్రి పాపయ్య (0.10) టి. శశిధర్ చారి తండ్రి పాపయ్య (0.11) | 225 /3 | 227 | 223 | 173 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 221 | సీలింగ్ పట్టా | మెట్ట | 11.00 | పడిగే ముత్యాలమ్మ భర్త రాజు (1.00) మేడం బాలస్వామి తండ్రి చంద్రయ్య (2.00) కనమోని నాగమ్మ భర్త చిన్న బాలయ్య (1.00) పడిగే కుర్మయ్య తంబ్రి బాలయ్య (1.00) మన్నె భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (1.00) కనమోని సుల్తానమ్మ భర్త వెంకటేశ్వర్లు (1.00) పంజుగుల జ్యోస్న తండ్రి వెంకటేశ్వర్లు 91.00) మేడపు భాగ్యమ్మ భర్త మల్లేష్ (3.00) | 220 | 222 | VB | 224 | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 229 | సీలింగ్ పట్టా | మెట్ట | 3.02 | బొజ్జ వకులాదేవి భర్త దామోదర్ రెడ్డి నిమ్మల వెంకటమ్మ భర్త బక్కయ్య వలువాయి సైదమ్మ భర్త వెంకటయ్య కట్రాజు మల్లయ్య తండ్రి ఎల్లయ్య కట్రాజు నాయనపెల్లి తండ్రి లింగయ్య నిమ్మల మల్లయ్య తండ్రి బక్కయ్య ప్రభుత్వ భూమి | 228 | 229 | 223 | 230 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 219 | పట్టా | మెట్ట | 1.07 | కాగుల ఎల్లమ్మ భర్త మల్లయ్య (0.01) కానమోని బాలస్వామి తండ్రి లింగయ్య (0.01) బొజ్జ వకులాదేవి భర్త దామోదరరెడ్డి (0.05) చిన్న బాలయ్య తండ్రి లింగయ్య (0.10) కనమోని నాగమ్మ భర్త చిన్న బాలయ్య (0.15) మందుల అలివేల భర్త చంద్రయ్య (0.05) మన్నె భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (0.10) | 217 | 221 | 220 | 218 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 222 | సీలింగ్ పట్టా | మెట్ట | 1.39 | జర్పుల నీలాబాయి భర్త నిర్సంహ్మా యం.శ్రీకాంత్ తండ్రి వెంకటయ్య నిమ్మల రాజమ్మ భర్త పెద్ద బాలస్వామి నిమ్మల బక్కయ్య తండ్రి ఎల్లయ్య పంజుగుల జంగమ్మ భర్త బాల్ చంద్రయ్య మేడం నిరంజనమ్మ భర్త చంద్రయ్య అంబోతు చందులాల్ తండ్రి లక్ష్మణ్ నిమ్మల శ్రీను తండ్రి పెద్ద బాలస్వామి ప్రభుత్వ భూమి | 221 | 229 | 244 | 223 | లేవు | లేవు | లేవు | లేవు |
| 16 | 311 | సీలింగ్ పట్టా | మెట్ట | 0.17 | తావుర్య తండ్రి దీప్లా (0.02) ఇస్లావత్ నిరంజన్ తండ్రి ధర్మా (0.02) రామవత్ లక్ష్మణ్ తండ్రి దీప్లా (0.03) రాత్లవత్ జ్యోతి భర్త గోబ్రియా (0.05) మేఘవత్ లక్‌పతి తండ్రి రాములు (0.04) మేగావత్ తిరుపతమ్మ భర్త హరిలాల్ (0.01) | 310 | 312 /1 | 313 | 338 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 52.07 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-1 నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూ సేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును
భూసేకఱన తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షులో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయము, యూనిట్-1 నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల శాఖ జి.ఓ.ఎంఎస్.నం. 41, తేది: 11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-2 మరియు అధ్యాయము-3 అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడం జరిగినది.

ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.సి., నాగర్‌కర్నూల్ | అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్. | జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO. 879/LA/PP/Advt/Pub/2025-26


## మా జోలికొస్తే... బిజెపి పునాదులు కదిలిస్తాం

### బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హెచ్చరిక.. సర్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన, ర్యాలీ



**బొన్‌గావ్:** పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)పై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. రాష్ట్రంలోని మతువా-మెజారిటీ ప్రాంతాలలోని ఓటర్లు పౌరసత్వం (సవరణ) చట్టం ప్రకారం తమను తాము విదేశీయులుగా ప్రకటిస్తే వారిని వెంటనే జాబితా నుండి తొలగిస్తారని పేర్కొన్నారు. ఠాకూర్ నగర్‌కు మూడు కిలోమీటర్ల మేర నిరసన ప్రదర్శనగా వెళ్లడానికి ముందు బొన్‌గావ్‌లో జరిగిన ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగించారు. బెంగాల్‌లో తనను సవాలు చేస్తే దేశవ్యాప్తంగా బిజెపి పునాదిని కదిలేస్తానని ప్రతిజ్ఞ చేశారు. మానవ జీవితాలు చాలా విలువైనవి అని ముఖ్యమంత్రి అన్నారు. సర్ భయంతో ఆత్మహత్య చేసుకోవద్ద' ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 35-36 మరణాలు ఇప్పటికే ఓటర్ల సవరణ ప్రక్రియ చుట్టూ ఉన్న భయాందోళనలకు ముడిపడి ఉన్నాయని, అనేక ఆత్మహత్యలు కూడా జరిగాయని ఆమె పేర్కొన్నారు.

సర్ ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందని, ముసాయిదా జాబితా 'ఎన్నికల కమిషన్, బిజెపి' సృష్టించిన వినాశకరమైన పరిస్థితిని చూపిస్తుందని ఆమె ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం 'బిజెపి కమిషన్'గా మారిపోయిందని, అది ఢిల్లీ నుండి వచ్చిన సూచనల ప్రకారం పనిచేస్తుందని, ఎఐని తారుమారు చేయడానికి ఒక సాధనంగా ఉపయోగిస్తుందని సిఎం ఆరోపించారు. సర్‌ను రెండు లేదా మూడు సంవత్సరాలు నిర్వహిస్తే తాను దానికి మద్దతు ఇస్తానని టిఎంసి అధినేత్రి చెప్పారు. 2026 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కసరత్తును రెండు నెలల్లో బలవంతంగా తొందరపడి ఎందుకు చేస్తున్నారో ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రతిపక్షం బిహార్‌లో బిజెపి ఆటను అంచనా వేయలేకపోయింది కాబట్టి, ఎన్నికల ఫలితం సర్ ఫలితమని బెనర్జీ ఆరోపించారు. గణన తర్వాత ఒక్క చట్టబద్ధమైన ఓటరును కూడా జాబితా నుండి తొలగించబోమని బెనర్జీ స్పష్టం చేశారు. 'ఓట్లు అడగవద్దని నేను మీకు హామీ ఇవ్వడానికి వచ్చాను. మేము చివరి వరకు పోరాడుతాము . నిజమైన ఓటరును తొలగించరు' అని ఆమె అన్నారు. బిజెపిని విమర్శిస్తూ, ఆ పార్టీ కోట్ల రూపాయలు, అన్ని కేంద్ర సంస్థలను మోహరించగలదని, కానీ ఆమెతో ఇప్పటికీ పోరాడలేరన్నారు. బెంగాల్‌లో తనను (రాజకీయంగా) లక్ష్యంగా చేసుకుని కొట్టడానికి ప్రయత్నిస్తే, దేశవ్యాప్తంగా కాషాయ పార్టీ పునాదులను కదిలిస్తానని హెచ్చరించారు. గాయపడిన పులి జీవించి ఉన్న పులికంటే ప్రమాదకరమైనదిగా ఆమె అభివర్ణించారు. సర్ ప్రక్రియలో పాల్గొన్న 10 మంది బూత్‌స్థాయి అధికారులు (బిఎల్ఒలు) ఆసుపత్రి పాలయ్యారని, మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆమె పేర్కొన్నారు. కృష్ణనగర్‌లో ఒక వ్యక్తి చనిపోయే ముందు ఇసిని నిందించినట్లు ఆరోపణలు వచ్చిన కేసును ప్రస్తావిస్తూ.. ఈ మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు? అని ఆమె ఇసి-బిజెపి సంబంధాలను వెలెత్తి చూపుతూ నిలదీశారు. అక్రమ బంగ్లాదేశీయులను తొలగించడమే లక్ష్యంగా ఉంటే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో సర్ నిర్వహించడం వెనుక ఉన్న హేతువును కూడా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో 'ఘుస్పైథియాలు' ఉన్నారని మీరు అంగీకరిస్తున్నారా? అని బెనర్జీ అన్నారు. ర్యాలీలో, సిఎఎ కింద, విదేశీయులుగా గుర్తించే ఎవరైనా ఓటరుగా ఉంటే వారు వెంటనే తొలగించబడతారు అనే తన ఆరోపణను ఆమె పునరుద్ఘాటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన వారు నిజమైన ఓటర్లు. వారు లేకపోతే, కేంద్రంలోని ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదు అని ఆమె అన్నారు. శంతను ఠాకూర్ నేతృత్వంలోని మతువా మహాసంఘంతో జతకట్టిన బిజెపి-సంబంధిత సమూహాలు తమ బంగ్లాదేశీ మూలం గురించి తప్పుదారి పట్టించే సర్టిఫికెట్లు జారీచేస్తున్నాయని బెనర్జీ ఆరోపించారు.

**మూడు కిలోమీటర్లు నిరసన ప్రదర్శన**

కాగా, సర్‌ను నిరసిస్తూ బొన్‌గావ్‌లోని చాంద్‌పారా నుండి ఉత్తర 24 పరగణాల జిల్లాలోని మటువా-హార్ట్‌ల్యాండ్ ఠాకూర్ నగర్ వరకు నిర్వహించిన మూడు కిలోమీటర్ల పాదయాత్రకు నాయకత్వం వహించారు. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న బొన్‌గావ్ పట్టణంలో జరిగిన సర్ వ్యతిరేక ర్యాలీలో ప్రసంగించిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి చేపట్టిన ఈ ఊరేగింపు ఠాకూర్ నగర్‌లోని ధకురియా పాఠశాల వద్ద ముగిసిందని పార్టీ నాయకుడు ఒకరు తెలిపారు. ఊపుతూ సర్‌కు వ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపుకు నాయకత్వం వహించార ని చెప్పారు. బెనర్జీ నిరసన ప్రదర్శన స మయంలో త చురుకైన వేగంతో నడుస్తు ఒడగా, వీధులకు ఇరువైపులా గుమిగూడి న ప్రజలు, కొంతమంది ఔత్సాహికు లు పూలతో స్వాగతం పలికారు. నిరసన ప్ర దర్శనలో టిఎంసి రాజ్యసభ ఎంపి మమతా బాల ఠాకూర్, మంత్రి సుజిత్ బోస్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జ్యోతి ప్రి యా మల్లిక్‌తో పాటు వచ్చిన అనేక మంది పార్టీ కార్యకర్తలలో ఉన్నారు.


## సిఇఒ ఆఫీసులో బైఠాయించిన బిఎల్ఒలు



**కోల్‌కతా :** ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్) ప్రక్రియలో ఒత్తిడిని నిరసిస్తూ పశ్చిమ బెంగాల్‌లో బూత్‌స్థాయి అధికారులు (బిఎల్ఒ) సోమవారం ఆందోళనబాట పట్టిన విషయం విదితమే. అయితే వారిలో కొందరు ఎన్నికల అధికారి కార్యాలయం లోపల రాత్రంతా గడిపారు. సిఇఒ మనోజ్ కుమార్ అగర్వాల్ తమను కలుసుకుని తమ డిమాండ్ల చార్టర్‌ను ఆమోదించే వరకు బయటకు వెళ్లమని భీష్మించుకున్నారు. ఉత్తర కోల్‌కతాలోని కాలేజ్ స్క్వేర్ నుండి సిఇఒ కార్యాలయం ఉన్న నగరం మధ్య భాగంలోని బిబిడి బాగ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఆ తరువాత సిఇఒద కార్యాలయం వద్ద బైఠాయించారు. కొత్తగా ఏర్పడిన బిఎల్ఓ అధికార్ రక్ష కమిటీ సభ్యులు సోమవారం మధ్యాహ్నం ధర్నా ప్రారంభించి మంగళవారం ఉదయం వరకు కొనసాగించారు. నిరసనకారులు అగర్వాల్‌కు వ్యక్తిగతంగా తమ డిప్యుటేషన్ వచ్చే వరకు తాము ఉపసంహరించుకోబోమని పట్టుబట్టారు. అయితే సుదీర్ఘ ప్రతిష్టంభన తర్వాత, పోలీసులు 13 మంది సభ్యుల ప్రతినిధి బృందాన్ని డిప్యుటేషన్ సమర్పించడానికి కార్యాలయంలోకి ప్రవేశించడానికి అనుమతించారు. ఇది కొంతకాలం ఉద్రిక్తతను తగ్గించింది. కానీ త్వరలోనే కొత్త అశాంతి చెలరేగింది. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో డిప్యుటేషన్ సమర్పించడానికి ముందు అనేక మంది కమిటీ సభ్యులు సిఇఒ ఛాంబర్ వెలుపల కూర్చుని, అగర్వాల్ స్వయంగా మెమోరాండంను అంగీకరించాలని డిమాండ్ చేశారు. నినాదాలు హోరెత్తాయి, భవనం మూడవ అంతస్తు కొద్దిసేపు గందరగోళంగా మారింది. పోలీసులు క్యాబిన్ ప్రాంతం నుండి నిరసనకారులను దూరంగా తరమికొట్టడంతో డిప్యూటీ కమిషనర్ (సెంట్రల్) ఇందిరా ముఖోపాధ్యాయ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులు వెంటనే కార్యాలయం లోపల గుమిగూడి తమ ధర్నాను తిరిగి ప్రారంభించారు. రాత్రి నాటికి, ఏడుగురు సభ్యులు ప్రాంగణంలోనే ఉండిపోయారు.

## గందరగోళానికి పార్టీ హైకమాండ్ ఫుల్‌స్టాప్ పెట్టాలి

### కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై సిద్ధరామయ్య



**బెంగళూరు/కనకపుర:** కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పోరు సద్దుమణగడం లేదు. ఏ విషయమైన పార్టీ హైమాండ్ నిర్ణయం తీసుకుంటుందని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించడంతో కర్నాటక పిసిసి చీఫ్ మద్దతుదారులు ఢిల్లీ బాటపట్టారు. ఈ నేపథ్యంలో సిఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలికేందుకు పార్టీ హైకమాండ్ చివరిగా ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి మార్పు అంశంపై హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటిస్తూ, శాసనసభ్యులు పార్టీ నాయకత్వాన్ని కలవడానికి, వారి అభిప్రాయాన్ని పంచుకోవడానికి స్వేచ్ఛగా ఉన్నారని ఆయన అన్నారు. 2023లో సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ మధ్య జరిగిన అధికార భాగస్వామ్య ఒప్పందాన్ని ఉటంకిస్తూ, నవంబర్ 20న కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం మార్కును చేరుకున్న తర్వాత, రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాల మధ్య, అధికార పార్టీలో అధికార పోరు తీవ్రమైంది. శివకుమార్‌కు మద్దతు ఇచ్చే శాసనసభ్యుల బృందం ఢిల్లీకి వెళ్లడం గురించి అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య సమాధానమిస్తూ, 'వారిని (శాసనసభ్యులను) వెళ్లనివ్వండి, ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఉంది. వారు ఏ అభిప్రాయం ఇస్తారో చూద్దాం. అంతిమంగా, హైకమాండ్ తీసుకోవాలి. హైకమాండ్ చెప్పే దానికి మేము కట్టుబడి ఉంటాము' అని అన్నారు.

శాసనసభ్యుల వర్గం గురించి అడిగినప్పుడు, 'వారు (శాసనసభ్యులు) ఏమి చెప్పాలనుకుంటున్నారో, హైకమాండ్‌కు చెప్పనివ్వండి. చివరికి, ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలికేందుకు హైకమాండ్ నిర్ణయం తీసుకోవాలి' అని ఆయన అన్నారు. గత వారం శివకుమార్‌కు మద్దతు ఇస్తున్న వారిలో దాదాపు పది మంది శాసనసభ్యులు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై అడిగిన ప్రశ్నకు హైకమాండ్ చెప్పినప్పుడు అది జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రస్తుతానికి కలవాలనే ఆలోచన తనకు లేదన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా నగరంలో ఉన్నప్పుడు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలవని శివకుమార్, మంగళవారం దేశ రాజధానికి బయలుదేరినప్పుడు ఆయనతో పాటు విమానాశ్రయానికి వెళ్లారు. పార్టీలో నాయకత్వ పోరు కొనసాగుతున్న నేపథ్యంలో శనివారం బెంగళూరులోని తన నివాసంలో ఖర్గేతో సిద్ధరామయ్య గంటకు పైగా సమావేశం నిర్వహించారు.

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మంగళవారం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మార్పు అంశంపై బహిరంగంగా చర్చించకూడదని, ఎందుకంటే ఇది పార్టీలో నలుగురు మరియు ఐదుగురు వ్యక్తుల మధ్య జరిగిన 'రహస్య ఒప్పందం' అని, తన మనస్సాక్షిని తాను నమ్ముతానని అన్నారు.

**సిఎం మార్పుపై బహిరంగంగా మాట్లాడను : డికె**

కాగా, పార్టీకు ఎటువంటి ఇబ్బందులు కలిగించొద్దని, బలహీనపరచకూడదని డికె శివకుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం తన సొంత నియోజకవర్గమైన కనకపురలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పార్టీకి ఒక ఆస్తి అని, సిఎంగా 7.5 ఏళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. అయితే సిఎం తాను సిఎం కావడం అంతిమమా అని విలేకరులు ప్రశ్నించగా, 'నాకు తెలియదు. నన్ను సిఎం చేయమని నేను అడగలేదు. ఇది మాలో ఐదుగురు, ఆరుగురి మధ్య జరిగిన రహస్య ఒప్పందం. దీని గురించి నేను బహిరంగంగా మాట్లాడాలనుకోవడం లేదు. నేను నా మనస్సాక్షిని నమ్ముతాను. మనం మన మనస్సాక్షితో పని చేయాలి. పార్టీకి ఏ విధంగానూ ఇబ్బంది కలిగించకూడదని, దానిని బలహీనపరచకూడదని నేను కోరుకుంటున్నాను. పార్టీ ఉంటే, మేము ఉన్నాము. కార్యకర్తలు ఉంటే, మేము ఉన్నాము' అని శివకుమార్ బదులిచ్చారు. తదుపరి బడ్జెట్‌ను కూడా తాను ప్రవేశపెడతానని సిద్ధరామయ్య చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఆయన గతంలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. ఆయన కూడా పనిచేసి పార్టీని నిర్మించారు. 2028 (అసెంబ్లీ ఎన్నికలు), 2029 (లోక్‌సభ ఎన్నికలు) లక్ష్యంగా మనమందరం కలిసి పనిచేయాలి అని ఆయన అన్నారు.

## అంబేద్కర్, రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్ క్రూర దాడి : కాంగ్రెస్



**న్యూఢిల్లీ :** డెబ్బై ఆరేళ్ల క్రితం రాజ్యాంగ ముసాయిదాను అధికారికంగా ఆమోదించడానికి బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారని కాంగ్రెస్ గుర్తుచేసింది. అప్పటి నుండి అంబేద్కర్, రాజ్యాంగం ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో క్రూరమైన దాడికి గురయ్యాయని పేర్కొంది. ఇది ఇప్పటికీ కొనసాగుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తీర్మానాన్ని ప్రతిపాదించే ముందు తన ముగింపు ప్రసంగంలో రాజ్యాంగాన్ని రూపొందించడంలో కాంగ్రెస్ పాత్రను అంబేద్కర్ ప్రశంసించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ పునరుద్ఘాటించారు. సరిగ్గా 76 సంవత్సరాల క్రితం భారత రాజ్యాంగ ముసాయిదాను అధికారికంగా ఆమోదించడానికి డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఆ సందర్భంగా అంబేద్కర్ చేసిన ముగింపు ప్రసంగం నిస్సందేహంగా 20వ శతాబ్దంలో మరెవరూ చేయని గొప్ప ప్రసంగాలలో ఒకటి అని రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. 'తన ప్రసంగం ప్రారంభ భాగంలో, డాక్టర్ అంబేద్కర్ ఇలా అన్నారు: ఈ రాజ్యాంగ సభ కేవలం రంగురంగుల గుంపుగా, సిమెంట్ లేకుండా టెస్సెల్ చేయబడిన కాలిబాటగా, ఇక్కడ ఒక నల్ల రాయిగా, అక్కడ ఒక తెల్ల రాయిగా ఉండి ఉంటే ముసాయిదా కమిటీ పని చాలా కష్టంగా ఉండేది. దీనిలో ప్రతి సభ్యుడు లేదా ప్రతి సమూహం తనకు తానుగా ఒక చట్టంగా ఉంటుంది. గందరగోళం తప్ప మరేమీ ఉండేది కాదు. అసెంబ్లీ లోపల కాంగ్రెస్ పార్టీ ఉండటం వల్ల గందరగోళం ఏర్పడే అవకాశం సున్నాకి తగ్గింది. ఇది దాని కార్యకలాపాలలో క్రమశిక్షణను తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కారణంగానే, ప్రతి ఆర్టికల్, ప్రతి సవరణ విధి గురించి కచ్చితంగా తెలుసుకుని ముసాయిదా కమిటీ అసెంబ్లీలో రాజ్యాంగాన్ని నడిపించగలిగింది. అందువల్ల, అసెంబ్లీలో ముసాయిదా రాజ్యాంగం సజావుగా సాగినందుకు కాంగ్రెస్ పార్టీకి అన్ని క్రెడిట్లు ఉంటాయి' అని రమేష్ అన్నారు.


## కోటి ఉద్యోగాలు, కొత్తగా టెక్ హబ్

### నితీశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మం గళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రానున్న ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్'గా రా ష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధి పై సమావేశంలో కీలకంగాజరిగినట్టు ఆయన చెప్పారు. డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయా రీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సిఎస్ తెలిపారు.

## రామాలయంపై కాషాయ జెండా

### 'శతాబ్దాల గాయాలు, బాధలు' మానుతున్నాయ్: ప్రధాని మోదీ



**అయోధ్య(యుపి):** భారతదేశం అయోధ్యలోని రామాలయాన్ని అధికారికంగా పూర్తిచేయడంతో 'శతాబ్దాల గాయాలు, బాధలు నయం అవుతున్నాయి' అని మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని 2047 నాటికి సాధించే లక్ష్యంతో విస్తృత జాతీయ రోడ్ మ్యాప్‌ను రూపొ ందించడానికి ఇదే సరైన తరుణం అన్నారు. రామాలయం నిర్మాణం ఆచారబద్ధంగా పూర్తి అయిన సందర్భంగా ఆలయంపై భాగంలో కాషాయ జెండా ను ఎగురవేసిన అనంతరం జరిగిన స భలో ప్రధానమంత్రి మోదీ ప్రసంగించారు. ఆ అద్భుత క్షణం దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీక అని మో దీ అభివర్ణించారు. 'నేడు దేశం, యావ త్ ప్రపంచం రామునిలో మునిగిపోతున్నాయి. శతాబ్ధాల తరబడి గాయాలు మానిపోతున్నాయి. 'శతాబ్ధాల' పాటు ఉన్నటువంటి బాధ ముగుస్తోంది. 50 0సంవత్సరాలుగా మండుతున్న సంకల్పం చివరకు నె రవేరుతోంది' అని మోదీ చెప్పారు. జెండా ఎగురవేయడాన్ని ఒక ప్రత్యేకమైన, దివ్యమైన క్షణం అని పిలిచిన ప్రధాని రామాలయంపై ఉన్న పవిత్రజెండా సత్యంపై చివరకు అబద్ధంపై విజయం సాధిస్తుంది అనే వాస్తవానికి సాక్ష్యంగా నిలుస్తుంది అని అన్నారు, రామభక్తుల కు , ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరినీ ప్రధాని మోదీ అభినందించారు. అయోధ్య ఎల్లప్పుడూ ఆదర్శాలు ప్రవర్తనగా రూపాంతరం చెందిన భూమి అ ని మోదీ అన్నారు. శ్రీరాముడి ప్రయాణాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ మోదీ ప్రసంగించా రు. రాముడు యువరాజుగా వెళ్లిపోయాడు కానీ మర్యాద పురుషోత్తముడిగా తిరిగి వచ్చాడన్నారు. రుషుల జ్ఞానం, గురువుల మార్గదర్శకత్వం, నిషాద్ రాజ్ స్నేహం, శబరి భక్తి, లెక్కకు మిక్కిలి ఇ తరుల నిబద్ధత అతనిని తీర్చిదిద్దాయని, అభివృద్ధి చెందిన భారతదేశానికి కూడా ఇదే తరహా సమిష్టి బలం అవసరమని, భారతదేశం వ ర్తమానం దాటి భవిష్యత్తు తరాల కో సం ప్రణాళికలు రూపకల్పన చేయాల్సిన ఆవశ్యకత కూడా ఎంతైనా ఉ ందని ప్రధానమంత్రి ఉద్బోధించా రు. 'నేటి గురించి మాత్రమే ఆలోచి ంచేవారు. రాబోయే తరాలకు అ న్యాయం చేస్తున్నారు. మనం ఇక్కడలేనప్పుడు ఈ దేశం ఉన్నది. మనం ఇక్కడ లేనప్పుడు కూడా దేశం అ లాగే ఉంటుంది' అని ప్రధానమ ం త్రి మోదీ అన్నారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం వైపు ప్రయాణానికి మే ల్కొలుపు అవసరమని, రాముడు మనలోనే ఉన్నాడని రాముడు ఒక వ్యక్తి కాదు కానీ ఆ య న ఒక విలువ, ఆయన ఒక క్రమశిక్షణ, ఆయన ఒ క మార్గదర్శకం' అ ని ఆయన నొక్కి చెప్పారు. అయోధ్య నగరం మరోసారి ప్రాచీనత, ఆధునికత కలగలిసి ఒక నమూనాగా ఆవిర్భవిస్తోంది అని మోదీ పేర్కొన్నారు .ఈ దేవాలయం ని ర్మాణం నా టి నుండి దాదాపు 45 కోట్ల భక్తులు దర్శించారని ఫలితంగా ఈ ప్రాంతానిక గణనీయమైన ఆర్థి క పరివర్తన తీసుకువచ్చిందన్నారు. 70ఏండ్ల స్వాత ంత్ర్యంత రావ్వాత భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించిందన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

ఇ-వేలం నెం. Y/C. e-Auction/HYB/2025-26, తేదీ. 24.11.2025

PUB/1487

భారత రాష్ట్రపతి తరపున హైదరాబాద్ డివిజన్‌లో అడ్వర్టైజింగ్, పార్కింగ్, ఇతర ఎన్ఎఫ్ఆర్ కాంట్రాక్టుకోసం ఇ-వేలంపాటకు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఆహ్వానం. ఇ-వేలం లీజుకు సంబంధించిన వివరాలను ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైటు www.ireps.gov.inలో చూడవచ్చు. ఇ-వేలంపాట షెడ్యూలు వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నవి:

| క్ర. సం. | వర్గం | జాబితా నెం. | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | ADVT-EFFS1-MMTS-24-1 (పూర్తిస్థాయిలో ముఖభాగం అంతటా) | HYB-NFR-50 | ఎంఎంటిఎస్ రైళ్ళ వెలుపలిభాగంలో ప్రకటన హక్కులు | 28.11.25 | 11.30 | 12.00 |
| 2 | ADVT-HYBSFX-OH-124-25-1 (ఔటాఫ్ హోమ్‌లో ప్రకటన) | HYB-NFR-50 | షఫిల్‌గూడ,దయానంద్ నగర్, రామకృష్ణపురం రైల్వే స్టేషన్‌లలో ఔట్ ఆఫ్ హోమ్ జాబితా కింద ప్రకటన హక్కులు | 28.11.25 | 11.40 | 12.10 |
| 3 | ADVT-HYBFM-OSN-129-25-1 (స్టేషన్ ప్రాంగణంలో (నాన్-డిజిటల్) ప్రకటన | HYB-NFR-50 | డబిల్‌పుర,యాకుత్‌పుర,హుప్పుగూడ,ఫలక్‌నుమ,బుద్వేల్ మరియు ఉమానగర్ రైల్వే స్టేషన్‌లలో ఆర్‌డిఎన్ జాబితా కింద ప్రకటన హక్కులు | 28.11.25 | 11.50 | 12.20 |
| 4 | PnU-HYBKRNT-WRL-19-25-2 (డబ్బు చెల్లించి ఉపయోగించుకునే విశ్రాంతి మందిరాలు/వేచిఉండు గదులు/ సామానులు భద్రపరచు గదులు) | HYB-MIXED -047 | కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ వద్ద విశ్రాంతి గది అభివృద్ధి మరియు నిర్వహణ | 28.11.25 | 12.00 | 12.30 |
| 5 | MSS-HYBSTPD-GZ-104-25-1 (మిశ్రమంగా-ఒకేచోట స్థిరంగా ఉండి సేవలు అందించడం-గేమింగ్ జోన్) | HYB-MIXED -047 | మెట్టుగూడ రైల్ కళారంగ్ వద్ద తేలికపాటి ఆహారం విక్రయించడంతోపాటు గేమింగ్ జోన్ | 28.11.25 | 12.10 | 12.40 |
| 6 | పార్కింగ్ | HYB-Prkg-049 | 03 స్టేషన్స్ వద్ద పార్కింగ్ ప్రదేశాలు అనగా షఫిల్‌గూడ, సీతాఫల్ మండి మరియు గద్వాల్ రైల్వే స్టేషన్ల వద్ద | 05.12.25 | 11.30 | 12.20 |

ఇ-వేలంపాటలకు పైన పేర్కొన్న తేదీల సమయాల వివరాలన్నీ ఇ-వేలం లీజింగ్‌కు సంబంధించిన ఐఆర్ఇపిఎస్ దరఖాస్తు (www.ireps.gov.in)లో లభించును.దయచేసి గ్రహించగలరు మరియు అందుకు అనుగుణంగా వేలంలో పాల్గొనగలరు.

A1887 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

ప్రజాపక్షం
బుధవారం, 26 నవంబరు

# ప్రమాదంలో లౌకికవాదం!

భారత రాజ్యాంగ ముసాయిదాను బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టిన తేదీన, రాజ్యాంగాన్ని ఆమోదించడానికి ఒక రోజు ముందు.. నవంబర్ 25న అయోధ్య రామ మందిరంపై కాషాయ జెండాను ప్రధాని నరేంద్ర మోదీ ఎగురవేయడం, లౌకికవాద భవిష్యత్తు పై ఆందోళన కలిగిస్తున్నది. సర్వమత సమానత్వం మన రాజ్యాంగం స్పష్టం చేస్తున్న విధానం. ఏ మతానికీ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇవ్వకూడదు లేదా తిరస్కరించకూడదు. కానీ, గంగాహారతి నుంచి అయోధ్యరామాలయం విగ్రహ ప్రతిష్ఠ వరకు ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగాయి. కాషాయ ధ్వజావిష్కరణ ఆ సుదీర్ఘ చిట్టాలో మరొకటి. ప్రభుత్వం నేరుగా ఇలాంటి మతపరమైన కార్యకలాపాల్లో పాల్గొనడం ప్రారంభిస్తే, లౌకిక విధానం బలహీనపడుతుంది. ప్రభుత్వం ఒక మతంతో ప్రత్యక్షంగా జతకడితే, మిగతా మతాలకు ప్రమాదకర సంకేతాలు వెళతాయి. ఇది, రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హామీకి విరుద్ధం. ప్రభుత్వం మత కార్యకలాపాలను చేపట్టడమంటే, ఒక నిర్దిష్ట మతాన్ని అప్రకటితంగా ప్రోత్సహించడమే. ప్రభుత్వం, మతం కలిస్తే రాజకీయ విషపూరితం అవుతాయి. మతాన్ని ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుంది. ఇది ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధం. సామాజిక న్యాయానికి ప్రమాదకరం. అభివృద్ధి, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి అసలైన సమస్యలు ఎప్పటికీ పరిష్కారానికి నోచుకోవు. మతాన్ని ప్రశ్నించడం 'దేశద్రోహం'గా ముద్రవేసే దుర్మార్గ పోకడలు పెరుగుతాయి. శాస్త్రీయ, తర్కబద్ధ ఆలోచనా విధానం దెబ్బతింటాయి. మరోవైపు మతోన్మాదం పెరిగితే భయం, అభద్రతా భావనలు తారాస్థాయికి చేరుతాయి.

మన దేశం ఎన్నో వర్గాలు, మతాలు, సంప్రదాయాల సమ్మేళనం. ఇది గమనించి, భిన్నత్వంలో ఏకత్వం కోసమే లౌకిక విధానాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఎంచుకున్నారు. కానీ, వారి దూరాలోచనలను రాజకీయ దురాలోచనలు గండికొడుతున్నాయి. ప్రభుత్వమే ఒక మతం రంగును పులుముకుంటే, ఇతర మతాలకు భద్రతకు భరోసా ఎక్కడ? ఈ పరిస్థితుల్లో మైనారిటీ హక్కులు ప్రమాదంలో పడతాయి. సమాజంలో అశాంతి పెరుగుతుంది. రాజ్యాంగ వ్యవస్థలు కూడా పక్షపాత వైఖరితో వ్యవహరించడం ఆరంభమవుతుంది. మత శక్తులు ప్రజాస్వామ్య విలువలను కూకటివేళ్లతో పెకలిస్తాయి. అరాచకవాదానికి పెద్దపీట వేస్తాయి. మత సామరస్యం ఆవిరవుతుంది. బహుళ మతాలు, భాషలు, జాతులతో కూడిన మన దేశంలో సామరస్యం లోపిస్తే, అశాంతి రాజ్యమేలుతుంది. మత ఘర్షణలు పెరుగుతాయి. ఒక చిన్న సంఘటన కూడా అతి పెద్ద మతసంబంధిత హింసకు దారితీసే భయానక పరిస్థితి ఏర్పడుతుంది. దేశం అంతర్గతంగా బలహీనపడుతుంది. న్యాయ, పోలీస్, విద్యా వ్యవస్థలు మతాల సంకెళ్లు తగిలించుకున్నా ఆశ్చర్యం లేదు. లౌకిక వాదాన్ని బలంగా చెప్పాల్సిన మాధ్యమాలు కూడా మత ఘర్షణను పేరేపిస్తూ, సొంత లాభం చూసుకుంటాయి. చట్టం, న్యాయం బలహీనపడతాయి. స్వతంత్రతను కోల్పోతాయి. సహజ స్వభావమైన మతాల వైవిధ్యాన్ని, వైరుధ్యాన్ని ప్రభుత్వం నియంత్రించడానికి ప్రయత్నిస్తుంది. దేశం మతం ఊబిలో కూరుకుపోతుంది. మన పొరుగునే మత పునాదులు వేసుకున్న పాకిస్తాన్, నేపాల్ వంటి దేశాల దుస్థితి మనకు తెలియంది కాదు. అదే మార్గాన్ని అనుసరించడం ఎంత వరకూ సమంజసమో కేంద్రమే తేల్చుకోవాలి. వ్యక్తుల ఇష్టాయిష్టాల కంటే రాజ్యాంగం గొప్పది. మతపరమైన అంశాల కంటే ప్రజల బతుకులే కీలకం. మత స్వేచ్ఛలేని సమాజం దారుణం. దేశాన్ని మతాల వారీగా విభజించుకుంటుపోతే, చివరికి ఐకమత్యం లేని భూభాగమే మిగులుతుంది. అంతర్యుద్ధాలతో దేశం అట్టుడుకుతుంది. కొన్ని సీట్ల కోసమో... కొన్ని పదవుల కోసమో.. కొంతమంది వ్యక్తుల స్వార్థ ప్రయోజనాలను కాపాడడం కోసమో దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం హేయం. వ్యక్తిగత అభిప్రాయాలు, నమ్మకాలు ఎవరికైనా ఉండవచ్చు. కానీ, అత్యంత కీలకమైన, ప్రజలను ప్రభావితం చేయగల స్థానాలు లేదా హోదాల్లో ఉన్నవారు తమ నమ్మకాలను బహిర్గతం చేయడం అనర్థాలకు మూలం. అయోధ్యలో ప్రధాని మోదీ ఎగరేసిన కాషాయ జెండా సహజంగానే మైనారిటీ మతాలకు ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే, రామనాథ్ గోయెంకా లెక్చర్‌లో మెకాలే విద్యావిధానాన్ని విమర్శిస్తూ, పదేళ్లలో సంపూర్ణ మార్పును తీసుకొస్తామని ప్రధాని చేసిన ప్రకటన మైనారిటీలు, లౌకికవాదులు, సామాజిక కార్యకర్తలను అభద్రతా భావానికి గురి చేస్తున్నది. ఉత్తర్వులు జారీ చేసే పదవుల్లో ఉన్నవారు ఆచితూచి వ్యవహరించాలి. ఈ దారుణాలకు తెరదించాలి. దేశ భవిష్యత్తును, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు పనిచేయాలి. నాయకులు ఏ స్థాయి వారైనా, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తే, కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే. ఈ వాస్తవం మతవాదులకు ఎంత త్వరగా అర్థమైతే దేశానికి అంత మంచిది.

## ముస్లింలే కదా అని మౌనంగా ఉంటే

# మహిళలు, బడుగులకూ ముప్పు!



ఎం.కోటేశ్వరరావు

కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలో మాతా వైష్ణోదేవి పేరుతో కొత్తగా ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటయింది. నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) ప్రతిభ ఆధారంగా ఆ రాష్ట్రంలోని వారికి సీట్లు కేటాయిస్తారు. ఇటీవలనే జమ్మూ ప్రాంతంలో ప్రారంభమైన ఆ కాలేజీలో 2025–26 సంవత్సరానికి తొలి బ్యాచ్ సీట్ల కేటాయిం పు జరిగింది. యాభై సీట్లకు గాను 42మంది ముస్లిం సామాజిక తరగతికి చెందిన వారు సీట్లు పొందారు. దాని అనుబంధ ఆసుపత్రిలో వైద్యు లు కూడా ముస్లింలే ఎక్కువగా ఉన్నారట. ఇంకేముంది అక్కడి హిందూత్వ వాదులు గుండెలు బాదుకుంటూ సీట్ల కేటాయింపు విధానాన్ని తాము అంగీకరించటం లేదని, మార్చాల్సిందే అని ఆందోళన కు దిగారు. షరా మామూలుగా బిజెపి వారు కూడా వారితో చేరారు. వారి వాదన ఏమిటి? సీట్ల కేటాయింపు మత సమతూకం ప్రకారం లేదట. ఆ కాలేజీ నిర్వహణ మాత వైష్ణోదేవి ఆలయానికి చెందిన బోర్డు ది గనుక హిందూ భక్తులు ఇచ్చిన నిధులతో ఏర్పాటు చేసినందున మెజారిటీ సీట్లు, సిబ్బంది హిందువులతోనే నింపాలని రభస చేస్తున్నారు. మత ప్రాతిపదికన సీట్లు కేటాయించాలంటున్నారు.

చిత్రం ఏమిటంటే దేశంలోని ఇతర ప్రాంతా ల్లో వీరు మరో విధంగా రెచ్చగొడుతున్నారు. వెనుకబాటుతనం ఆధారంగా ముస్లింలను ఒబిసి, బిసి జాబితాలో చేర్చి విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్లను కల్పించాలంటే ఇదే హిందూత్వ శక్తులు బరాబర్ వ్యతిరేకిస్తూ మత ప్రాతికన రిజర్వేషన్లు ఉండకూడదని రచ్చ చేస్తున్నాయి. ఏ రోటి దగ్గర ఆ పాట పాడుతున్నారు. వీరికి రాజ్యాంగం, చట్టాలు, నిబంధనల పట్ల నిబద్దత లేదు, వారు చెప్పిందే అమలు జరగాలి. ఈ అడ్డగోలు వాదన ఒక్క మాత వైష్ణదేవి సంస్థకే, ముస్లింలకే పరిమితం అవుతుందా? దేశంలో పన్నులు చెల్లిస్తున్నవారిని మత, కుల ప్రాతిపదికన లెక్కించి అన్నీ ఆ ప్రకారమే చేయాలని కూడా రోడ్డెక్కరన్న గ్యారంటీ ఏముంది ?

ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీ మతాలకు చెందిన వారు నిర్వహించే సంస్థలలో ఆ మతాలకు చెందినవారికే పెద్ద పీట వేస్తార ని, అలాంటిది హిందువులు నిర్వహించే సంస్థలకు ఎందుకు వర్తించదని అమాయకత్వాన్ని నటిస్తున్నారు. మన రాజ్యాంగం మైనారిటీ సంస్థల నిర్వహణకు అలాంటి వెసులుబాటు కల్పించింది. వాటికీ నిబంధనలు ఉన్నాయి తప్ప అడ్డగోలుతనం కుదరదు. దేశంలో హిందువులు మైనారిటీలు కాదు. వైష్ణోదేవి ఆలయ బోర్డు తన విధానాలను మార్చుకొని మతానికి మాత్రమే పరిమితం కావాలని, హిందువులకు మాత్రమే సీట్లు, ఉద్యోగాలు ఇవ్వాలన్న డిమాండ్లను కూడా కొందరు ముందుకు తెచ్చారు. మరి కొందరైతే దేవాలయాలకు వెళ్లని వారిని ఆ కాలేజీలో పనిచేయనివ్వకూడదని కూడా డిమాండ్ చేశారు. వైద్యసేవలు అందించటానికి, దేవాలయాల సందర్శనకు అసలు సంబంధం ఏమిటి? ఈ ఉన్మాదం అంతటితో ఆగుతుందా? అడ్డబొట్లు, నిలువు బొట్ల వివాదాన్ని, చివరకు మనువాద చాతుర్వర్ణ వ్యవస్థను కూడా ముందుకు తీసుకువస్తుంది. మొగ్గగా ఉన్నపుడే మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు ఈ ప్రమాదకర ధోరణుల గురించి ఆలోచించాలి. ముస్లింలే కదా మనకెందుకులే అనుకుంటే చివరికి ఈ తరగతుల వరకు వచ్చినపు డు అయ్యో అనేవారు ఉండరు. ఎందుకంటే చరిత్రలో మనువాద బాధితులు వీరే. హిందూత్వ శక్తుల ఆరాధ్య దైవం హిట్లర్ జర్మనీలో చేసింది అదే. ముందుగా కమ్యూనిస్టులను అణచివేస్తే, యూదులను ఊచకోత కోస్తే జనం పట్టించుకోలేదు, చివరికి తమదాకా వచ్చిన తరువాత ఎవరూ మిగల్లేదు.

మన రాజ్యాంగం దేశం మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి మైనారిటీలను గుర్తించింది తప్ప రాష్ట్రాల్లో ఉన్న జనాభాను బట్టి కాదు. జమ్మూ కాశ్మీరులో మొత్తంగా చూసినపుడు మెజారిటీ ముస్లింలు, ఈశాన్య రాష్ట్రాలలో ఎక్కువ చోట్ల మెజారిటీ క్రైస్తవులు. అలాంటి చోట్ల ఇప్పుడు ఉనికిలో ఉన్న మన రాజ్యాంగం ప్రకారం హిందువులను మైనారిటీలుగా గుర్తించే అవకాశం లేదు. అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011 ప్రకారం దేశ జనాభాలో 14.2శాతం మంది ముస్లిం మతానికి చెందిన వారు ఉన్నారు. విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ వంటి హిందూత్వ సంస్థలు కాశ్మీరులో డిమాండ్ చేస్తున్నట్లు మతప్రాతిపదికను తీసుకుంటే దేశమంతటా విద్య, ఉద్యోగాల్లో ముస్లింలకు 14.2శాతం ఇవ్వాల్సి ఉంటుంది. అసలు ఇప్పుడు దేశంలో ఉన్న పరిస్థితి ఏమిటి? ఉన్నత విద్య గురించి 2020–21 సంవత్సరానికి సంబంధించి జరిపిన అఖిలభారత సర్వే(ఎఐఎస్‌హెచ్ఇ)ప్రకారం 4.326 కోట్ల మంది ఉన్నత విద్యలో చేరినట్లు నమోదు కాగా వారిలో ముస్లింలు కేవలం 4.87శాతమే(21,08,033) ఉన్నా రు. ఇది హిందూ వ్యతిరేకులో, కమ్యూనిస్టులో జరిపిన సర్వే కాదు. అంటే జనాభాకు అనుగుణంగా వారి శాతం ఉండాలంటే ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించాల్సి ఉంది.

మన రాజ్యాంగాన్ని రాసుకున్న సమయంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉన్న కారణంగానే మైనారిటీ విద్యాసంస్థలద్వారా వారి స్థాయిని పెంచేందుకు సాధారణ రిజర్వేషన్లకు భిన్నంగా వారికి ఎక్కువ అవకాశం కల్పించారు. అయితే వాటిని దుర్వినియోగం చేసి ఆ సంస్థలను కొంత మంది వ్యాపారంగా మార్చివేశారన్నది వేరే అంశం. ఈ సర్వే ప్రకారం కొన్ని వివరాలను చూద్దాం.

2011 జనాభా లెక్కల ప్రకారం జమ్మూకాశ్మీరు జనాభాలో ముస్లింలు 68.8శాతం, హిందువులు 28.8శాతం ఉన్నా రు. అన్ని రంగాలలో ఆ దామాషా ప్రతిబింబించాలి. కానీ సర్వే ప్రకారం అక్కడ నమోదైన విద్యార్థుల్లో 34.5శాతమే ముస్లింలు ఉన్నారు. మరి జమ్మూలోని హిందూత్వ వాదులు, దేశంలో వారిని సమర్ధించే వారు దీనికి ఏం చెబుతారు? లడఖ్ ప్రాంతంలో 25.8శాతం ముస్లింలు ఉన్నారు.

పైన పేర్కొన్న వివరాల ప్రకారం విద్యా సంస్థలలో చేరిన వారిలో ముస్లింలు రెండంకెలు దాటిన రాష్ట్రాలు జమ్మూకాశ్మీరు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం మాత్రమే. వీటిలో జనాభా రీత్యా ముస్లింలు మెజారిటీగా ఒక్క జమ్మూకాశ్మీరు, కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్ మాత్రమే ఉన్నాయి.

గణనీయ సంఖ్యలో ఉన్న వాటిలో 34 నుంచి 16.87శాతం వరకు ఉన్న రాష్ట్రాలు అసోం, పశ్చిమబెంగాల్, కేరళ, ఉత్తర ప్రదేశ్, బీహార్, మైనారిటీలుగా 14.53 నుంచి 5.86 శాతం మధ్య ఉన్న రాష్ట్రాలు ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్, గోవా, హర్యానా, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, తమిళనాడు ఉండగా మిగిలిన రాష్ట్రాలు 4.87 శాతం కంటే తక్కువగా ఉండి పెద్దగా లేనివిగా ఉన్నాయి.

ఈ లెక్కలను గమనించినపుడు ముస్లింలు ఉన్నత విద్యలో ఎంత వెనుకబడి ఉన్నదీ కనిపిస్తున్నది. ముస్లింలను సంతుష్టీకరించేందుకు కాంగ్రెస్ పాలనలో వారికి అంతా దోచిపెట్టారన్న ప్రచారాన్ని చూసినపుడు అదంతా తప్పుడు ప్రచారం తప్ప వాస్తవం కాదని తేలుతున్నది. ఓట్లకోసం మెజారిటీ ఉన్మాదాన్ని రెచ్చగొట్టే ఎత్తుగడలో ఇది భాగం తప్ప వేరు కాదు.

జమ్మూలో ఒక మెడికల్ కాలేజీలో అత్యధికులు ముస్లిం విద్యార్థులు ఉన్నందుకే అదీ ప్రతిభ ఆధారంగా పొందినందుకే అంతగా యాగీచేస్తున్న పెద్దలు దేశమంతటా నెలకొన్న పరిస్థితి గురించి ఏమంటారు? సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కేవలం మాటలకేనా? పోనీ హిందువులను వీరు ఉద్దరించారా? ఏం చేశారో చెప్పమనండి !

రాష్ట్రాల వారీ ఉన్నత విద్యారంగంలో ముస్లింల శాతం దిగువ విధంగా ఉంది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న జనాభాకు అనుగుణంగా ఎక్కడా ప్రాతినిధ్యం లేదు. బ్రాకెట్లలోని అంకెలు 2011 జనాభా లెక్కల ప్రకారం ముస్లింల శాతాలు. (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2014లో విడిపోయిన కారణంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రస్తుత ముస్లిం జనాభా శాతం అంచనాలుగా గమనించాలి)

| | | | |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ ........... | 2.92(9.56) | మహారాష్ట్ర ...... | 3.38(11.54) |
| అరుణాచల్ ప్రదేశ్ ...... | 0.16(1.95) | మణిపూర్............ | 1.5(8.40) |
| అసోం ............ | 12.5(34.22) | మేఘాలయ............ | 2.2(4.40) |
| బీహార్ ............ | 6.58(16.87) | మిజోరామ్ ............ | 0.28(1.35) |
| చండీఘడ్ ............ | 0.62(1.95) | నాగాలాండ్ ............ | 0.49(2.47) |
| చత్తీస్‌ఘర్ ............ | 0.78(2.02) | ఒడిషా .................. | 0.79(2.17) |
| జమ్ముకాశ్మీర్ ...... | 34.50(68.31) | పుదుచ్చేరి ............ | 3.45(6.05) |
| ఢిల్లీ .................. | 2.47(12.86) | పంజాబ్ ............ | 2.32(1.93) |
| గోవా .................. | 4.72(8.33) | రాజస్థాన్ .................. | 1.73(9.07) |
| గుజరాత్ ............ | 2(9.67) | సిక్కిం .................. | 0.48(1.62) |
| హర్యానా............ | 0.99(7.03) | తమిళనాడు ............ | 3.50(5.86) |
| హిమాచల్ ప్రదేశ్ ...... | 0.41(2.18) | తెలంగాణా ............ | 7.60(12.56) |
| ఝార్ఖండ్............ | 4.34(14.53) | త్రిపుర .................. | 2.98(8.60) |
| కర్ణాటక............ | 6.05(2.18) | ఉత్తర ప్రదేశ్ ............ | 4.68(19.26) |
| కేరళ .................. | 14.36(26.56) | ఉత్తరాఖండ్ ............ | 2.96(13.95) |
| మధ్య ప్రదేశ్ ...... | 1.4 (6.57) | పశ్చిమబెంగాల్.......... | 12.33(27.01) |

# టీవి సీరియల్స్‌లో స్త్రీ పాత్రలు..ఆధునిక చిత్రీకరణలు

ప్రస్తుతకాలంలో ప్రసారం అవుతున్న అంతర్జాల, టీవీ మాధ్యమాల తెలుగు ప్రసార మవుతున్న సీరియళ్ళు, బాపు, ముళ్ళపూడి కార్టూన్ చిత్రాలలో సంక్రాంతి రథం ముగ్గుల్లా వీధివీధికీ సాగి పోతున్నాయి. ఎక్కడా శుభం కార్డు పడిన దాఖలాలు లేవు. కొన్ని పాత్రలైతే ఒక సీరియల్లోంచి మరో సీరియల్ లోకి దూకి, పాపం ఆ సీరియళ్ళలోని పాత్రల సమస్యలను పరిష్కరించి, హటాత్తుగా మాయమై పోతాయి. వెర్రి మొఖాలు వేసుకొని మనం చూస్తూంటాం. 'హమ్మయ్య' అనుకుని ఊపిరి పీల్చుకుంటాం. హృదయం నిండా ప్రేమను నింపుకున్న యువ ప్రేమ జంటలు లేచి పోతుంటారు. ఒకరి మీద ఒకరు నేరాలు మోపుకుంటూ మగ ఆడ కిరాయి రౌడీలను, ఆ రౌడీలకు డబ్బు లిచ్చి, సుపారిలిచ్చితోటి కోడలునో, లేకుంటే అత్త గారినో కార్లతో కిడ్నాప్ చేయించి, తాళాలు బొడ్లో దోపుకుని మామ గారికి తెలియకుండా అండర్ వరల్డ్ డాన్‌లతో ఫోన్లో నే సంభాషిస్తూ, అక్రమాలకు హత్యలకు పాల్పడేపాత్రలు దాదాపు అన్ని సీరియల్స్‌లోనూ దర్శనమిస్తాయి. అక్కడక్కడా మంచి స్ఫూర్తిని పొందే పాత్రలు లేకపోలేదు. అయితే, అవి చాల అరుదు. స్వయంకృషితో రాత్రింబవళ్ళ కష్టపడి చదువుకొని కలక్టరయి, కుటుంబ శ్రేయస్సే ప్రధానంగా పాటుబడే పాత్రలు, అలాగే ఆడపడుచులకు, మరుదులకూ కష్టసుఖాల్లో ఆలంబనగా వుంటూ వారిని ఎక్క దీసుకుని, ఎదగటానికి పాటుబడే పాత్రలు, తనుకన్న సంతానాన్ని సైతం త్యాగం చేసి, అపనిందలు మోసి ప్రేమను పంచిన పాత్రలు కొన్ని దర్శనమిస్తాయి. అయితే, అవి చాలావరకూ సమాజంలో దొరకటం కష్టం. ఇంకాస్త లోపలికి వెళితే, ఆడ విలన్లు, పాత సినిమాలలో విలన్లు, సిఎస్ఆర్, రాజనాల, ముక్కామల, అలానే గయ్యాళి అత్త సూర్యకాంతంలా, ఎత్తుకు పైఎత్తులు వేయడం, ఆసపత్రులలో పసిపిల్లలను మార్చడం లాంటి కథలు సీరియల్స్ రాసే వారికి కరతలామలకం! ఇక. కొన్ని జీడిపాకం సీరియల్స్‌లో, పాత్రలు ఆర్థికంగా ఉన్నా లేకున్నా పెద్ద 'బుగాటీ' రెనాల్ట్ కారుల్లో తిరగటం, తుపాకులు చూపించి మనుషులను లొంగదీసుకోవడం.. కాకుంటే బ్లాక్ మెయిల్ చేయడం, మొగుళ్ళచేత సినిమాల్లో చూపినట్లు 'అంతేగా,అంతేగా'అనిపించుకోవడం షరా మామూలు. మరింత లోతుగా పరిశీలిస్తే, తెలుగు వారు అత్యంత పవిత్రంగా చేసుకునే సత్య నారాయణ వ్రతంలాంటి కార్యక్రమాల్లో, అత్త గారిమీదో లేకుంటే తోడికోడలి మీద కోపంతో పూజ సామాగ్రుల్లో, లేదా ప్రసాదంలో విషం కలపటం లాంటి సంఘటనలు నిజంగా ప్రేక్షకులకు ఆలోచనలకు అందవు. ఒళ్ళు గగుర్పాటు చెంది చూసేవారికి హైబిపి రాకమానదు. ప్రేమించానని ప్రియుడి కోసం అమ్మమ్మలు, నాయనమ్మలతో కలసి వద్దన్న వాళ్ళని



యాక్సిడెంట్ జరిపించి, చంపడానికి ప్రయత్నం చేయడం, డాక్టర్లకు డబ్బులిచ్చి కుహనా రిపోర్టులు సృష్టించడం, డిఎన్ఎ ఫలితలు తారుమారు చేయటం లాంటివి బుల్లితెర సీరియళ్ళలో దైనందినం. ఆరు నెల్లు సవాసం చేస్తే 'వారు వీరవతారని సామెత' రోజుల కొద్దీ ఇలాంటి సంఘటనలు చూస్తూన్న జనం ఏమవుతారో, ఎలా రియక్టవుతారో, రాసే రచయితలకు పట్టదు. తీసే నిర్మాతలకు తీరికేవుండదు. 'వాళ్ళు చూస్తున్నారు మేం తీస్తున్నాం' అంటారు. చానళ్ళ రేటింగులు అమాంతం పెరగటానికి కసరత్తులు ఎన్నో. పూర్వం 'అత్తా ఒకింటి కోడలు' వంటి సినిమాలు వచ్చాయిగానీ, ఇంత పచ్చి బూతు లేదమ్మా' అంటారు అమ్మలక్కలు. ఒకరిమీద ఒకరు సవాళ్ళు విసరుకోవడం, అత్త గారినో లేకపోతే కోపంగాఉన్న పాత్రలను హింసించడం పరిపాటి. పూజారితో ప్లాన్‌చేసి, వ్యూహాత్మకంగా అత్తగారిని నాగులచవితి నాడు పుట్టలో పాలు పోయించటానికి అని చెప్పి తీసుకెళ్లడం... పాముల వాడి చేత ఓ పామును తెప్పించి అత్త గారిని కాటు వేయించడం కూడా సీరియల్స్‌లో కనిపిస్తున్న వింతలు. ఆస్తులు, వారసత్వ సంపదలను సొంతం చేసుకుందుకు, హత్యలు, రౌడీలతో కిడ్నాపులు, అన్నీ ఆడ విలన్ల పనులే. మరి 'ఉమన్స్ లిబరేషన్' వారేమంటా రో! బుల్లితెర సీరియళ్ళలో ఇలాంటి దృశ్యాలు చూస్తున్నప్పుడు, వారు సమాజానికి ఏమి సందేశం ఇస్తున్నారన్న సందేహం కలగకమానదు. ఈ లోపల ప్రకటనల్లో ప్రశ్నలు జవాబులు, వచ్చే ఎపిసోడ్‌లలో ఏం జరుగుతుందో చెప్పిన వారికి, 'పట్టుకుంటే పట్టుచీరలు'. చీరలు చూస్తే చాలు వళ్ళు మైమరచే ఆడవారికి సహజాతలై, వారి మెదళ్ళను మొద్దు బారిస్తున్నాయి కదా ఈ సీరియళ్లు! ముగింపులో పెండ్లయి వాడిపై మోజు, చదువుకొని మంచి మంచి వృత్తులు చేసుకుంటూ, డాక్టర్లుగా, నర్సులుగా, ఇంజనీర్లుగా చేస్తున్న సీరియల్ పాత్రలు కూడా వారివారి ఔచిత్యం కోల్పోయే వింత ప్రవర్తనలు సమాజానికి ఏమి సంకేతాలు ఇస్తున్నాయి? రచయితలు, మేధావులు, చూసే ప్రేక్షకులే ఆలోచించుకోవాలి. ఆడవారిని అమానుషంగా చిత్రీకరిస్తున్న తీరు ఎంత వరకు సమంజసమో మహిళలే ఆలోచించాలి. లిబరేషన్ సంస్థలు బతుకు బండిలో ప్రయాణం చేస్తూ, అక్రమ సంబంధాలను బహిరంగంగా చూపుతూ, 'ఓహో ఇలాగ కూడా చేయవచ్చు కాబోలు' అని అమాయక యువతను భ్రమింప చేస్తున్నాయి. ఇలాంటి సీరియల్స్ చూసి యువత పెడదారి పడితే తప్పెవరిది? ఒక ప్రక్కన డిజిటల్ మీడియా, మరోపక్క కృత్రిమ మేధస్సు (ఎఐ) మానవ మస్తిష్కాలను దెబ్బతీస్తున్నాయి. మనిషిని ఆలోచనాహీనులను చేస్తున్నాయి. సైబర్‌క్రైమ్స్ ప్రజలను లూటీ చేస్తోంది. ఎఐ మేధస్సు దుర్మార్గుల చేతుల్లోపడి, మహిళలను బహిరంగ మానభంగం చేస్తోంది. రకరకాల 'రీల్సు' యువతీయువకులు కాలాన్ని, శరీరాల్ని నిర్వీర్యం చేస్తోంది. అమ్మలు, అమ్మమ్మలు, ఆడవారు, స్త్రీలు, తల్లిదండ్రులు, ఇల్లాండ్రు అంతా ఆలోచించాలి.

**యువి రత్నం,** 9390411069.

## అన్ని వయస్సుల వారికీ అమృత పోషకాహారం పాలు

అందాల పాపను చూసి అముల్ బేబీ అని ముద్దుగా పిలవడం మనకు అలవాటు. అముల్ బ్రాండ్ అంటే తెలియని భారతీయులు ఉండరు. అంతటి మహత్తర అముల్ సృష్టికర్త వర్గీస్ కురియన్ను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. భారత శ్వేత విప్లవ పితామహుడు (ఫాదర్ ఆఫ్ వైట్ రెవొల్యూషన్) డా: వర్గీస్ కురియన్ జన్మదినం 26 నవంబర్ రోజున ప్రతి ఏట దేశవ్యాప్తంగా జాతీయ క్షీర దినోత్సవం లేదా నేషనల్ మిల్క్ డే పాటించుట ఆనవాయితీగా మారింది. పాలు, పాల ఉత్పత్తుల్లో పోషక విలువలు, నిత్యం పాలు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పాల ఉత్పత్తులను పెంచే మార్గాలు, పాడి పరిశ్రమల లాభసాటి నిర్వహణ, పాల ఉత్పత్తిదారులను కొనియాడడం, పాడి పరిశ్రమను వ్యవసా య అనుబంధ పరిశ్రమగా రైతులకు పరిచయం చేయడం లాంటి ప్రధాన అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా జాతీయ క్షీరదినం వేదికలను వినియోగిస్తారు.

**'అముల్ డైరీ' సృష్టికర్త డా: వర్గీస్ కురియన్:** భారత్‌లో శ్వేత విప్లవానికి నాంది పలికిన డా: వర్గీస్ కురియన్ కృషితో నేడు పాల ఉత్పత్తుల్లో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలిచింది.

కోట్ల పేద రైతుల కుటుంబాల దృష్టిని పాడి పరిశ్రమ వైపుకు మరల్చి, వారి కుటుంబాల్లో/జీవితాల్లో వెలుగులు నింపి, పా ల ఉత్పత్తులను ప్రజలకు చేరువచేసి, భారతీయుల ఆరోగ్యాలను కాపాడిన మహోన్నతుడిగా కురియన్ సేవలను కొనియాడాల్సిందే. కురియన్ దూరదృష్టి, దార్శనికత ఫలితంగా నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఏర్పడడం, దాని వ్యవస్థాపక చైర్మన్‌గానే కాకుండా గుజరాత్‌లో కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(అముల్ డైరీ) స్థాపన, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ స్థాపన, అలహాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విసిగా పని చేయడం లాంటి అమూల్య సేవలతో తన జీవితాన్ని ఆసాంతం దేశాభివృద్ధికి అంకితం చేశారు.

కురియన్ కృషితో ప్రపంచంలోనే అతి పెద్ద ఆపరేషన్ ఫ్లడ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కురియన్ కృషిని గుర్తించిన పౌర సమాజం ఆయనకు పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్, రామన్‌మెగసెసె, కృషి రత్న, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ లాంటి పురస్కారాలను అందజేశాయి.

# అభద్రతా భావంలో ఆర్టీసి సిబ్బంది



ఎస్.బాబు
టిజిఎస్ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు
9951801191

తెలంగాణ ఆర్టీసిలో డ్రైవర్ కండక్టర్ల పరిస్థితి దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారింది. ఇంట్లో నుండి వారు డ్యూటీకి వెళుతున్నప్పుడు భార్యాబిడ్డలు ఎదురుగా వచ్చి క్షేమంగా వెళ్ళిరండి, అతి వేగం ప్రమాదకరం అంటూ జాగ్రత్త లు చెప్పి పంపిస్తారు. పిల్లలైతే మేమందరం నీకోసం ఎదురు చూస్తూ ఉంటాం అంటూ హగ్ ఇచ్చి పంపిస్తారు. ఇది ప్రతిరోజూ జరిగేదే. క్రూ కూడా విధి నిర్వహణలో తప్పులకు అవకాశం ఇవ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అయినా సరే కొన్ని ఊహించని సంఘటనల లో వారు ఇరుక్కుని ఇబ్బందుల పాలవుతున్నారు. డ్రైవర్ తన బస్సు తీసుకుని డ్యూటీ చేస్తున్నప్పుడు వెనకనుండి వచ్చే వాహనదారులు సైడ్ ఇవ్వాలంటూ హారన్‌లు కొడుతూ డ్రైవర్ యొక్క మానసిక స్థితిని భంగపరుస్తూ ఉంటారు. ఆ సమయంలో డ్రైవర్ ఏమాత్రం ఏమరుపాటుకు గురైనా యాక్సిడెంట్ తప్పదు. ఇది తను కావాలని చేసేది కాదు. చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావం వల్ల ఆ దుస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఆర్టీసిలో డ్రైవర్, కండక్టర్లు చేస్తున్న ఉద్యోగం అసిధారావ్రతం అంటే అతిశయోక్తి కాదు.

మహాభారత కాలంలో కురుక్షేత్ర సంగ్రామం జరుగుతున్నప్పుడు ద్రోణాచార్యుడు పద్మవ్యూహ రచన చేశాడు. ఆ వ్యూహాన్ని ఛేదించలేక అభిమన్యుడు కాలగర్భంలో కలిసిపోతాడు. అటువంటి పద్మవ్యూహం ప్రతిరోజూ రోడ్లపై ఆర్టీసి సిబ్బంది ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ పద్మ వ్యూహంలో చిక్కుకుని అభిమన్యునిలా మరణించకుండా డ్రైవర్లు అర్జునునిలా విజేతలై గమ్యం చేరుతున్నారు. ప్రయాణీకులను గమ్యం చేర్చే పనిలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. కార్పొరేషన్ ఇచ్చినటువంటి షెడ్యూల్ టైమ్‌లో బస్సును గమ్యస్థానం చేర్చలేకపోతారు. దీనికి కారణం పెరిగిన ట్రాఫిక్, ట్రాఫిక్ సిగ్నల్స్. కార్పొరేషన్ షెడ్యూల్‌లో ఇచ్చిన టైమ్ కంటే ఒకటి మించి రెండు గంటలు అదనంగా ట్రాఫిక్‌లోనే జరిగిపోతూ ఉంటాయి. ఇన్ని టెన్షన్లు పెట్టుకుని విధి నిర్వహణ చేస్తున్నప్పుడు మిగిలిన రోడ్ యూజర్స్ అజాగ్రత్త వల్ల కూడా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఒకసారి డ్రైవర్ ఫాటల్ యాక్సిడెంట్‌లో ఇరుక్కుంటే అతడి కుటుంబ పరిస్థితి అగమ్య గోచరం. ఆ డ్రైవర్ నే రిమూవల్ ఫ్రం సర్వీస్ చేస్తున్నారు. ఉరిశిక్ష పడ్డ ఖైదీని చివరి కోరిక ఏమిటి అని అడుగుతారు. కాని ఆర్టీసిలో డ్రైవర్ ఫాటల్ ఆక్సిడెంట్ చేశాడంటే ఉరిశిక్షే. గజేంద్ర మోక్షంలో గజేంద్రుణ్ణి రక్షించటానికి విష్ణుమూర్తి ఉన్నట్లుగా, ఇక్కడ ఆర్టీసి డ్రైవర్ కండక్టర్లను రక్షించటానికి ఏ రాజేంద్రుడూ లేడు. ఫాటల్ యాక్సిడెంట్ అనగానే కార్పొరేషన్‌లో ఉన్న అధికారులు రిమూవల్ ఫ్రం సర్వీస్ చేయాల్సిందే అనే ఒక నిబంధన పెట్టుకున్నారు. కాని అది సమంజసం కాదు.

ఒక డ్రైవర్ లేదా కండక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని అనుకున్నప్పుడు అతని గత రికార్డు కూడా చూడాల్సిన అవసరం ఉందని సర్క్యులర్లు చెబుతున్నాయి. కాని అధికారులు ఈ సర్క్యులర్ల సూచనలను ఉల్లఘించి ఉద్యోగులను రిమూవల్ ఫ్రం సర్వీస్ చేస్తున్నారు. ఇది చాలా అమానవీయ చర్య. కండక్టర్లు కూడా ప్రయాణీకులు చేసిన తప్పిదాలకు ఉద్యోగం పోగొట్టుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎంక్వైరీ అధికారి కానీ, శిక్షించే అధికారి కానీ ఎవ్వరూ కూడా ఈ తప్పిదం ఎలా జరిగింది? అనేది విశ్లేషించకుండా జరిగినదాన్ని తప్పిదంగానే వాళ్ళు రుజువు చేస్తారు. ఎంక్వైరీ అధికారి ఇచ్చే రిపోర్టులో కేస్ ప్రూవ్డ్ బియాండ్ రీజనబుల్ డౌట్ అని ఇస్తారు. కానీ దీనిలో ఆ బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఆ కేసులో ఉన్న డ్రైవర్ కండక్టర్లకు ఇవ్వకుండానే రిమూవల్ చేయటం ప్రిన్సిపుల్స్ ఆఫ్ నేచురల్ జస్టిస్‌కి వ్యతిరేకమని నా భావన. ఛార్జి మెమో ఇస్తున్న సందర్భంలో క్యాష్ & టికెట్ అక్రమాలలో చెకింగ్ అధికారి కండక్టర్‌ను బెదిరించి, భయపెట్టి కేసు చెకింగ్ వారికి అనుకూలంగా వచ్చే విధంగా స్పాట్ ఎక్స్‌ప్లనేషన్ రాయిస్తున్నారని కండక్టర్లు చెప్తున్నారు. అప్పటికే గువ్వలా వణికిపోతున్న కండక్టర్ వారు చెప్పినట్లుగానే చేసి కేసులో నిండా ఇరుక్కుంటున్నాడు. వారు చెప్పినట్లు వ్రాయకపోతే ఇన్ సబార్డినేషన్ అనే మరో కేసు బనాయిస్తున్నారు. కొన్ని సందర్భాలలో ప్యాసింజర్ టికెట్ పోగొట్టుకుని మరీ కండక్టరే టికెట్ ఇవ్వలేదని నేరారోపణ చేస్తుంటాడు. చెకింగ్ అధికారులు కూడా వాస్తవాలు ఆలోచించకుండా ప్రయాణీకులు చెప్పిందే ధ్రువపరచి కండక్టర్లమీద కేసులు నమోదు చేస్తున్నారు.

ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్ తప్పిదం లేకపోయినా, డ్రైవర్ దే తప్పంటూ నివేదికలు తయారు చేస్తారు. జరిగిన ప్రమాదంలో డ్రైవర్ తప్పిదం లేదు అని అన్న కేసులు బహుశా లేవేమో. ప్రతి తప్పిదానికి డ్రైవర్ నే బాధ్యుణ్ణి చేస్తూ క్రమశిక్షణా చర్యలకు గురి చేయటం అధికారులకు ఆనవాయితీగా మారింది.

బస్సుకు డ్యామేజీలు ఏవైనా జరిగితే దాని టోటల్ కాస్ట్ ఆఫ్ డ్యామేజి ఎస్టిమేట్ వేసి డ్రైవర్ శాలరీ నుంచి రికవరీ చేయటం సమంజసం కాదు. కాస్ట్ ఆఫ్ డామేజీ ఎంత ఉన్నా కేవలం 1000 రూపాయలు మాత్రమే డ్రైవర్ జీతంలో నుండి రికవరీ చేసి మిగిలినది డిపో మేనేజర్, పై అధికారుల వద్ద రైట్ ఆఫ్ చేయించాలి. కాని వాస్తవంగా ఇది జరగటం లేదు. రైట్ ఆఫ్ దాకా వెళ్ళకుండా టోటల్ కాస్ట్ ఆఫ్ డ్యామేజీ డ్రైవర్ జీతంలోంచి రికవరీ చేయటం సర్క్యులర్ సూచనలను ఉల్లంఘించటమే అవుతుంది. ఇలా సర్క్యులర్ సూచనలను ఉల్లంఘిస్తూ రైట్ ఆఫ్ చేయకుండా 1,00,000 రూపాయలు కూడా డ్రైవర్ జీతం నుండి రికవరీ చేస్తున్నారు. టైర్ డ్యామేజీకి వచ్చేసరికి కొత్త టైర్ డ్యామేజీ అయితే కేవలం 500 రూపాయలు రికవరీ చేస్తే సరిపోతుందని సర్క్యులర్ సూచనలు ఉన్నాయి. కాని డిపో అధికారులు ఆ టోటల్ టైర్ కాస్ట్ ఉద్యోగి నుండి రికవరీ చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు, మానసిక వేదనలతో డ్యూటీ నిర్వహిస్తున్న డ్రైవర్ కండక్టర్లకు బయటినుండి ఎదురయ్యే సంఘటనలు తీవ్ర మనస్తాపాన్ని కలిగిస్తుంటాయి.

ఇవన్నీ ఒకెత్తైతే, డ్యూటీ చేయటానికి వచ్చిన రెగ్యులర్ డ్రైవర్ కండక్టర్ల డ్యూటీలు డీవియేట్ చేసి కాంట్రాక్ట్ బేసిస్‌లో రిక్రూట్ అయిన డ్రైవర్ కండక్టర్లకు డ్యూటీ ఇచ్చి రెగ్యులర్ ఉద్యోగులను గంటల తరబడి యాజమాన్యం స్పేర్ లో ఉంచుతోంది. స్పేర్‌లో ఉన్న సిబ్బంది డ్యూటీలో ఉన్నట్లే. కానీ వారికి మస్టర్ ఇవ్వకుండా లీవులు వేసి పంపుతున్నారు. ఇది చాలా అన్యాయం. ఇదేమిటని వారు ప్రశ్నిస్తే, క్రూ పై ఇన్ సబార్డినేషన్ కేసులు క్రింది స్థాయి సూపర్ వైజర్లు వ్రాస్తున్నారు. ఇలా డ్రైవర్ కండక్టర్ల లీవులన్నీ ఆర్టీసి అధికారులు వృథా చేస్తూ వారిని నష్టపరుస్తున్నారు. ఎంటి. డబ్ల్యు.యాక్ట్ ప్రకారం డబల్ డ్యూటీ చేస్తే డబల్ వేజెస్ ఇవ్వాలి. కాని ఇక్కడ యాజమాన్యం ఆ చట్టాన్ని ఉల్లంఘిస్తూ డ్రైవర్ కి 1,000 రూపాయలు, కండక్టర్‌కి 700 రూపాయలు మాత్రమే ఇస్తోంది. మోటార్ వాహనాల చట్టం ప్రకారం డ్రైవర్, కండక్టర్లు 8 గంటల డ్యూటీ చేయాలి. ఇది శాస్త్రీయ పద్ధతి. కాని మేనేజిమెంట్ అశాస్త్రీయ పద్ధతుల్లో 16 గంటల డ్యూటీ చేయిస్తున్నారు. అందువల్ల క్రూ జీవితకాలం తగ్గిపోయి తొందరగా మరణిస్తున్నారు. ఒక్కొక్క డ్రైవర్ చేత 650 కిలోమీటర్లు, 450 కిలోమీటర్లు డ్యూటీ చేయిస్తూ వారి నడ్డి విరుస్తోంది యాజమాన్యం. ఈ విషయాలన్నీ లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళినా యూనియన్లది అరణ్య రోదనే అవుతోంది.

సిటీ సర్వీసులో క్రూ డ్యూటీ చేయాల్సిన కిలోమీటర్లు 125. జిల్లా ఆర్డినరీ సర్వీసుల్లో 150 కిలోమీటర్లు ఆపరేట్ చేయాలి. సూపర్ లగ్జరీ లాంగ్ డిస్టెన్స్ సర్వీసుల్లో 300 కిలోమీటర్లు ఆపరేట్ చేయాలని ఆపరేషన్ మాన్యువల్ చెప్తున్నా రూల్స్‌ను పక్కన పెట్టి కిలోమీటర్లు విపరీతంగా పెంచుతూ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికారులు ఈ విషయాలన్నింటినీ గమనంలోకి తీసుకుని వారిపై చర్యలు తీసుకునేటప్పుడు పూర్వాపరాలు క్షుణ్ణంగా పరిశీలించటం వల్ల వారికి న్యాయం జరుగుతుంది.

## ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌కు నారికేళ పూజా కార్యక్రమానికి ఆహ్వానం

**ప్రజావాణి / సంగారెడ్డి :** సంగారెడ్డిలోని ఓడిఎఫ్ కాలనీలో సాహితి రాము గురుస్వామి గృహంవద్ద 18వ మహా పడి పూజ ,నారికేళ పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రబాకర్‌కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాహిత రాము గురు స్వామి మాట్లాడుతూ ఆదివారం నాడు 18వ నారికేళ పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు అహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని ఆదివారం నాడు అత్యంత భారీ ఎత్తుగా మహాపడి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురుస్వాములు,శ్రీశైలం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథ్, రావు, సత్య నారాయణ ,శివరాజు పాటిల్, చింత గోపాల్, చింత సాయినాథ్, బరాడి శివ ,జయరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈజీఎస్ నిధులతో ఎంఆర్‌సీ ఆఫీస్ రోడ్డుకు 10 లక్షలు, ఉప్లూర్ రోడ్డు నుండి గౌడ సంఘం రోడ్డుకు 10 లక్షలు, మినీ స్టేడియం రోడ్డుకు 5 లక్షలు, స్మశానం రోడ్డుకు 5 లక్షలు గొల్లపేట కాలనీలో 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు ఎఎంసి వైస్‌చైర్మన్ సుంకెట బుచ్చన్న, మండల పార్టీ అధ్యక్షులు సుంకెట రవి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసి సిఎం రేవంత్‌రెడ్డి, ముత్యాల సునీల్‌రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, శేఖర్, నాగరాజు, గంగాధర్, దీపక్, నరేష్, గంగాధర్, చంద్రకాంత్ రెడ్డి, చిన్నగంగారాం, అజహర్, శేఖర్, ఆజ్మత్‌పాషా పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్ చేతుల మీదుగా మంగళవారం మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణీ నిర్ణయం శుభ పరిణామమని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులకు ప్రతి ఒక్కరికి చీరలు అందేలా చూడాలని అధికారులకు ఆదేవించారు.ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా బాధ్యతాయుతంగా మహిళలకు చీరలు పంపిణీ చేయాలి తప్ప కార్యాలయాల చుట్టూ తిప్పుకోవోద్దని హెచ్చరించారు.అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చాలని పేర్కొన్నారు.కాలం వెళ్లదీసుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూతూ మంత్రంగా అమలు చేయొద్దని లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురికావడం తప్పదని వెల్లడించారు.చీరల పంపినీ కార్యక్రమానికి వచ్చిన మహిళలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవకూమర్,ఐకెపి ఎపీఎం గురుచరణ్,నాయకులు ధర్మపూరి సుదర్శన్,నర్సాగౌడ్,సాంవ్లి రమేష్,మండల అధ్యక్షుడు కోరి పోతన్న,దేవోజీ భూమేష్,తాటివార్ రమేష్,జీవన్,ధర్మపురి శ్రీనివాస్,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి వంశీకృష్ణకు అధికారులు క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్/ నస్పూర్ :** ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమ ఆహ్వాన పత్రికల్లో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ పేరు ముద్రించకపోవడంపై దళిత నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిని అవమానించిన అధికారులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మంగళవార శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో జరిగిన కార్యక్రమ ఆహ్వాన పత్రికల్లో మంత్రులు, ఎంఎల్‌ఎలు, బిజెపి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌సిల పేర్లు ఉన్నప్పటికీ ఎంపి పేరు తొలగించడం దారుణమన్నారు. లక్షన్నర మెజార్టీతో గెలిచిన దళిత నాయకుడిపై అధికారులు కావాలనే వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. గతంలో కాళేశ్వరం ఫ్లెక్సీల్లో ఫొటో లేకపోవడం, ఈఎస్‌ఐ ఆసుపత్రి పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడం వంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సుద్దమల హరికృష్ణ, తాజ్ బాబ, తోకల సురేష్, చిట్టి బాద్షా, అంజద్ ఖాన్, నల్ల రవి, తిరుపతి పాల్గొన్నారు.




## విజ్ఞాన శాస్త్రం నిరంతర ప్రక్రియ

### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** విజ్ఞాన శాస్త్రం అనేది ఒక నిరంతర ప్రక్రియని, దానిని ఒక రోజుతో పూర్తిగా తెలుసుకోలేమని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్ స్పైర్ మనాక్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సివి రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో అపజయం వస్తుందని, దాని నుంచి పాఠాలు నేర్చుకుని విజయం వైపు నడవాలన్నారు. చరిత్రలో శాస్త్రవేత్తలు ఎవరూ ఒకేసారి విజయం సాధించలేదని, న్యూటన్, ఐన్ స్టీన్ వంటి వారు అనేక ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. బస్సు ద్వారా ఏర్పాటు చేసిన సైన్స్ లాబరేటరీని సందర్శించి కొత్త విషయాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డిఇఓ దీపక్ తివారి, కో కన్వీనర్ దేవాజి, సమన్వయకర్త మధుకర్, సభ్యులు శ్రీదేవి, రాందాస్, ప్రభాకర్, ఆర్గనైజింగ్ సభ్యులు హనుమంతు, సుభాష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే తోటకు పార్టీ శ్రేణులు స్వాగతం

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** లండన్ పర్యటన ముగించుకుని మంగళవారం హైదరాబాద్ చేరుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో జుక్కల్ నియోజకవర్గ నాయకులు ఘన స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షునిగా ఎంపికైన ఏలే మల్లికార్జున్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, నాయకులు, కార్యకర్తలను అందరిని కలుపుకుని వెళ్తూ సమిష్టిగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ సత్తా ఛాటేలా పనిచేయాలని కోరారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయివాలీబాల్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/బాల్కొండ :** ఆదర్శ పాఠశాల బాల్కొండలో చదువుతున్న జి.హర్షిత్ 9వ తరగతి విద్యార్థి అండర్ 14 రాష్ట్రస్థాయివాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ముత్తెన్న పెద్దపల్లిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్ ఉపాధ్యాయ బృందం గణేష్, సుకుమార్, విజయలక్ష్మి , శ్రావణి,శ్రీనివాస్, శ్రీకాంత్, రవి అభినందిరారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి బైంసాలోని గౌరీ శంకర్ ఫంక్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపి గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం నిలబెట్టాలన్న ఉద్దేశంతో 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరుతో ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలుపరుస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సహకారం అవుతుందని అన్నారు. మున్ముందు లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యవంతంగా జరగాలి :**
**ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్,**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నాణ్యవంతంగా చేపట్టాలని ఎంపి గోడం నగేష్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దళారుల పాత్ర ఏమాత్రం ఉండకూడదని చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించాలని వివరించారు. అర్హులైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని ఎంపి తెలిపారు.

**జిల్లా మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయి**
**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలో దాదాపు 8వేల మంది మహిళా సంఘాల సభ్యురాళ్లకు రుణాలు అందించామని తెలిపారు. జిల్లాకు చెందిన గణపతి సమాఖ్యకు జాతీయస్థాయిలో ఉత్తమ మహిళా సంఘ అవార్డు లభించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**మహిళల అభివృద్ధి ప్రజాప్రభుత్వం ప్రధాన లక్ష్యం :ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మహిళలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచాలన్న ఉద్దేశంతో మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరు మీద ఇందిరా మహిళా శక్తి చీరలను పంచుతున్నామని అన్నారు.

**కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం :ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**
కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఉన్నతి సహకారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలందరూ ప్రభుత్వాలు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్డిఒ విజయలక్ష్మి , జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామని, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## వడ్డీ లేని రుణాలతో మహిళలు ముందంజ

### మహిళా ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** వడ్డీ లేని రుణాలతో మహిళలకు ఒక ధైర్యము ,నమ్మకము, ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందుకెళ్తారని, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం పొడ్చన్‌పల్లి రైతు వేదికలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులుమైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు ,ఇందిరా మహిళ శక్తి చీరలు,తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. మహిళలు ఒకేపనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కల్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, వడ్డీ లేని రుణాల రాయితీ కింద 30 కోట్ల 50 లక్షలు చెక్కును అందించడం జరిగింది అన్నారు. ప్రత్యేకంగా 11 వేల మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు 8.89 కోట్లు వడ్డీరాయితీ అందించామన్నారు. మహాలక్ష్మి పథకం కింద 04 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా 100 కోట్ల రూపాయలు మహిళలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, మల్లప్ప, శ్రీకాంత్ అప్ప, సంతోష్ రెడ్డి, పంతులు భూమయ్య, విఠల్, ఆకుల శ్రీనివాస్, గౌస్, సూఫీ, తదితరులు పాల్గొన్నారు.




## మహిళా ఆర్థికాభివృద్ధితోనే సమాజ ప్రగతి

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం లక్షెట్టిపేట ఎంపిడిఒ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా కోళ్ల పెంపకం, డెయిరీ ఫామ్, క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మందమర్రిలో పెట్రోల్ బంక్, దండేపల్లిలో మహిళల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించామని చెప్పారు. అనంతరం నియోజకవర్గంలోని 1618 సంఘాలకు కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మత్స్యశాఖ అధికారి అవినాష్, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

### కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి మంగళవారం డిఎల్‌పిఒలు, ఎంపిడిఒలు, ఎంపిఒలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకోవాలని సూచించారు. నియమనిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావు లేకుండా నిబంధలను తు.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్‌లు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలుంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి పకడ్బంధీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులున్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించటం జరిగిందన్నారు. బ్యాలట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యా కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నిచర్, విద్యుత్ లైటింగ్ వంటి వసతులుండేలా చూసుకోవాలన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమీసన్ నియమ, నిబంధనలకనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై నియమావళి ఉల్లంఘటనలపై వచ్చే ఫిర్యాదులను గడువులోపు పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జడ్పీ సీఈఓ సాయగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, నోడల్ అధికారులు, డీఎల్‌పీఓలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించటానికి ముందు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, బోధన్ ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శింఆచరు. గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపీడీఓ కిషోర్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ ఐఎఎస్ పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని తక్కురీ వాడలో నిర్వహించిన బాల్కొండ నియోజకవర్గ స్థాయి మహిళా సంఘాల వడ్డీ లేని రుణాల రాయితీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రసంగించారు. నిజామాబాద్ జిల్లాలోని మహిళలు ప్రభుత్వ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారని, అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో మహిళా సంఘ ప్రతినిధులు ముందుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం తాగునీటి వసతి విద్యుత్ సౌకర్యం వంటి ఎన్నో పనులను నిర్ణీత వ్యవధిలో వేగంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పటు చేసిందని, వీటిని కూడా మహిళలు చక్కగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు మహిళలకు నామమాత్రపు రుణాలు అందేవని, ప్రస్తుతం ఒక్కో సంఘానికి రూ.20లక్షలకు పైగా రుణాలు అందుతున్నాయని, ఈ రుణాలను వినియోగించుకొని మహిళలు చిరు వ్యాపారాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని అన్నారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాలకు 6.33కోట్ల రూపాయాల విలువైన వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని సంబంధిత రాయితీ పంపిణీ కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనిర రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ మహిళా సంఘాలకు రాష్ట్ర వ్యాప్తంగా 34కోట్ల వడ్డీ రాయితీ మంజూరు చేయడం జరిగిందని, అంతే గాకుండా ఇందిరమ్మ పేరుతో నాణ్యమైన చీరలను సైతం అందించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాల ప్రతినిధులకు 6.33కోట్ల రూపాయాల విలువైన వడ్డీ రాయితీ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సుంకేట బుచ్చన్న, మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల, డిఆర్డిఏ డిపిఎం రాజేశ్వర్, డైరెక్టర్లు ప్రతినిధులు మహిపాల్, రాములు, రంజిత్, నియోజకవర్గ పరిధిలోని ఐకెపి ఏపిఎం లు మాణిక్యం, కుంట గంగాధర్, శ్యామ్, కిరణ్, ప్రమీల, గంగారాం, గంగరాజు హిమబాల, సీసీలు, తడకల శ్రీనివాస్, కుంట శ్రీనివాస్, మహేందర్, గాజుల శ్రీనివాస్, సంతోష్, గంగాధర్ గంగలలిత, ప్రసాద్, మహిళా సమఖ్య సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫొటోలు: 25మోర్తాడ్01: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

25మోర్తాడ్02: మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కును అందచేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

## పిసిసి చీఫ్ ముందే ఇరువర్గాల కుమ్ములాట



**ప్రజాపక్షం/శివ్వంపేట :** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ సమక్షంలోనే శివ్వంపేట కాంగ్రెస్ పార్టీలో వర్గ విబేదాలు భగ్గుమన్నాయి. ఎన్నో రోజులుగా పార్టీలో రగులుతున్న పార్టీ అంతర్గత విభేదాలు రాష్ట్ర అధ్యక్షుని రాకతో ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. మంగళవారం శివ్వంపేట శ్రీబగలాముఖి శక్తిపీఠంలో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంలో ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి.

**కొడకంచి వర్గం.. నవీన్ వర్గాల తోపులాట...**
పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ నర్సాపూర్ నుంచి శివ్వంపేటకు చేరుకోగా ఘన స్వాగతం పలికేందుకు కొడకంచి వర్గం ఏర్పాటు చేసుకోగా ప్రధాన రోడ్డు మీద పిసిసి చీఫ్ కాన్వాయ్ ఆపలేదు. కాన్వాయిలో ఆవుల రాజిరెడ్డి ఉండం వల్లనే పిసిసి చీఫ్ కాన్వాయ్‌ను ఆపకుండా మమ్మల్ని నిరాశకు గురిచేశారని ఆగ్రహించిన కొడకంచి వర్గం.. నవీన్‌గుప్తా వర్గం వద్ద కూడా పిసిసి కాన్వాయ్‌ను ఆపొద్దని భీష్మించడంతో గొడవ మొదలైంది. నవీన్ ఇంటి వద్ద రోడ్డుపై మహేశ్‌కుమార్‌గౌడ్ కాన్వాయిను నవీన్ వర్గం ఆపడంతో ఒక్కసారిగా గొడవ మొదలైంది. మేము ఆపమంటే ఆపలేరు గానీ ఇక్కడెందుకు కాన్వాయ్ ఆపారని ఆగ్రహించిన కొడకంచి వర్గం అభ్యంతరం తెలుపడంతో గొడవ మొదలైంది. ఇరువర్గాల నాయకులు ఒకరినొకరు తోపులాడుకుంటు కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఇరువర్గాల ఘర్షణ మద్య పోలీసులు పిసిసి చీఫ్ కాన్వాయ్‌ను నాయకులు, పోలీసులు ముందుకు సాగించారు. నాయకుల తోపులాటల మద్య సాగిన పిసిసి చీఫ్ కాన్వాయ్ అమ్మవారి శక్తిపీఠం వరకు సాగింది. శివ్వంపేట పర్యటనకు విచ్చేసిన పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్కరించారు.

**అమ్మవారి దర్శనం పూర్వజన్మ సుకృతం**
**-పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**
అమ్మవారి దర్శనం పూర్వజన్మ సుకృతమని పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలు అన్నారు. శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తి పీఠంలో బగలాముఖీ అమ్మవారి యాగమండప ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలు బగలాముఖీ ట్రస్టు సహకారంతో అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఎటుచూసిన అమ్మవారి భక్తజన సందోహంతో శక్తిపీఠం పరిసరాలన్ని మార్మోగాయి. అమ్మవారి యాగమండపం ప్రారంభోత్సవ వేడుకలకు టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, డ్టార్ కట్ట అశోక్, సీని గాయకులు రామాచారీ, ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు : డిఆర్‌డిఒ కాళిందని

**ప్రజాపక్షం/ముత్తారం :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ (యువతి)కు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం అందించడం జరుగుతుందని, ఎవ రు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెద్దపల్లి డిఆర్‌డిఒ కాళిందని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో మహిళ సంఘాల సభ్యులు 1,15,000 మంది ఉన్నారని, వారితో పాటు మిగిలిన మహిళలకు కలిపి ఇప్పటివరకు లక్షా 36 వేల ఇందిరమ్మ చీరలు జిల్లాకు రావడం జరిగిందని, వాటిని ఇప్పటికే ఐకెపి సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇంకా ఎవరికైనా ఇందిరమ్మ చీరలు తక్కువ పడితే తెప్పించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతికి ఇవ్వడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ వస్తే ఎలక్షన్ కోడ్ అనంతరం ఇవ్వడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

## అదనపు తరగతి గదులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ లు శంకుస్థాపన జరిపారు. సర్వశిక్షా అభియాన్ నిధులు రూ.48 లక్షలతో మూడు అదనపు తరగతి గదులను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి సీతాలక్ష్మి, ప్రత్యేకాధికారి అరుణ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.


## లేబర్ కోడ్‌ల రద్దుకు వినతి



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో ఐఎఫ్‌టియు ,యాని యన్ బ్రాంచ్ సెక్రెటరీ ఎమ్మార్స్. రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక సంఘాలను కలిసి కేంద్రం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్‌లను బేషరతుగా రద్దు చేయాలి. 29 కార్మిక చట్టాలను యదావిధిగా కొనసాగించాలి! కార్మిక సంఘాల పాత్ర లేని చట్టాల మార్పు, సవరణలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి మత తత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మంగళవారం ఓసిపి 1, ఓసిపి2, ఎవిలేం గనుల వద్ద వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి సిఐటియు బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి. సాంబయ్య ,అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని నారాయణపూర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. మంగళవారం గంగాధర రైతు వేదికలో మంగపేట గ్రామానికి చెందిన నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు సంబంధించిన పనులు ఆనాడు సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే 70 శాతం పనులు పూర్తయినట్లు గుర్తు చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ పార్టీ నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వారికి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని, రిజర్వాయర్‌లో తట్టెడు మట్టిని తీయలేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తాను నారాయణపూర్ గ్రామాన్ని సందర్శించిన సమయంలో నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీని మరిచిపోకుండా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.23.50 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ పరిధిలోని మంగపేట, నారాయణపూర్, చర్లపల్లి, ఇస్తారిపల్లి గ్రామాల్లో ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు.

## లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి

డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్



**ప్రజాపక్షం/రామగిరి :** నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను, నూతన ప్యానల్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వెజింగ్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారితో పాటు రామగుండం రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ, రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసరెడ్డి, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడి

300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**ప్రజాపక్షం/ముత్తారం :** గుడుంబా స్థావరంపై మంథని ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు చేసి గుడుంబా తయారీకి ఉపయోగించే సామగ్రిని (బెల్లం పానకం, బట్టీలు వంటివి) 300 లీటర్ల ఇప్ప పువ్వు,బెల్లం పానకం ధ్వంసం చేశారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ శివారులోని కోయ చెరువు దగ్గరలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు జరుగుతుందని ఎక్సైజ్ అధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం మంథని ఎక్సైజ్ సిఐ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై ఆకస్మికంగా దాడి చేశారు. తనిఖీల్లో రహస్యంగా గుడుంబా తయారి కోసం సిద్ధంగా ఉన్న 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ మాట్లాడుతూఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాల్లో తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా గుడుంబా తయారు చేసినా, అమ్మినా,చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేటలో 508 గ్రామపంచాయతీలు

27 నుంచి మొదటి విడతకు నామినేషన్ ప్రారంభం

పల్లెల్లో మొదలైన ఎన్నికల కోలాహలం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయటంతో జిల్లాలోని పల్లెల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. జిల్లాలో మొత్తం 508 గ్రామపంచాయతీలు, 4508 వార్డులకు ఎన్నికలను నిర్వహించనున్నారు. ఎన్నికల కోడ్ రావటంతో పల్లెల్లో ఎన్నికల సందడి నెలకొంది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన నాయకులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. 508 గ్రామపంచాయతీల్లో జనరల్‌కు 253, బిసి 136, ఎస్‌సిలకు 97, ఎస్‌టిలకు 22 సీట్లు కేటాయించారు. వీరిలో 232 స్థానాలు మహిళలకు కేటాయించారు. జిల్లాలో మొత్తం 6.55.958 ఓటర్లు ఉండగా వీరిలో 3.21766 పురుషులు, 3.34.186 మహిళలున్నారు. మొత్తం 4508 వార్డుల్లో జనరల్‌కు 2203, బిసిలకు 1287, ఎస్‌సిలకు 849, ఎస్‌టిలకు 169 స్థానాలు కేటాయించారు. జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత డిసెంబర్ 11, రెండవ విడత డిసెంబర్ 14, మూడవ విడత డిసెంబర్ 17 న నిర్వహించనున్నారు. మొదటి విడతకు 27 నుండి నామినేషన్లు స్వీకరించనున్నారు. 29న నామినేషన్లు దాఖలకు చివరి రోజన్నారు. 30న స్క్రూటింగ్, డిసెంబర్ 1 అప్పీల్, డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ, పోటీ అభ్యర్థులను ప్రకటించనున్నారు. డిసెంబర్ 11 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నారు. రెండవ విడతలో నవంబర్ 30 నుండి నామినేషన్ల స్వీకరణ, చివరి తేది డిసెంబర్ 2 సాయంత్రం 5గంటల వరకు స్వీకరించనున్నారు. డిసెంబర్ 3న నామినేషన్ స్క్రూటినీ, 4న అప్పీల్, 5న డిస్పోసల్ చేయనున్నారు. 6న ఉపసంహరణకు చివరితేదీ, బరిలోఉన్న అభ్యర్థుల ప్రకటన. 14న పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నారు. మూడవ విడతకు డిసెంబర్ 3 నుండి నామినేషన్ల స్వీకారం. 5తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 6న స్క్రూటినీ,7 అప్పీల్, 8న నామినేషన్ డిస్పోజల్, 9న నామినేషన్ల ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థుల ప్రకటన 17న ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్, అదేరోజు ఉప సర్పంచ్ నిర్వహించనున్నారు. మొదటి విడుతలో గజ్వేల్ డిసెంబర్ 11న, రెండవ విడుత సిద్దిపేట డివిజన్ డిసెంబర్ 14, హుస్నాబాద్ డివిజన్ 17 ఎన్నికలు నిర్వహించనున్నారు.

## నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి : ఎంఎ గౌస్




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో ఎఐటియుసి అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై హమాలీ కార్మికులు నల్ల జెండాలతో మోదీ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బలం ఉందని, ఇటీవల బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చామనే అహంకారంతో తన మందబలంతో కార్మికవర్గం దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించి నవంబర్ 21 నుండి అమలు కోసం నోటిఫికేషన్ జారి చేసి దేశంలో ఉన్న కోట్ల మంది సంఘటిత, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు బిజెపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీమియ, బండారి రవి, గాలి పెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పండుగ.. పండుగ సంక్షేమ పథకాలు ఇస్తే.. రేవంత్‌రెడ్డి ఓట్ల.. ఓట్లకు పంపిణీ

మాజీ మంత్రి హరీశ్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కెసిఆర్ పండుగ, పండుగకి సంక్షేమ పథకాలు ఇస్తే.. రేవంత్‌రెడ్డి ఓట్ల.. ఓట్లకు సంక్షేమ పథకాల ఇస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రైతుబంధు ఓట్లకు.. చీరల పంపిణీకి ఓట్లకే,వడ్డిలేని రుణాలు ఓట్లకే ఇస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రతి బతుకమ్మకు 18ఏండ్లు నిండిన మహిళలందరికీ కోటి 30వేల చీరలు అందిస్తే.. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఎస్‌హెచ్‌జి గ్రూపులో ఉన్న సుమారు 46 లక్షల మందికే చీ రలు ఇస్తున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో మూడులక్షల 83వేల మంది మహిళలుంటే లక్ష 99వేల మందికి చీరలు ఇస్తున్నారన్నారు. ఈ ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారే పెట్టిన అని గొప్పల చెప్పుకుంటున్నారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సిద్దిపేట నియోజక వర్గం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను జిల్లా కలెక్టర్ హైమావతితో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ మహిళలకు చీరలు పంపిణీ చేశామని...ఇక సర్పంచ్ ఎన్నికల్లో ఆడోళ్లంత ఓట్లు కాంగ్రెస్‌కు వేయండి అం టూ సిఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు మహిళలకు ఇస్తానన్నా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తానన్నా 2500 రూపాయల సంగతి ఏందన్నారు. డిసెంబర్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు 15.310 మహిళా సంఘాలకు 28.97 లక్షల వడ్డీలేని రుణాలు అందచేసినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజక వర్గంలో 3129 మహిళా గ్రూపులకు 3.61.00.000 చెక్కులను మాజీ మంత్రి హరీష్‌రావుతో కలసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ సదానందం, అడిషనల్ డిఆర్‌డిఓ జైదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇసుక మాఫియా రాజ్యం

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇసుక మా ఫియా రాజ్యమేలుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇసుక తవ్వకాల కోసం చెక్‌డ్యాములను పేల్చివేస్తున్నారని అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలం తనుగుల శివారులో కూలిపోయిన చెక్‌డ్యాంను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే లు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డిలతో కలిసి హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా చెందిన కొందరు ఉద్దేశ్యపూర్వకంగా కూల్చివేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌ల కూల్చివేతలు పరిపాటిగా మారిందన్నారు. గతంలో హుస్సేన్మియా వాగుపై అదే విధంగా నిర్మల్ జిల్లా స్వర్ణ వాగును పేల్చివేశారని, ప్రస్తుతం మా నేరునదిపై చెక్‌డ్యామ్ పేల్చివేశారన్నారు. ఆనాగు రైతు సంక్షేమం కోసం బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.24 కోట్లతో ఏర్పాటు చేసిన చెక్‌డ్యామ్‌ను రాత్రికి రాత్రే ఇసుక మాఫియా ముసుగులో పేల్చివేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక చెక్ డ్యామ్ సైతం కట్టలేదన్నారు. బిఆర్‌ఎస్ పాలనలో 12 వేల చెక్‌డ్యామ్‌లు, 44 వేల చెరువులు, కుంటల కు మరమ్మత్తు పనులు చేశామన్నారు. హైదరాబాదులో హైడ్రా పే రుతో పేద రైతుల ఇండ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. మానేరుపై చెక్‌డ్యామ్ కూల్చి మూడు రోజులైనా ఇప్పటివరకు కూల్చిన వా రిని పట్టుకోలేదన్నారు. చెక్‌డ్యామ్‌ను కట్టిన రాఘవ కన్‌స్ట్రక్షన్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీసులు విచారణ జరిపి నిందితులైన ఇసుకమాఫియాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.23 కోట్లు రికవరీ చేసి చెక్‌డ్యామ్‌ను మళ్లీ కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్లు రమేష్, పొనగంటి సంపత్, పెద్దపల్లి జిల్లా, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలో పెండింగ్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు డిసెంబర్ 31లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పెండింగ్ ఎస్సి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు, ప్రైవేట్ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఎస్‌సి విద్యార్థికి ఈ స్కాలర్ షిప్ చేరే విధంగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 5 నుంచి ఎనిమిదవ తరగతి చదివే ఎస్‌సి బాలికలకు సంవత్సరానికి రూ.1500, బాలురకు సంవత్సరానికి రూ.1000, 9, 10వ తరగతి చదివే బాల బాలికలకు సంవత్సరానికి 3500 రూపాయల స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ప్రీ మెట్రిక్, దరఖాస్తులను పూర్తి స్థాయిలో వెంటనే డిసెంబర్ 31లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్‌సి విద్యార్థుల్లో పెండింగ్ స్కాలర్ షిప్ దరఖాస్తులు సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న బృందాలుగా విభజిస్తూ వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చూడాలని తెలిపారు. పాఠశాలల వద్ద ఎస్సి విద్యార్థుల సమర్పించిన స్కాలర్షిప్ దరఖాస్తు హార్డ్ కాపీలను విద్యార్థుల బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తిచేసి ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాలల్లో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సి విద్యార్థులకు వెంటనే సమాచారం అందించి ఈ రోజు https:// telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లోదరఖాస్తు చేసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్.డబ్ల్యూ.ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్:** రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో పోలీస్‌కమిషనర్ సిపి గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్‌అండ్‌బి, రవాణాశాఖ, ఆర్‌టిసి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రత చర్యలు అనే అంశంపై పూర్తిస్థాయిలో సమీక్షించారు. పవర్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్న ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, సిపి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్ మున్సిపల్ నేషనల్ హైవే ఆర్‌అండ్‌బి, ఆర్‌టిసి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో ప్రజలు కూడా సహకరించాలన్నారు. వాహనదారులు, ప్రజలు, ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటి నియంత్రణకు భద్రత చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్‌డిఒ శ్రీకాంత్ చక్రవర్తి, ఎసిపిలు విజయ్‌కుమార్, వెంకటస్వామి, శ్రీనివాస్ జి, యాదగిరి స్వామి, పలువు రుసిఐలు,ఎస్ఐలుఅధికారులు,తదితరులున్నారు.

## మహిళా రైతులకు రూ.1.07 కోట్ల వ్యవసాయ పరికరాలు పంపిణీ


సిద్దిపేట కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ1.07 కోట్ల 80వేల నిధులను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడించారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్. సిద్దిపేట, దుబ్బాక, జనగామ, మానకోండూరుని యోజకవర్గాల్లో ఎంపికైన 171 మహిళా రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో మహిళ రైతులకు వ్యవసాయ పరికరాలు కలెక్టర్ హైమావతి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రుంగంలో యాంత్రీకరణ వినియోగం సంవత్సరానికి కొత్త దశకు చేరు టకుంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా రైతులు యాంత్రీకరణ మరింతగా వినియోగించి ఉత్పాదకతను పెంచుకోవాలన్నారు. రబీ సీజన్ కోసం అవసరమైన పరికరాలు సబ్సిడీపై అందించటం ద్వారా రై తులకు మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అయిల్‌పామ్, సా గు రైతులు కోరుతున్న బ్రష్ కట్టర్ తదితర యంత్రాలను కూడ త్వరితగతిన అందచేసి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం రైతులతో మా ట్లాడి వారి పంటల సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ స్వరూపరాణి, సహాయ సంచాలకులు, ఇతర శాఖాధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పథకాలు అమలు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు..**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ.100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ శ్రీరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దా దాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సిఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగుపై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకుఇబ్బందులుకలుగకుండాఏర్పాట్లు చేయిస్తున్నామనివిప్ పేర్కొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతితో..**

మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మన్ రాములు నాయక్, తిరుపతి, రాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డిఆర్‌డిఒ శేషాద్రి, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

# క్రీడ

## ఆఖరి రోజు అద్భుతం జరిగేనా?



గౌహతి టెస్టులో సమిష్టి వైఫల్యంతో భారత జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా ఉంది. విజయంపై ఆశలు ఆవిరైన వేళ.. కనీసం డ్రా కూడా అసాధ్యం అనిపిస్తోంది. మన బ్యాటర్లు కుప్పకూలిన చోట.. దక్షిణాఫ్రికా భారీ స్కోర్ చేసి మ్యాచ్‌పై పట్టుబిగించింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా బాధ్యతగా ఆడాల్సిన ఓపెనర్లు 21 పరుగులకే పెవిలియన్ చేరారు. దాంతో.. నాలుగో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 27 పరుగులు చేసింది. ఇంకా విజయానికి 522 పరుగులు కావాలి. ఎనిమిది వికెట్లు ఉన్నా.. సిరీస్ సమం చేయాలంటే సఫారీ బౌలర్లను కాచుకొని రోజంతా నిలబడడం గగనమే. సిరీస్‌లో వెనకబడిన భారత జట్టు గువాహటిలోనూ అదే తడబాటు కొనసాగిస్తోంది. మ్యాచ్‌పై పట్టు సాధించే అవకాశాల్ని సృష్టించుకోలేకపోయింది. నాలుగో రోజు దక్షిణాఫ్రికా బ్యాటర్లకు కళ్లెం వేయలేక భారీ స్కోర్ సమర్పించుకుంది. సఫారీ టీమ్ రెండో ఇన్నింగ్స్‌ను 260/5 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం 549 లక్ష్యంతో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియాకు మార్కో జాన్సెన్ షాకిస్తూ.. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(13)ను పెవిలియన్ పంపాడు. కాసేపటికే నాలుగు పరుగుల తేడాతో కేఎల్ రాహుల్(6)ను హార్మర్‌ను బౌల్డ్ చేశాడు. అనంతరం.. నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(4 నాటౌట్).. సాయి సుదర్శన్ (2 నాటౌట్) వికెట్ కాచుకున్నారు. దాంతో, నాలుగో రోజు ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. సిరీస్ సమం చేయాలంటే ఐదో రోజు మిడిలార్డర్ బ్యాటర్లు గొప్పగా పోరాడాల్సి ఉంది. అలా కాదని మళ్లీ చేతులెత్తేశారంటే సఫారీ జట్టు క్లీన్‌స్వీప్ చేయడం పక్కా.

### స్టబ్స్, జోర్జి దూకుడు



తొలి రెండు రోజు నుంచి ఆధిపత్యం చెలాయించిన దక్షిణాఫ్రికా గువాహటి టెస్టులో డ్రైవింగ్ సీట్లో ఉంది. రోడ్డులాంటి ట్రాక్ మీద భారత బౌలర్లు ప్రభావం చూపలేకపోవడంతో ట్రిస్టన్ స్టబ్స్(94), టోనీ డీజోర్జి(49)లు సఫారీలకు భారీ ఆధిక్యం అందించారు. మార్కో జాన్సెన్(648) చెలరేగడంతో టీమిండియాను 201కే ఆలౌట్ చేసిన.. పర్యాటక జట్టు నాలుగో రోజూ అదరగొట్టింది. ఓవర్ నైట్ స్కోర్‌తో ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లను తొలి సెషన్లోనే రవీంద్ర జడేజా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ తెంబా బవుమా(3)ను సుందర్ వెనక్కి పంపాడు. దాంతో.. ప్రత్యర్థిని రెండో సెషన్‌లోపే చుట్టేస్తారనిపించింది.

కానీ.. ట్రిస్టన్ స్టబ్స్(94), డిజోర్జి(49)లు క్రీజులో పతనాన్ని అడ్డుకొని స్కోర్ బోర్డును ఉరికించారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరూ సెంచరీ భాగస్వామ్యంతో సఫారీల ఆధిక్యాన్ని 450 దాటించారు. రెండో సెషన్ తర్వాత దూకుడు పెంచిన స్టబ్స్ సెంచరీ కోసం యత్నించి జడ్డూ ఓవర్లో బౌల్డయ్యాడు. 260 వద్ద అతడి వికెట్ పడిన వెంటనే బవుమా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు.

## ఈసారైనా కలల ట్రోఫీ దక్కేనా!

### లక్నో కోచ్‌గా టీ–20 స్పెషలిస్ట్..



ఐపిఎల్ కొత్త సీజన్ ముందే లక్నో సూపర్ జెయింట్స్ తమ కోచింగ్ బలాన్ని పెంచుకుంటోంది. ఇప్పటికే కేన్ విలియమ్సన్‌కు వ్యూహాత్మక సలహాదారుగా, టామ్ మూడీకి 'గ్లోబల్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కీలక బాధ్యతలు అప్పగించిన లక్నో.. తాజాగా స్పిన్ బౌలింగ్ కోచ్‌ను నియమించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ కోచ్‌గా అద్భుత ఫలితాలు సాధించిన కార్ల్ క్రోవేను తమ గూటికి తెచ్చుకుంది సంజీవ్ గొయెంకా టీమ్. నాలుగు సీజన్లుగా కప్ కోసం నిరీక్షిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంటోంది. ఈసారి ఎలాగైనా ఐపిఎల్ విజేతగా నిలవాలనే లక్ష్యంతో దిగ్గజాలకు కీలక పదవులు కట్టబెట్టిన లక్నో ఈసారి టీ20 స్పిన్ స్పెషలిస్ట్‌ను తీసుకుంది. ఇంగ్లాండ్ వెటరన్ అయిన కార్ల్ క్రోవేను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది ఫ్రాంచైజీ. ఈ విషయాన్ని తమ అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ఐపిఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్నర్లకు శిక్షణ ఇచ్చిన క్రోవేకు.. బిగ్ బాష్ లీగ్‌లో, గ్లోబల్ టీ20లోనూ పనిచేసిన అనుభవముంది. అయితే.. 50 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన క్రోవే ఇంగ్లాండ్ జాతీయ జట్టుకు మాత్రం ఒక్కమ్యాచ్ కూడా ఆడలేదు. క్రోవే కోచింగ్ స్టయిల్ కాస్త విభిన్నంగా ఉంటుంది. నెట్స్‌లో అతడు వే ఒక్కోసారి బౌలర్లను ఉద్దేశపూర్వకంగానే చెత్త బంతులు వేయమంటాడు. ఒత్తిడిలో ఈ బ్యాడ్ బాల్ ఫార్ములా గొప్పగా పనిచేస్తుందంటాడు క్రోవే. అందుకు.. కోల్‌కతా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కొన్నిసార్లు కావాలనే వైడ్స్ వేస్తుంటాడు. ఆ తర్వాత సరైన బంతితో అతడు బ్యాటర్లను ఔట్ చేయడం చూశాం.

ఐపిఎల్‌లో 2022లో అరంగేట్రం చేసిన లక్నో సూపర్ జెయింట్స్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తోంది. వరుసగా రెండుసీజన్లు ప్లే ఆఫ్స్ చేరిన ఎల్ఎస్‌జీ.. 17, 18వ సీజన్లలో నాకౌట్ దశకు ముందే టోర్నీ నుంచి నిష్క్రమించింది. పద్దెనిమిదో సీజన్ వేలంలో రూ. 27 కోట్ల రికార్డు ధరతో రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసిన లక్నో.. ఆశించిన ఫలితాన్ని మాత్రం చూడలేదు. పంత్ సారథ్యంలోని ఆ జట్టు మొదట విజయాలతో అదరగొట్టింది. కానీ, చివరకు ఆరు విజయాలతో ప్లే ఆఫ్స్ చేరలేదు. డిసెంబర్ 16న అబుధాబీలో మినీ వేలం కోసం ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి.

**లక్నో రీటైన్డ్ ప్లేయర్లు :** రిషభ్ పంత్, మర్క్‌రమ్, హిమ్మత్, అర్జున్ టెండూల్కర్, షమీ (ట్రేడ్ డీల్), ఆయుశ్ బదొని, మిచెల్ మార్ష్, అబ్దుల్ సమద్, షాబాద్, అర్షిన్, అవేశ్, సిద్ధార్థ్, దిగ్వేజ్, ప్రిన్స్, మయాంక్ , మొహ్సిన్.

**లక్నో విడుదల చేసిన ప్లేయర్లు :** రవి బిష్ణోయ్, డేవిడ్ మిల్లర్, ఆకాశ్ దీప్, షమర్ జోసెఫ్, ఆర్యన్ జుయల్, హంగర్కేకర్, యువరాజ్ చౌదరీ.

పంతొమ్మిదో సీజన్ కోసం పది జట్లు 173 మందిని అట్టిపెట్టుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లున్నారు. ఇటీవలే ట్రేడ్ పద్ధతిలో సన్‌రైజర్స్ నుంచి రూ.10 కోట్లకు సీనియర్ పేసర్ షమీని దక్కించుకున్న లక్నో.. ముంబై ఇండియన్స్‌కు శార్దూల్ ఠాకూర్‌ను అమ్మేసింది. ఆ ఫ్రాంచైజీ నుంచి అర్జున్ టెండూల్కర్‌ను రూ.30 లక్షలకు తీసుకుంది.

# మహిళ

## ఫోకస్

## ధైర్యానికి మారుపేరు క్లారా



అమెరికాలోని టెక్సాస్ నగరం.. 1880లో కేవలం 18 సంవత్సరాల వయసుగల ఒక అమ్మాయిని పోలీసులు అరెస్టు చేశారు. ఒక కౌబాయ్‌ని హత్య చేసిందని ఆమెపై అభియోగం. కేసు వివరాల్లోకి వెళితే, కమ్మరి పని చేసుకునే ఓ కార్మికుడి కుమార్తె క్లారా డాసన్, ఎప్పటి మాదిరిగానే సాయంత్రం సూర్యాస్తమ సమయంలో మార్కెట్ నుంచి ఇంటికి వంటరిగా నడుచుకుంటూ వెళుతున్నది. ఆ సమయంలో పీకలదాకా మద్యం తాగిన ఎలీ మర్సర్ అనే ఓ ఆకతాయి ఆమెను అడ్డగించాడు. అతను రౌడీషీటర్ కూడా కావడంతో క్లారాను వేధించడాన్ని చూసి కూడా ఎవరూ స్పందించలేదు. రోడ్డు పక్కకు లాక్కొనివెళ్లి, బలాత్కారం చేయడానికి ప్రయత్నించాడు. క్లారా ప్రతిఘటించడంతో పెనుగులాట జరిగింది. ఎలీ తుపాకి కవరు నుంచి కింద పడడాన్ని గమనించిన క్లారా వెంటనే దానిని తీసుకొని ట్రిగర్ నొక్కింది. ఎలీ నేలపై కూలిపోయిన ప్రాణాలు విడిచాడు.

ఈ ఘటన టెక్సాస్‌లో సంచలనం సృష్టించింది. పోలీసులు అమెను అరెస్టు చేసి, దోషిగా న్యాయస్థానంలో నిలబెట్టారు. తాను ఆత్మరక్షణ కోసమే తుపాకీ తీసుకొని ట్రిగర్ నొక్కినట్టు ఆమె మొత్తుకున్నా న్యాయమూర్తి వినలేదు. ఒక పురుషుడిని రోడ్డు మీద ఓ మహిళ కాల్చిచంపడం నేరమంటూ పేర్కొన్నాడు. విచారణ జరుగుతున్న సమయంలో న్యాయమూర్తి ఒక్కసారి కూడా క్లారా వైపు చూడకపోవడం అతని అహంకారానికి, పురుషాధిక్య స్వభావానికి అద్దం పడుతుంది. హంతకురాలిగా ప్రకటిస్తూ, క్లారాకు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించాడు. ఈ తీర్పును చాలా మంది మహిళలు వ్యతిరేకించినప్పటికీ, అప్పటి సామాజిక పరిస్థితులు, కట్టుబాట్లు, భయాల కారణంగా పెదవి విప్పలేదు. కానీ, నలుగురు మహిళలు ఎక్కడ కలిసినా క్లారా గురించే మాట్లాడుకునేవారు. తమ కుమార్తెలకు ఆమె గురించి కథలు కథలుగా చెప్పేవారు. టెక్సాస్‌లోని హన్స్‌విల్ జైలులో ఉన్న క్లారాను కథానాయికగా అభివర్ణిస్తూ, పిల్లల్లో స్ఫూర్తి నింపేవారు. మరోవైపు రాతిగోడలు.. జైలు పరిస్థితులు... క్లారాను శారీరకంగా బాధించినప్పటికీ, ఆమె ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయాయి. జైలు శిక్ష ముగించుకొని బయటకు వచ్చిన క్లారాకు వందలాది మంది మహిళలు ఘన స్వాగతం పలికారు. అమెరికాలో మహిళలకు తమ శక్తి గురించి మొదటిసారి ఆలోచన వచ్చింది. క్లారా గాథ ఎప్పటికీ అమెరికాలో మహిళలకు స్ఫూర్తినిస్తునే ఉంటుంది.

## మాతృత్వం.. ఆరోగ్య సమస్యలు..





ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఇటీవల ప్రకటించిన నివేదికలో, ప్రసవానికి ముందు, ఆ తర్వాత మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఆందోళన వ్యక్తం చేసింది. సంక్రమణ వ్యాధులను ప్రత్యేకంగా ప్రస్తావించింది. గర్భధారణ, ప్రసవం, ప్రసవానంతర కాలంలో సంక్రమణాలు తల్లి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. ప్రపంచవ్యాప్తంగా కనిపించే ప్రసవమరణాల్లో సంక్రమణ వ్యాధుల పాత్ర చాలా పెద్దది. అయితే సమర్థవంతమైన సంక్రామక నివారణ, త్వరిత గతిన గుర్తింపు, సరైన చికిత్స అందిస్తే ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. సాధారణంగా, గర్భధారణలో మహిళ శరీర రోగనిరోధక శక్తి కొంత తగ్గుతుంది. ప్రసవ సమయంలో శస్త్రచికిత్సలు, ఎపిసియాటమీ, రక్తస్రావం వంటి పరిస్థితులు సంక్రమణాల అవకాశాన్ని పెంచుతాయి. ప్రసవానంతరం పరిశుభ్రత లోపాలు, గాయాల వద్ద ఇన్ఫెక్షన్లు, మూత్రనాళ వ్యాధులు తలెత్తవచ్చు. వీటిని నిర్లక్ష్యం చేస్తే, సెప్సిస్ వంటి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీస్తాయి. ఇలాంటి సంక్రమణ వ్యాధులను పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే మాతృ మరణాల శాతం, ప్రసవ సంక్లిష్టతలు తగ్గుతాయి. తల్లి–శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆసుపత్రుల్లో చేరాల్సిన పరిస్థితులు తగ్గి, కుంబానికి, ఆరోగ్య వ్యవస్థకు భారం తగ్గుతుంది. ఇందుకోసం, గర్భిణులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. నిపుణును సంప్రదించి, రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, ఎస్‌టిఐ స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. రోగ లక్షణాలు కనిపించగానే వెంటనే వైద్య సలహా తీసుకోవాలి. సంక్రమణ వ్యాధులు దరిచేరకుండా నిలిపేందుకు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవడం అత్యవసరం. చేతులు శుభ్రం చేసుకోవడం, ఆహార పరిశుభ్రత, సురక్షితమైన నీరు, పర్యావరణ పరిశుభ్రత, ప్రసవ సమయంలో క్లీన్ బర్త్ విధానాలు, స్టెరైల్ పరికరాల వాడకం, పరిశుభ్రమైన ప్రసవ గది తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి. అవసరమైతే ప్రసవ సమయంలో యాంటీబయాటిక్ ప్రొఫిలాక్సిస్ ఇవ్వాలి. శస్త్రచికిత్సలలో శాస్త్రీయ ప్రమాణాలు పాటించాలి. సిజేరియన్ సెక్షన్ లేదా ఇతర శస్త్రచికిత్సల్లో సరైన యాంటీబయాటిక్స్, స్టెరిలైజేషన్ విధానాలు అనుసరించాలి. ప్రసవానంతర సంరక్షణపై దృష్టి కేంద్రీకరించాలి. జ్వరం, నొప్పి, దుర్వాసన వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి. తల్లి పాలిచ్చే సమయంలో ఇన్ఫెక్షన్ వ్యాప్తి నివారణ అత్యవసరం. సమర్థవంతమైన చికిత్స ఒక్కటే మెరుగైన ఫలితాలకు కీలకం. సంక్రమణాల అనుమానం వచ్చిన వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, వైద్యులు సూచించిన యాంటీబయాటిక్స్‌ను సమయానుకూలంగా వాడాలి. సెప్సిస్ ప్రమాదంలో ఉన్నవారికి ప్రత్యేక వైద్యసహాయం అవసరమవుతుంది. ఇలాంటి చర్యలు తీసుకుంటేనే ఈ చర్యలు తీసుకుంటే సంక్లిష్టతలు తగ్గి, తల్లి ఆరోగ్యం త్వరగా మెరుగుపడుతుంది.

# నిర్మాణరంగాన్ని ప్రైవేట్‌కు అప్పగించొద్దు

### కార్మికులకు వెల్ఫేర్ బోర్డుతోనే సంక్షేమ పథకాలు

### కలెక్టరేట్‌ల కార్మిక సంఘాల ధర్నా



శ్రీరాంపూర్‌లో...





కరీంనగర్‌లో...





నల్లగొండలో...

**ప్రజాపక్షం/నల్లగొండ :** భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పుతూ జారీ చేసిన జిఓ నెంబర్ 12ను సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీంలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని డిసిఎల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కెఎస్ రెడ్డి, బరిగల వెంకటేష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు బొంగరాల నరసింహ, కార్యదర్శి జి.నగేష్, బిసిడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు కేశవులు, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సంఘాల నాయకులు గుండె రవి, రెవల్లి యాదయ్య, గుండ నాగయ్య, పోలే సత్యనారాయణ, బెల్లం శివయ్య, ఎస్ సైదాచారీ, ఎ.మల్లయ్య, జె.వెంకట్రాములు, జి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ :** భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులతో చేస్తున్న సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచుతూ పెండింగ్ క్లెయిమ్స్‌కు వెంటనే నిధులు విడుదల చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జెఎసి పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అధ్యక్షతన ధర్నా నిర్వహించా రు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు శోభన్ బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బీరకాయల మల్లేష్, బాబు, పెరబోయిన స్వామి , కృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ శ్రీరాములు పాల్గొన్నారు.

**వరంగల్ :** సిఎస్‌సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జిఓ నెంబర్ 12ను తక్షణమే సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని ఎఐటియుసి రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎఐటియూసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్ధన్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఎఐసిటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, బిఎన్‌ఆర్‌కేఎస్ సిలువేరు రాజేందర్, టిఎన్టియుసి జిల్లా నాయకులు శ్యామ్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పుల రవి, బొట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు వంగాల నర్సింగ్ కుమార్, బిఎన్‌ఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్షులు సిలువేరు రాజేందర్, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా నాయకులు పంచర్ల కుమారస్వామి, సిఐటియు జిల్లా నాయకులు గుండాల ప్రభాకర్, మామిళ్ళ ఉపేందర్, బుర్రి ఆంజనేయులు, నమిల్ల కుమారస్వామి, ఏఐసిటియు జిల్లా నాయకులు ధూపాక రాజు, బిఎన్‌ఆర్‌కేఎస్ అబ్దుల్ రజాక్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బండ నర్సింగ్గం, నగర అధ్యక్షులు బిఓసి కార్మికులు రాజేష్, రమా, శైలజ, శ్రీనివాస్, రాము, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్:** భవన నిర్మాణ రంగాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని భవన నిర్మాణ కార్మిక సంఘం(ఎఐటియుసి) నాయకులు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘాల జెఎసి పిలుపు మేరకు యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఆఫీస్ సూపరింటెండెంట్ దేవి శ్యామ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, యూనియన్ జిల్లా కార్యదర్శి జాడి పోశం, అధ్యక్షులు వడ్లకొండ వెంకన్న, ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రామగిరి వెంకన్న, ఆవునూరి రాజు, ఉపాధ్యక్షులు లింగంపల్లి లింగన్న, కాసిపేట మండల అధ్యక్షుడు బండారి సత్తన్న, నాయకులు జూపాక కొమురయ్య, ఎఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్, ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

**కరీంనగర్ సిటీ :** న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు పిట్టల సమ్మయ్య, ఎడ్ల రమేష్, ఆకుల మల్లేశం, బిఓసి అధ్యక్షుడు గందె కొమురయ్య, గౌరవ అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేగుల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, కన్నం సదానందం, గోదారి లక్ష్మణ్, పొన్నం సంపత్, పుట్ట మహేష్, అందె పుల్లయ్య, గామినేని సత్యం, బొంకూరి రాములు, ఆకునూరి రమేష్, ఎల్లయ్య, మోసం తిరుపతి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మంగళవారం ఎఐటియుసి అనుబంధ సంస్థ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎఒకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గాజుల పోశెట్టి, కదారి రాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ మాట్లాడారు. కార్యక్రమంలోఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, వడ్డేపల్లి లక్ష్మణ్, కోరెపు శ్రీనివాస్, బాబు, కొమురయ్య, చంద్రయ్య, రవి చారి, మల్లయ్య, ప్రమోద్, బాలయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లాకేంద్రంలోని డిసిఎల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎఎల్ఓ నీరజకు ఎఐటియుసి జిల్లా కార్యదర్శులు ఎం.ఎ.రహమాన్, వెంకట్రాజ్యం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి శివ శంకర్, ఆర్.లక్ష్మి , నర్సింలు, బంజారా, నాగులు, లక్ష్మి , కల్పన దుర్గమ్మ, మాధవి, నీలమ్మ, యాదయ్య, రాజు కిరణ్ కుమార్, ఎల్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో...



వరంగల్‌లో...





సిరిసిల్లలో...



యాదాద్రిభువనగిరిలో...

# కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ధర్నాలు

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ పిలుపు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రాలలో నేడు (బుధవారం) జరుగు ప్రదర్శనలు, ధర్నాలను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు. మంగళవారం హు జూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో కంబాల శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా పశ్య పద్మ పాల్గొని మాట్లాడారు. రైతాంగ వీరోచిత పోరాట ఫలితంగా కేంద్ర పాలకులు 2021 డిసెంబర్ 9న రైతులకు ఇచ్చిన లిఖిత పూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్ధతు ధరల (సి2+50) గ్యారెంటీ చట్టం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా మండల కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వరి ధాన్యం తేమ పరిమితి 17 శాతం నుండి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రైతుల, వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేయాలని, మైక్రో ఫైనాన్స్ దోపిడీలను అరికట్టాలని, వడ్డీలేని రుణాలు రైతులకు ఇవ్వాలని పశ్య పద్మ కోరారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మ య్య, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు దుగ్గి బ్రహ్మం, నూకల చంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## కార్పోరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేని కృషి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివారావు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పోరేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాల కల్పన జరుగుతోందని ఎంఎల్ఏ కూనంనేని సాంబ శివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ 57వ డివిజన్ పరిధిలోని గాజుల రాజం బస్తి, హనుమాన్ బస్తీ పరిధిలో రూ.35లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్, రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ అదనపు పనులకు ఎంఎల్ఏ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌళిక వసతులు కల్పించే బాధ్యతను విస్మరించబోనని, ప్రజా అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

## బీటి రహదారులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించమడే ఇందిరమ్మ ప్రభుత్వ సంకల్పమని, ఎన్నో సంవత్సరాలుగా రవాణా కొరత, కష్టసాధ్యమైన మార్గాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అశ్వాపురం మండలంలోని గొందిగూడెం, కొత్తూరు, గుండ్లమడుగు గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజల సౌకర్యాల కోసం ప్రభుత్వం ఎంత నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. మారుమూల పల్లెలకైనా బీటీ, సీసీ రోడ్లు అందించడంలో ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అశ్వాపురం మండలం గొందిగూడెం కొత్తూరు నుండి గుండ్లమడుగు వరకు 80లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు ఎంఎల్ఏ పాయం మంగళవారం భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మనిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, ఎంఈవో వీరస్వామి, ఐటీడీఏ ఏఈ ప్రసాద్, సీఐ అశోక్‌రెడ్డి, గ్రామ పంచాయితీ సెక్రెటరీలు, ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్ష్మయ్య, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు పోటు ప్రసాద్ వర్థంతి సభ

**ప్రజాపక్షం/ఖమ్మం :** దివంగత సిపిఐ నాయకుడు, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రథమ వర్థంతి సభ ఈనెల 27న ఉదయం 10 గంటలకు ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించిన పోటు ప్రసాద్ ఆ తర్వాత ఎఐటియుసి నాయకునిగా కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేసిన పోటు ప్రసాద్ తుదిశ్వాస వరకు నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని సురేష్ తెలిపారు. ఆయన కృషి, పట్టుదలను స్మరించుకుని ఆశయ సాధనకు పునరంకితమయ్యేందుకు ప్రథమ వర్థంతి సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటు ప్రసాద్ స్మారక స్తూపం గల బోనకల్ రోడ్, ఇందిరా నగర్ వద్ద ప్రత్యేక కార్యక్రమాలు చేయనున్నట్లు సురేష్ తెలిపారు.

## అభ్యుదయ, విప్లవ రచనలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను, పోరాటాలను, అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేప్పే క్రమంలో బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.విప్లవ రచనలు, పాటల ద్వారా నేటి తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించే క్రమంలో కవులు, కళాకారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశా రు. ఈ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న ఖమ్మంలో కవి సమ్మేళనం ని ర్వహించనుండగా ఆ సమ్మేళనానికి ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరవుతున్నట్లు కమిటీ కన్వీనర్, ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కమిటీలో కవులు రౌతు రవి, కొంపల్లి రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు ఉన్నట్లు లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక సావనీర్ విడుదలవుతుందని ఈ సావనీర్‌కు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్ర, ఖమ్మంజిల్లా సంస్కృతి, సాంప్రదాయా లు, పోరాటాలు, కళలు, ప్రజల జీవన విధానంపై అభ్యుదయ రచనలు, పాటలను కోరుతున్నట్లు లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల కవులు తమ రచనలను లెనిన్ శ్రీనివాస్ 9959852154కు పంపాలని లెనిన్ శ్రీనివాస్ కోరారు.

## వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** వలస ఆదివాసీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య అన్నారు. మంగళవారం వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూముల పట్ల ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు వెంటనే ఆపాలి, వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, విద్యా వైద్య విద్యుత్ రహదారుల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో యువజన సంఘం ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధనపల్లి సతీష్, మాజీ జెడ్పిటిసి గొగ్గేల లక్ష్మి, యువజన నాయకులు వజ్జ నరేష్, వలస ఆదివాసీల నాయకులు మడకం దేవా, వంజం సోనా, కోర్స మాడయ్య, అనిల్, కల్మ బొజ్జయ్య, దేవయ్య, లక్ష్మయ్య, భీమయ్య, బన్నీ, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కోయచలక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి చీరలు పంపిణీ చేశారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. రాయితీపై గ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత వి ద్యుత్, మహిళ సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టిసికి అద్దె బ స్సులు, వడ్డీ లేని రుణాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకు ని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు.పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, జిపివో రాజారత్నం, ఏఎంసి డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, మా ధంశెట్టి హన్మంతరావు, మాధంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, చెరుకూరి కృష్ణారావు, బలుసుపాటి శేషయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు... మహిళా సాధికారతకు చేయూత

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం మహిళా సాధికారితకు తార్కాణమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల ఆర్థికాభివృద్ధికి వ్యా పారవిస్తరణకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.ప్రభుత్వం ద్వారా అందుతున్న నిధులను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో రానించి మరింత మందికి ఉపాధి కల్పించే దిశగా ఎదగాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మహిళా సంఘాలు పటిష్టంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అందుకే పొదుపు సంఘాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, సహకార సంఘ అధ్యక్షులు మండే వీరహనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తహశిల్దార్ పుల్లయ్య, అదనపు డిఆర్‌డిఏ నీలేష్, చుంచుపల్లి ఎంపిడిఓ సుభాషిణి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాణానికి పటేల్ కృషి

పాదయాత్రను ప్రారంభించిన ఎంపి వద్దిరాజు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నవ భారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సర్దార్ పటేల్ స్టేడియం ఆవరణలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపి వద్దిరాజు రవిచంద్ర హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒకటి చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. భారతదేశ ప్రజలను చైతన్యపరిచి ఏక తాటిపై నడిపించిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మాజీ ఎంఎల్‌సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, డివైఎస్‌వో తుంబూరు సునీల్‌రెడ్డి, ఎన్‌ఎస్ఎస్ కన్వీనర్ డా॥ నర్సింగి శ్రీనివాసరావు, గిరిజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లెనిన్ శ్రీనివాస్‌కు మరో కవితా పురస్కారం



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్‌కు మరో పురస్కారం లభించింది. విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన మల్లె తీగ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో లెనిన్ శ్రీనివాస్ రచించిన మారకపోతే మారణ శాసనమే అనే కవిత ఆలాపనకు సాహిత్య పురస్కారం లభించింది. అంగ రంగ వైభవంగా జరిగిన సభలు, కవి సమ్మేళనాల్లో లెనిన్ శ్రీనివాస్ కవిత పలువురిని ఆకట్టుకుంది. సభికుల నుండి విశేష స్పందన లభించింది. లెనిన్ శ్రీనివాస్‌ను పురస్కారంతో సత్కరించారు. సాహిత్యంలో ఒక లెజెండ్‌గా లెనిన్ శ్రీనివాస్ తయారయ్యారని ఖమ్మం జిల్లా లెనిన్ శ్రీనివాస్ సాహిత్యంలో కనపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మి షా తోపాటు కలిమిశ్రీ, జల్ది విద్యాసాగర్, వెం టకరమణ, బిక్కి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సాహితీవేత్తలు సాహిత్య సంస్థల బాధ్యులు సాధనాల వెంకటస్వామి నాయుడు, కాంతేశ్వరరావు, మలిశెట్టి కృష్ణమూర్తి, రామయ్య, వాసు, రాజేందర్, డా॥నిత్యల, వెంకట కృష్ణ, రాధా, వీరభద్రం, విజయరామరాజు, వసంత, భారతి, శైలజ, శ్రీనివాస్ లెనిన్ శ్రీనివాస్‌ను అభినందించారు.

## భూ విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రారంభం కానున్న డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో కీలక ముందడుగని, ఇది భద్రాద్రి జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం అని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీ దుగా త్వరలో ప్రారంభం కానున్న యూనివర్సిటీ ప్రాంగణాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి ఆయన పరిశీలించారు. నియోజకవర్గం ఏర్పాటు కొత్తగూడెం జిల్లాకు, నియోజకవర్గానికి దక్కిన అరుదైన గౌరవం అన్నారు. ఉమ్మడి జిల్లాలో తొలి యూనివర్సిటి ఏర్పాటుకు గర్వపడుతున్నటు చెప్పారు. ప్రపంచ స్థాయి మేధావులను త్వ రలో ఈ భూ విజ్ఞాన కేంద్రం అందించనుందని, తద్వారా కొత్తగూడెం నియోజకవర్గం పేరు ప్రపంచ పటంలో నిలుస్తుందన్నారు. ఎర్త్ సైన్సెస్ కోర్సులతో మన యువతకు బొగ్గు, ఖనిజం, ఇం ధన రంగాల్లో అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా వే లాది మ ందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు. యూనివర్సిటి ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఏ వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, మున్సిపల్ కమీషనర్ సుజాత, గ్రంథాల చైర్మన్ వీరబాబు, టిపిసిసి కార్యదర్శి నాగతసీతారాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయటమే సిఎం లక్ష్యం

ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, మహిళలు రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం వర్ధిల్లుతుందని శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎం.ఆర్ గార్డెన్స్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి హజరై సత్తుపల్లి నియోజకవర్గానికి విడుదలైన రూ.4,67,35,000 చెక్కులను డ్వాక్రా సంఘాలకు అందజేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రూ. 500 గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని బు ణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవ ంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయన్నారు. మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించిందని తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కా కుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల ని ర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్ర భుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు. దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, తోట సుజలా రాణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుగా దేచెన్నకేశవరావు, మండల అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమల్ పాషా, పింగుల సామ్యూల్, ఉడతనేని అప్పారావు, జీ వన్, సత్తుపల్లి నియోజకవర్గం 5మండలాల తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎంఎస్ లు, ఏపిఎం లు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు పోడుపట్టాలు, కుల ధ్రువీకరణ పత్రాలు

వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య డిమాండ్



**ప్రజాపక్షం/భద్రాచలం :** బ్రతుకు తెరువు కోసం పొట్ట చేతపట్టుకుని వలసలు వచ్చిన ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వాలని, వారి పిల్లల చదువులు కోసం కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వలసల వాసులను ఇక్కడి అధికారులు ద్రోహులు చిత్రీకరించి వారు సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వకుండా వేదింపులకు గురిచేస్తున్నారని, అటవీ అధికారులు సైతం పంటలను ధ్వంసంకేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పౌరులైన ఆదివాసీలు అడవుల్లో జీవించే హక్కుతో పాటు స్వదేశంలో ఏ మూలైనా బ్రతికే హక్కు ఉందని, దీనిని కాదనే అధికారం ఎవ్వరికీ లేదన్నారు. అమాయక ఆదివాసీలపై అధికారులు పెత్తనం చేస్తూ ఇష్టాను సారంగా వ్యవహరించడం సరైంది కాదని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని పోడుపట్టాలు పంపిణీ చేస్తామని చెప్పిన బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కొద్ది మందికి మాత్రమే పోడుపట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. మరో ప్రక్క ఆదివాసీల పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు కొర్రీలు పెడుతున్నారని, వలస వచ్చినంత మాత్రనా వారి పిల్లలు చదువుకోకుండా బ్రతుకులు ఎదుగూ బొదుగూ లేకుండా ఆగిపోవాల అన్నారు. ఆదివాసీల పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ వారికి కుల ధృవీకరణ పత్రాలు మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సాధనపల్లి సతీష్, మాజీ జెడ్పిటిసి గుగ్గిళ్ల లక్ష్మి, యువజన నాయకులు వజ్రా నరేష్, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు మడకం దేవా, మాడయ్య, అనీల్, రాంబాబు, కోవాసి లక్ష్మయ్య, కుంజా భీమయ్య, మేడ్ ఐత పాల్గొన్నారు.

# నాణ్యతకు తిలోదకాలు

గుత్తేదారులతో కుమ్మక్కవుతున్న ఇంజనీరింగ్ అధికారులు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఉమ్మడి జిల్లాలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్ని దత్త గుత్తేదారులు లేదా వారి అనుచరులే చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులన్ని అధికార పార్టీకి చెందిన నేతలు, ప్రజాప్రతినిధుల అనుచరులే చేస్తున్నారు. వేరే గుత్తేదారులు పోటీపడి పనులు చేసే పరిస్థితి లేదు. చాలా కోటి రూపాయల లోపు పనులు అధికార పార్టీ నాయకులే ఏదో ఒకవిధంగా చేస్తున్నారు. దత్త గుత్తేదారులు పనిచేస్తున్న మండలాల్లో మరో గుత్తేదారు అ డుగుపెట్టకుండా ప్రజాప్రతినిధులే చూసుకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రజాప్రతినిధులను కాదని పనులను దక్కించుకున్నా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని గుత్తేదారులు ఆసక్తి చూ పటం లేదు. ఈ పరిస్థితుల నడుమ గుత్తేదారులు చేసిందే పని. చూపిందే నాణ్యత అన్న రీతిగా తయారైంది. వైరా నదిపై లక్ష్మిపురం, సిరిపురం గ్రామాల మధ్య రూ. 5.31 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పి ల్లర్ కూలిపోవటంతో నాణ్యత గుట్టు మరోసారి బయట పడింది. నిర్మాణం పూర్తయి న పిల్లర్ ఒక్కసారిగా కూలిపోయింది. స రైన రీతిలో ఇనుము, సిమెంట్ ఉపయోగించక పోవటం వల్లనే పిల్లర్ కూలిపోయిందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇక్కడి పనులు పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారి గుత్తేదారులతో కుమ్మక్కై పనుల గురించి పట్టించుకోలేదని సమాచారం. నిర్మాణంలో ఉన్న పిల్లర్ కూలినా అటు ఉన్నతాధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు స్పందించలేదంటే పరిస్థితి ఉమ్మడి జిల్లాలో ఏవిధంగా ఉందో అవగతం చేసుకోవచ్చు. రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉండటం, కమిషన్ల వ్యవహారంతో అధికారులు ఏమి మాట్లాడలేని పరిస్థితి. గుత్తేదారులకు పనులకు సంబంధించి చిన్న సూచన చేసినా వెంటనే అగ్ర నాయకుల నుంచి ఫోన్లు వస్తుండటంతో ఇంజనీరింగ్ అధికారులు నోరు మెదపలేని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో గుత్తేదారులు చేసింది చూస్తుండిపోవటం తప్ప ఏమి చేయలేని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో కోట్లాది రూపాయల ప్రజాధనం గుత్తేదారల పాలు కావటంతో పాటు నాణ్యత లేమితో జరుగుతున్న పనుల భవితవ్యం ప్రశ్నార్థకమవుతుంది. పది కాలాల పాటు మన్నాల్సిన పనులు మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. గతంలో నాణ్యత విషయంలో రాజీపడని అధికార యంత్రాంగం ఇప్పుడు మ మ్మూళ్ల మత్తులో మునిగిపోతుంది. ఒక ఇంజనీరింగ్ అధికారి నాణ్యత లేమి అన్నందుకు గుత్తేదారు పక్షాన మీడియాతో ఏకంగా బేరసారాలకు దిగాడంటే అధికారుల తీరు ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. నాణ్యత లేమి పనులు చేస్తున్న గుత్తేదారుల పైన, సహకరిస్తున్న అధికారుల పైన తగు చర్యలు తీసుకోవాలి లేదంటే ప్రజల నుంచి నిరసన ఎదుర్కొనక తప్పక పోవచ్చు.

## ప్రశ్నార్థకంగా వ్యవసాయ కూలీల జీవన గమనం

రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీల జీవనం ఎంతో ప్రశ్నార్థకంగా ఉందని, రాష్ట్రంలో 55శాతం వ్యవసాయ భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో ఆధునీకరణ యంత్రాలతో వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయ కూలీలు పని దొరకక దుర్భర జీవితం గడుపుతున్నారని మాస్‌లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. ప్రతి వ్యవసాయ కూలీకి సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆ రు గ్యారంటీలను అమలు చేయాలని అ న్నారు. పాలక ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని, లేనిపక్షంలో భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ప్రజాపం థా నాయకులు బందెల వెం క య్య, వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటరెడ్డి, నరేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రంలోని ఎ మ్మెల్యే క్యాంపు కార్యాయలంలో మండలానికి చె ందిన వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ. 25,02,900 విలువైన కల్యాణల క్ష్మీ, షాది ముబాకర్ చెక్కులను పాలకుర్తి ఎమ్మె ల్యే మామిడాల యశస్వినిరెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి పథకం అన్నా రు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జా టోతు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈ దుల కంటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్‌ఓ



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా డిఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని పిహెచ్‌సిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సేవల అమలు, కిశోర రక్ష కార్యక్రమం, రోజు వారీ వైద్య పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలించారు. డిఎంహెచ్‌ఓ సిబ్బందితో మాట్లాడి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు శుభ్రత, రికార్డు నిర్వహణ, తల్లి..శిశు ఆరోగ్య పర్యవేక్షణ, పాఠశాలల ఆరోగ్య పరీక్షలు వంటి అంశాల్లో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే వైద్య సేవల నాణ్యత మరింతగా పెరుగుతుందని డిఎంహెచ్‌ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సుమన్, డాక్టర్ భవిత, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ మౌనిక, ఎంరోల్ హెచ్‌పి, సూపర్‌వైజర్ వరమ్మ, మల్లేష్ యాదవ్, టిఆర్‌టిఎస్‌కె బృందం, ఎంఎల్, హెచ్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10 గ్రామాల అంగన్‌వాడీ సెంటర్లకు మరుగుదొడ్లు మంజూరు

ప్రజాపక్షం/నెక్కొండ: అంగన్‌వాడీ సెంటర్ల పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్రభుత్వం పెద్ద నిర్ణయం తీసుకుంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 10 గ్రామాల అంగన్‌వాడీ సెంటర్లకు మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఒక్కో యూనిట్‌కు రూ.36వేల చొప్పున నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు అందుకున్నారు. ఇందులో అలంకానిపేట, రెడ్యానాయక్ తండా, సూరిపల్లి, అమీన్‌పేట, బంజరుపల్లి, హరిచంద్ర తండా, నెక్కొండ తండా, లావుడియా నాయక్ తండా, కస్నా తండా, వెంకట్‌నాయక్ తండా అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నారు. ఇందులో రెండు గ్రామాల్లో పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. మిగతా గ్రామాల్లో కూడా వెంటనే పనులు మొదలు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సిసిఐ కేంద్రాల్లో తెల్ల బంగారం రద్దీ



ప్రజాపక్షం/నెక్కొండ: తెలంగాణ రైతుల చెమట చిందించి పండించిన తెల్ల బంగారం నెక్కొండ మండల కేంద్రంలోని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వెల్లువెత్తుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు సిసిఐ కేంద్రాల వద్ద ఉదయం నుండే పత్తితో నిండిన వాహనాలు బారులు తీరి నిలిచిపోయాయి. తూకం కోసం ఎదురుచూస్తున్న రైతులతో కేంద్రాలు కిక్కిరిసిన దృశ్యం కనిపించింది. అధికారులు సకాలంలో చర్యలు తీసుకోవడంతో కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగుతున్న ఇదే సందెట్లో సడే మీయా అంటూ కొందరు మధ్యవర్తులు రైతులను ముంచే ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి నెక్కొండలో తెల్ల బంగారం ప్రవాహం మొదలై సిసిఐ కేంద్రాలు కిటకిటలాడుతున్న, మధ్యవర్తుల దందాపై అధికారులు కన్నేయాలనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

## సంగెంలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంపై ప్రజావేదిక

ప్రజాపక్షం/సంగెం: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం పనుల నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు (నవంబర్ 29, 2025) సంగెం మండల కేంద్రంలో ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులకు సంబంధించిన 16వ విడత సామాజిక తనిఖీ నివేదికలను ఈ వేదిక ద్వారా ప్రజల ముందు సమీక్షించనున్నారు. సంగెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థవరంగల్ జిల్లా, శ్రీ జి. రాంరెడ్డి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుంది. సామాజిక తనిఖీ బృందాలు ఈ నెల నవంబర్ 16 నుండి 28వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాల్లో పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, గ్రామసభల ద్వారా నివేదికలను సేకరించాయి. ప్రజావేదికలో మొత్తం 33 గ్రామ పంచాయతీలకు సంబంధించిన తనిఖీ నివేదికలను సమీక్షించి, వాటిపై ప్రజల అభిప్రాయాలను తీసుకోనున్నారు. సామాజిక తనిఖీలో వెల్లడైన అంశాలపై ఉన్నతాధికారుల సమక్షంలో చర్చించి, పథకాన్ని మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు తీసుకోనున్నారు తప్పనిసరి హాజరు కావాల్సిన అధికారులు ఈ ప్రజావేదిక ప్రాముఖ్యత దృష్ట్యా, సంగెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ( ఎంపిడిఓ) ఆదేశాల మేరకు.. మండల పరిధిలోని మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందాలు, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు మరియు మండల ప్రజా పరిషత్ స్పెషల్ ఆఫీసర్ గారలు విధిగా హాజరు కావాలని సూచించారు.

## కొనుగోలు ఆలస్యం కాకూడదు: కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ: ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని రాజవరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికపుడు తేమశాతం రాగానే కొనుగోలు చేయాలని, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఎప్పటికపుడు వారి ఖాతాలోకి నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు 1644 మంది రైతులకు రూ. 3.21కోట్లను బోనస్ డబ్బులు క్రెడిట్ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# మానుకోటలోనే రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో



### నిర్మించాలని సిపిఐ ప్రదర్శన
### రైల్వే స్టేషన్ సెంటర్లో ధర్నా

ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి రూ.903 కోట్లతో మంజూరైన రైల్వే మెయింటెనెన్స్ మానుకోటలోనే నిర్మించాలని, డిపో వేరే ప్రాంతానికి తరలించే కుట్రలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం రైల్వే స్టేషన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ మానుకోట జిల్లా కేంద్రానికి వచ్చిన రైల్వే డిపో పరిశ్రమను వేరే ప్రాంతానికి తరలించే కుట్రలు జరుగుతున్నాయని ఆ కుట్రలు మానుకొని వెంటనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పరిశ్రమను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంత నిరుద్యోగులకు విద్యార్థులకు వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి సర్కార్ స్పందించి పరిశ్రమను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో రైల్వే డిపో వస్తే సుమారు 20వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశలు పెట్టుకున్నా నిరుద్యోగులకు ఇబ్బందులు కలగకుండా చేయొద్దని వెంటనే ఇక్కడే రైల్వే పరిశ్రమ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైల్వే పరిశ్రమ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా బిజెపి కేంద్ర సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర మంత్రులు మహబూబాబాద్ జిల్లాలో పరిశ్రమ ప్రారంభమయ్యేంతవరకు కృషి చేయాలని, స్థానిక ఎంపీ ఎమ్మెల్యే కూడా చొరవచూపి పరిశ్రమ ఇక్కడే వచ్చే విధంగా చూడాలన్నారు. సిపిఐ నేతలు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి , కట్లోజు పాండురంగ చారి, తండ సందీప్, తండ సతీష్, రామచంద్రు, సారయ్య, మేక వెంకటేష్, పులి యాకయ్య, మంద శ్రీను, శివ, అలీమా,లక్ష్మి ,శ్రీకాంత్,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ చేతికి ఇందిరమ్మ శక్తి చీర



ప్రజాపక్షం/నెక్కొండ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మరొక ప్రజాహిత నిర్ణయం గ్రామాల్లో మహిళల హర్షం వెల్లివిరుస్తోంది. ఇప్పటి వరకు మహిళా సంఘాలకు మాత్రమే అందించిన ఇందిరశక్తి మహిళా చీరలు ఇప్పుడు వయసు మీద పడిన మహిళలకు, సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలకు కూడా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కొత్త నిర్ణయం వలన గ్రామాల్లో వృద్ధులకు, ఒంటరి మహిళలకు, సంఘాల్లో ఇప్పటి వరకు చేరని వారికి కూడా చీరలు అందుతుండడంతో వారు ఆనందంతో చీరల పంపిణీ కేంద్రాలకు దండ్లుగా చేరుకుంటున్నారు. ఎవరిని వదిలి పెట్టకుండా ప్రతి మహిళ చేతికి ఒక చీర అందాలన్న నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్న తీరు ప్రజల్లో మంచి చర్చనీయాంశంగా మారింది. వయస్సు, సంఘ సభ్యత్వం అంటూ ఎలాంటి తేడా లేకుండా చీరలు అందించడం ఎంతో ఆనందమని స్పందిస్తున్నారు. మొత్తానికి ప్రతి మహిళకు గౌరవం, ప్రతి ఇంటికి పండగలా మారిన ఇందిరాశక్తి చీరల పంపిణీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామాల్లో మహిళల హృదయాలను గెలుచుకుంటుంది.

## మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

### వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియ శ్రీహరి



ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్: మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్‌లో ఏర్పాటుచేసిన మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని 7 మండలాలకు సంబంధించిన 8178 మహిళా సంఘాలకు రూ. 17.36 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీ రాయితీ చెక్కులను ఆయా మండల సమాఖ్యలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. దేశంలో మహిళా సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణలోని ఆడపడుచులందరికీ సిఎం రేవంత్‌రెడ్డి ఒక అన్నలా ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ మహిళకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకవస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపి డాక్ట ర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళలు ఏ పని చేసినా చిత్తశుద్ధితో చేస్తారని అందుకే ఏ రంగంలో అయిన విజయం సాధిస్తారన్నారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రిజ్వాన్ భాష, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కడియం శ్రీ హరి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళల ఆశీర్వాదంతోనే కుటుంబాలు అయి నా ప్రభుత్వాలు అయినా నిలబడుతాయన్నారు. మహిళల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి సా ధ్యమవుతుందన్నారు .ఆర్‌డిఒడిఎస్ వెంకన్న, జనగామ జిల్లా డిపిఎం సతీష్, ఎపిఎ ం కుమారస్వామి, ఏలియా, మండల అధ్యక్షురాలు బేతి మం జుల, సరస్వతి, మంజుల వారితో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, మహిళా సంఘాల గ్రామాధ్యక్షులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రషర్ పరిశ్రమకు 'హైదరాబాద్' దెబ్బ!



ప్రజాపక్షం / వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని క్రషర్ పరిశ్రమ కు హైదరాబాద్ దెబ్బ పడుతున్నదని స్టోన్ క్రషర్ యజమానుల సంక్షేమ సంఘం (కాకతీయ స్టోన్ క్రషర్ వెల్ఫేర్ అసోసియేషన్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్ నుంచి అక్రమంగా అగ్రిగేట్ సామగ్రిని రవాణా చేసి, స్థానిక మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయించడం వలన తమ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయమై వారు డిప్యూటీ డైరెక్టర్, మైనింగ్, జియాలజీ, వరంగల్ వారికి ఒక వినతి పత్రం (తేదీ: 25.11.2023) సమర్పించారు. స్థానిక క్రషర్ యజమానులు ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి 100 శాతం రాయల్టీ చెల్లిస్తున్నప్పటికీ, హైదరాబాద్ నుంచి వస్తున్న అక్రమ రవాణా కారణంగా వారికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని అసోసియేషన్ అధ్యక్షుడు పి. మధుసూధన్ రావు తెలిపారు. ప్రస్తుతం అగ్రిగేట్ సామగ్రి ధరలో రాయల్టీ, పర్మిట్ ఖర్చులుగా రూ. 250 పెరిగాయని,దీనిలో రూ. 190 ప్రభుత్వం ఖాతాలోకి వెళ్తుండగా, మిగిలిన మొత్తం రవాణా ఖర్చుల రూపంలో ఉంటుందని, ఈ ఖర్చులు భరిస్తూనే తాము వ్యాపారం చేస్తున్నామని,ఇసుక టిప్పర్ల ముసుగులో అక్రమ రాయి రవాణా ఈ అక్రమ రవాణాకు ప్రధాన కారణం గోదావరి ఇసుకను హైదరాబాద్‌కు తరలించే శాండ్ లారీలు, టిప్పర్లు. ఇసుకను తరలించిన తర్వాత, తిరుగు ప్రయాణంలో అవి రాయల్టీ, పర్మిట్ ఫీజులు చెల్లించకుండా అగ్రిగేట్ సామగ్రిని అక్రమంగా లోడ్ చేసుకుని వరంగల్‌కు తరలిస్తున్నట్లు అసోసియేషన్ ఆరోపించింది.ధరల పోరు ఈ వాహనాలు స్థానిక క్రషర్ యూనిట్ల కంటే తక్కువ ధరకే అగ్రిగేట్‌ను విక్రయిస్తున్నాయని,ప్రభుత్వానికి నష్టం దీనివల్ల చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్న క్రషర్ ఆపరేటర్లకు ఆర్థిక నష్టం జరగడమే కాకుండా, చెల్లించని రాయల్టీలు, పర్మిట్ ఫీజుల రూపంలో ప్రభుత్వానికి భారీగా రెవెన్యూ నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఈ అక్రమ రవాణాపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానిక క్రషర్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని అసోసియేషన్ కార్యదర్శి ఎస్. నరేష్, కోశాధికారి పి. మహిపాల్ రెడ్డి సుజిత్ మధు అనిల్ తదితరులుప్రభుత్వాన్ని కోరారు. ఇది ప్రభుత్వ రెవెన్యూను కాపాడటంతో పాటు, పరిశ్రమలో నిష్పక్షపాతమైన వాణిజ్య పద్ధతులను ప్రోత్సహిస్తుందని వారు విజ్ఞప్తి చేశారు.

## మహిళా సంఘాల రుణాలు మహిళలకు ఆర్థిక భరోసా

### జిల్లా కలెక్టర్ దివాకర



ప్రజాపక్షం/ములుగు: ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని, రుణాలను సద్వినియోగించుకొని మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల 26 లక్షల 76వేల వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రారంభించి అంగరంగ వైభవంగా అమలు పరచడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని సగటు మహిళల ఆత్మ గౌరవంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక గ్రూపు సభ్యులకు రూ.20లక్షల రుణాన్ని అందించి వారిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు 2025–26 ఖరీఫ్ సీజన్‌లో 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని వాటి ద్వారా 21,364 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్ట్యా ప్రభుత్వం పెట్టుబడి సహాయం ద్వారా జిల్లాలో 1300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలను తక్షణమే అందించగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించుకున్నారని తెలిపారు. త్వరలోనే గ్రామీణ ప్రాంతంలో ఉండే నిరుపేద మహిళలు సొంతింటి కలను నెరవేర్చుకోబోతున్నారని అన్నారు. డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, ఎల్డిఎం జయ ప్రకాష్, ఎపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా పరకాల డైరీలో భాగస్వామి కావాలి

### పరకాల శాసనసభ్యుడు



ప్రజాపక్షం/హనుమకొండ : మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ రాయితీ రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి కా ర్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూ డు దఫాలుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయ డం జరిగిందని, ఇప్పుడు నాలుగో సారి ఇస్తున్నామన్నారు.4 విడుతలలో వడ్డీ లేని రుణాలు 14 కో ట్లు పంపిణీ చేశామన్నారు.పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే



ప్రజాపక్షం/వర్ధన్నపేట :వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం నమ్మకం ఆత్మవిశ్వాసం ఏర్పడిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీలోనీ ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయ ఆవరణలో పర్వతగిరి,వర్ధన్నపేట, ఐనవోలు, హసన్ పర్తి మండలాలకు చెందిన మహిళ సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీలేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ సత్య శారద, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు , జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు.

ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరఫునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల ఆర్థిక భద్రత కోసం వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ, వారి అభివృద్ధికి దారితీసే పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభు త్వం మహిళా సంఘాలకు నిధులను పారదర్శకంగా, స కాలంలో అందిస్తూ వారి ఆర్థిక శక్తిని మరింతగా పెంచే దిశగా కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.మంగళవారం ఉప్పరపల్లి క్రాస్ వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, రెండు సంవత్సరాల్లో ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఆస్పత్రి నిర్మా ణం పూర్తయితే ఆ ప్రాంతం మెడికల్ హబ్‌గా ఉండబోతుందని, ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఐనవోలు, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల ప్రజలకు మ రిన్ని వైద్య సేవలు అందుతాయన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచాక ఆసుపత్రి నిర్మాణ అనుమతి తీసుకువచ్చాన ని చెప్పారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి యంగ్ ఇం డియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుయిందని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని, నియోజకవర్గంలోని విద్యార్థులు, యువత కోసం స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి ఖ ర్చుల పాలు కాకూడదని, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి నా ణ్యమైన వైద్యం చేయించుకోవాలని, నియోజకవర్గంలో ని పేద ప్రజల కోసం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అధికంగా తీసుకువస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికిసిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమనిఅన్నారు. మ హిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, మా అమ్మ నన్ను అనునిత్యం చదువుకో అని ప్రోత్సహించేవారని, మా అమ్మ ప్రోత్సాహం వల్లనే ఇప్పుడు నేను మీ అందరి మధ్య ఉన్నానని, మహిళ తలుచుకుంటే కుటుం బం బాగుపడుతుందని, కుటుంబం బాగుంటే గ్రామం బాగుంటుందని, గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుందని, మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ప్రజా ప్రతినిధులుగా రాణించాలని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.మేము నాయకులం కాదు ప్రజా సేవకులుగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నామని, ప్రజా ప్రభుత్వానికి మహిళల ఆశీర్వాదం ఉండాలని, గ్రామాలలో చదువుకున్న మహిళలు రాజకీయాల్లోకి వచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఓరుగల్లు నారి శక్తికి ప్రతీకని, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు మహిళలే అని, వరంగల్ ఎంపి, మేయర్ పదవుల్లో కూడా మహిళలే రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, సంబంధిత అధికారులు,మహిళ సంఘం సభ్యులు,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీల్

## 'మిస్టీరియస్' సెన్సార్ పూర్తి



మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై జయ్ వల్లందాస్ నిర్మిస్తున్న 'మిస్టీరియస్' సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు మహి కోటిరెడ్డి మాట్లాడుతూ ఒక కొత్త స్టోరీ లైన్ తో పూర్తిగా సస్పెన్స్‌తో ఉన్న ఈ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులని అద్భుతంగా ఒక కొత్త అనుభూతికి లోను చేస్తుందని చెప్పారు. ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 12న 150 థియేటర్స్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత జయ్ వల్లందాస్ చెప్పారు. మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమా సహ నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉంది.

## పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో 'బైకర్'



శర్వానంద్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'బైకర్'. మోటార్‌సైకిల్ రేసర్ల ప్రేక్షకులను థ్రిల్ చేయనున్న శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, ఫస్ట్ గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. 'మెల్టీ జేబీ' వీడియో పాట కూడా ట్రెండింగ్‌ను అలరిస్తోంది. ఈ పాటతో ప్రమోషన్ ప్రారంభించారు. అయితే ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసి డిసెంబర్ 6న థియేటర్లలోకి తీసుకురదానికి సన్నాహాలు చేస్తున్నారు. 1990, 2000 బ్యాక్ డ్రాప్‌లో సాగే బైకర్ రేసింగ్ యాక్షన్‌తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. స్పీడ్, అంబిషన్, హార్ట్‌ఫుల్ రిలేషన్‌షిప్స్‌తో మూడు జనరేషన్స్ ఒక రేసింగ్ కలతో, కుటుంబ బంధాలతో సాగే అద్భుతమైన కథ. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జె.యువరాజ్, అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి మరో కీలమైన పాత్రల్లో కనిపిస్తారు.

## 'ఉప్పు కప్పురంబు' పాట ఆవిష్కరణ



రాజ్ తాళ్లూరి దర్శకత్వంలో విఆర్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం 'ఓం హరుడు'. వెంకట్, రవీందర్, శ్రీహరి, హెబ్బపటేల్, సలోని, నాటషా సింగ్, షానీ, ఆదిత్య, చాందిని, వేదవికా, అలీ, సుమన్ ప్రధాన పాత్రలో నటించారు. మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ఉప్పు కప్పురంబు అనే పాటను హీరో శ్రీకాంత్ ఆవిష్కరించారు. హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా 'ఉప్పు కప్పు రంబు' సాంగ్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం షోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మని జీన్స్, విశ్వ వేమూరి సంగీతం అందిస్తుండగా ఆనంద్ మారుకుర్తి డీవోపీగా పని చేస్తున్నారు. ఉప్పు మారుతీ ఎడిటర్‌గా, రైటర్ భాను ప్రకాష్, సింగర్ సూర్య ఈ చిత్రానికి పనిచేశారు.

## విశ్వరూపం చూస్తారు

### ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'అఖండ–2: తాండవం'. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ మీడియా తో చిట్ చాట్ నిర్వహించారు. అఖండలో బాలకృష్ణ పాత్రని అఖండగా పరిచయం చేశారు. ఇందులో డైరెక్టర్ బోయపాటి బాలయ్య విశ్వరూపం చూపించారు. భగవంతుడి శక్తిని తీసుకున్న హీరో పాత్రని ఢీకొనాలంటే ప్రత్యర్థి క్యారెక్టర్ కూడా స్ట్రాంగ్‌గా ఉండాలి. అలాంటి విలన్ క్యారెక్టర్‌లో ఆది పినిశెట్టి కూడా అద్భుతంగా నటించారు. డైరెక్టర్ చాలా కొత్త గెటప్ ఇచ్చారు. అతని దగ్గర నెగిటివ్ ఎనర్జీ ఉంటుంది. పాజిటివ్ ఎనర్జీ అఖండ పాత్రలో ఉంటుంది. అలాంటి రెండు శక్తులు మధ్య యాక్షన్‌ని చాలా కొత్తగా కంపోజ్ చేయడం జరిగింది. టీజర్ ట్రైలర్లో గన్ త్రిశూలంతో ఉన్న యాక్షన్ సీక్వెన్స్‌ని చూసే ఉంటారు. మామూలుగా గన్ కే ఒక పవర్ ఉంటుంది. ఆ గన్‌కి ఒక త్రిశూలం పవర్, శివుని శక్తి తోడైతే ఎలా ఉంటుందో ఆ పవర్‌తో యాక్షన్ సీక్వెన్స్‌ని కంపోజ్ చేయడం జరిగింది. బాలయ్య బాబుతో మేము ఎప్పటి నుంచో వర్క్ చేస్తున్నాము. మేము అంటే బాబుకి చాలా నమ్మకం. మేము సింహ లెజెండ్ లాంటి మాస్ క్యారెక్టర్స్‌కి ఫైట్స్ డిజైన్ చేశాము. అలాంటి ఒక క్యారెక్టర్‌కి ఒక డివైన్ ఎనర్జీ తోడైతే ఎలా ఉంటుందో ఆ ఎనర్జీని తీసుకుని మేము ఇందులో ఫైట్స్ కంపోజ్ చేశాం. సినిమాలో యాక్షన్ మీరు చూస్తున్నప్పుడు గూస్‌బంప్స్ వస్తాయి. బాలయ్య ఒక అద్భుతం. మేము మంచులో నాలుగు ఐదు కోట్లు వేసుకుని సూట్‌కి వెళ్లేవాళ్లం. బాబు క్యారెక్టర్ తగ్గట్టు స్లీవ్ లెస్‌లో ఆ మంచులో నిలబడి అద్భుతమైన యాక్షన్ చేశారు. ఒక పాత్రలో అంతగా లీనమైపోయే నటుడు, పాత్ర కోసం ప్రాణాలు పెట్టే బాలకృష్ణని లాంటి నటుడు మనకు ఉండడం మనందరికీ గర్వకారణం. ఈ సినిమా చూసిన తర్వాత బాలకృష్ణ తప్పితే ఈ క్యారెక్టర్‌ని ఇంకెవరు చేయలేరని చెప్పొచ్చు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ మంచి వైబ్రేషన్ తో ఉంటారు శివ తత్వాన్ని కడుపు నిండా నింపుకునే సినిమా ఇది. సినిమా చూసి బయటికి వస్తున్నప్పుడు ఒక ధైర్యాన్ని ఫీల్ అవుతాం. ఇందులో మూడు వేరియేషన్స్ ఉన్న ఫైట్ సీక్వెన్స్ ఉన్నాయి. మొత్తం మూడు క్యారెక్టరైజేషన్ కూడా మాకు కొత్తగా చేసే అవకాశం ఇచ్చాయి.

మేము ఒక సినిమా చేస్తున్నప్పుడు అందులో జనానికి నచ్చిన అంశాలు ఏంటి తర్వాత ఇలాంటి కొత్తదనం ఇవ్వాలనిదాని గురించి ఆలోచన చేస్తాము. అలా ఆలోచిస్తున్నప్పుడు అఖండలో ఆడియన్స్ ఎలాంటి ఎలిమెంట్స్‌కైతే కనెక్ట్ అయ్యారో అంతకుమించి యాక్షన్ ఈ సినిమాలో కంపోజ్ చేయడం జరిగింది. ఒకప్పుడుతో పోల్చుకుంటే ఇప్పుడు యాక్షన్ కొరియోగ్రఫీలో చాలా కాంపిటీషన్ వచ్చింది. ప్రతి రంగంలో కాంపిటీషన్ ఉండాలి. మనం ఒక్కరమే ఉంటే అహంకారం వస్తుంది. పక్కోడు కూడా ఉంటే భయం వస్తుంది. కొత్త కొత్త స్టైల్స్ రావాలి. దాని నుంచి మేము అప్డేట్ అవ్వాలి. అక్కడి నుంచే క్రియేటివిటీ వస్తుంది.

## ఆయనకు పిచ్చి ఫ్యాన్



డైరెక్టర్ మహేష్ బాబు

రామ్ పోతినేని హీరోగా, భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఈ చిత్రం 27న థియేటర్లలోకి వస్తున్న సందర్భంగా డైరెక్టర్ మహేశ్ బాబు పి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ టైటిల్ కి చాలా మీనింగ్ ఉంది. అది మీరు సినిమా చూస్తున్నపుడు అర్థమవుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా 2002 టైం లో జరుగుతుంది. అప్పుడు రెండు రాష్ట్రాలు కలిసి ఉండేవి. కాబట్టి అలా పెట్టడం జరిగింది. కన్నడలో కూడా ఈ సినిమాని అదే టైటిల్‌తో రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమాకి ముందు 'ఆంధ్ర కింగ్' పేరు పెట్టుకున్నాను. ఒక సీన్ రాస్తున్నప్పుడు అందులో ఎవరి తాలూకా అని డైలాగ్ వస్తుంది. అప్పుడు హీరో తన ఐడెంటిటీగా ఫీల్ అవుతున్న ఎమోషన్‌ని ఆంధ్ర కింగ్ తాలూకా అని పెట్టడం జరిగింది. ఆంధ్ర కింగ్ క్యారెక్టర్ కోసం ఉపేంద్రని తీసుకోవడానికి కారణం ఏమిటంటే రానా ఉపేంద్రతో ఒక ఇంటర్వ్యూ చేయడం చూశాను. అందులో ఉపేంద్ర 'నేను బయటకంటే సినిమాలోనే రియల్ మనిషి' అని చెప్పారు. ఆ మాట నాకు చాలా కనెక్ట్ అయింది. అప్పుడే సూర్య అనే క్యారెక్టర్ ఇలా ఉంటుంది అనిపించింది. ఫ్యాన్‌ని ఆధారంగా చేసుకుని కొన్ని సినిమాల్లో వచ్చాయి కానీ ఇలాంటి కథతో సినిమా ఇప్పటివరకు సినిమా రాలేదు. ఇందులో నేను చెబుతున్న కథ కంప్లీట్ డిఫరెంట్, చాలా యూనిక్. మైత్రి మూవీ మేకర్స్‌కి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సైట్ అయ్యారు. నేను రాసుకున్న పాత్రకి గొప్ప ఎనర్జీ కావాలి. ఒక ఫ్యాన్ ఎలా బిహేవ్ చేస్తాడో ఎంత మాస్‌గా ఉంటాడో అలాంటి పెర్ఫార్మర్ కావాలి. ఇలాంటి క్యారెక్టర్‌కి రామ్ పర్ఫెక్ట్. భాగ్యశ్రీ పాత్ర ఈ కథలో చాలా కీలకం. ఒక జీవితాన్ని చూసినట్టుగా ఉంటుంది. నాకు చిన్నప్పుడు పరిచయమైంది పవన్ కళ్యాణ్, ఆయనంటే చాలా అభిమానం. అలా అని ఈ టైటిల్ పెట్టలేదు. తర్వాత సినిమాలో పనిచేస్తున్నప్పుడు మా గురువుగారు కృష్ణ వంశీకి ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు చాలా ఆరాధించేవాడిని. ఆయన నాకు ఒక గొప్ప మాట చెప్పారు. 'నీకు నేనంటే కాదు సినిమా అంటే ఇష్టం. సినిమా పట్ల ఇష్టంతో నువ్వు ఇక్కడికి వచ్చావు. నేను దానికి ఒక టూల్ లాగా ఉపయోగపడ్డాను. ఇకపై నువ్వు సినిమానే ప్రేమించాలి'. ఆ మాట నన్ను చాలా కదిలించింది. వివేక్ మెర్విన్ అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. వాళ్ల ద్వారా ప్రేక్షకుల నుంచి మరింత అటెన్షన్ వచ్చింది. చిన్ని గుండెలో నా ఫేవరెట్ సాంగ్. నిజంగా రామ్‌కి పాటలు రాసే టాలెంట్ ఉందని నాకు తెలియదు. ఆయనకి మ్యూజిక్ పట్ల విపరీతమైన నాలెడ్జ్. మ్యూజిక్ సిట్టింగ్‌కి కంపల్సరిగా వస్తారు. ఒక ట్యూన్ గురించి డిస్కస్ చేస్తున్నప్పుడు అందులో ఉన్న ఎమోషన్‌ని ఆయనే మాటలు రూపంలో చెప్పారు. అది నాకు చాలా నచ్చింది. తర్వాత పల్లవి కూడా రాశారు. అది మాకు అన్ని విధాలుగా ప్లస్ అయింది.

## 'ద్రౌపది-2' ఫస్ట్ లుక్




నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది–2'. ఈ మూవీని మోహన్.జి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన హీరోయిన్ రక్షణ ఇందుచూడన్ పోషిస్తున్న ద్రౌపది దేవీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. ద్రౌపది దేవిగా రక్షణ ఎంతో గాంభీర్యంగా, ఎంతో హుందాగా కనిపిస్తున్నారు. ఆమె కట్టూబొట్టూ, ఆహార్యం ఇలా అన్నీ కూడా మెప్పించేలా ఉన్నాయి. వెనకాల బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న సెట్ వర్క్ని చూస్తుంటే సినిమా స్కేల్ ఏంటో అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి ఫిలిప్ ఆర్ సుందర్ కెమెరా మెన్‌గా, దేవరాజ్ ఎస్ ఎడిటర్‌గా, ఎస్‌కే ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇక పోరాట సన్నివేశాల్ని యాక్షన్ సంతోష్ భారీ ఎత్తున కంపోజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు.ఈ చిత్రానికి సంగీత దర్శకుడు : జిబ్రాన్, కెమెరామెన్ : ఫిలిప్ ఆర్ సుందర్, ఎడిటర్ : దేవరాజ్ ఎస్, ఆర్ట్ డైరెక్టర్ : ఎస్ కే, స్టంట్స్ : యాక్షన్ సంతోష్, డైలాగ్స్ సామ్రాట్, నిర్మాత : సోల చక్రవర్తి,దర్శకుడు : మోహన్. జి.

## 27న రాహుల్ సిప్లిగంజ్ వివాహం



సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకు కాబోయే భార్యకు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. సినీ ఇండస్ట్రీలో ప్లే బ్యాక్ సింగర్‌గా ఎంతో మంచి సక్సెస్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. 27న వివాహ వేడుక ఎంతో అంగరంగ వైభవంగా జరగబోతోంది. ఈ వివాహ వేడుకకు సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన సెలబ్రిటీలతో పాటు రాజకీయ నాయకులు కూడా హాజరు కాబోతున్నారు. రాహుల్, హరిణ్య ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. సంగీత్ వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించారు. హరిణ్యకు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ అంటే విపరీతమైన అభిమానమట. ఈ క్రమంలోనే రాహుల్ తన సంగీత్ వేడుకకు చాహల్‌ను ఆహ్వానించడంతో హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయని చెప్పాలి. ప్రస్తుతం చాహల్తో కలిసి దిగిన ఫోటోలను హరిణ్య రెడ్డి సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# హైదరాబాద్ హెరిటేజ్ రన్-2026

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్ మహానగర అపురూపమైన చరిత్రను, వాస్తు నిర్మాణ వైభవాన్ని, ఉజ్వలమైన స్ఫూర్తిని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించడానికి హైదరాబాద్ హెరిటేజ్ రన్ (హెచ్‌హెచ్ఆర్)2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమ వివరాల్ని చారిత్రక తారామతి బారామతి వేదికగా మంగళవారం వెల్లడించారు. ఈవెంట్‌కు తెలంగాణ టూరిజం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (ఎస్ఎటిఎస్) సహకారం అందిస్తున్నాయని తెలిపారు.

హైదరాబాద్ మహానగర వైభవాన్ని, చారిత్రక ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు తారామతి బారామతి ని వేదికగా ఎంచుకున్నామని చెప్పారు. 'ఈ హైదరాబాద్ హెరిటేజ్ రన్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదు ఇది క్రీడలు, పర్యాటకం, సాంస్కృతిక గర్వానికి సంబంధించిన మహా వేడుక. 'చార్మినార్ నుంచి కుతుబ్ షాహీ సమాధుల వరకు' మార్గాన్ని సజీవ వారసత్వ కారిడార్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. . దీని ద్వారా హైదరాబాద్‌ను వారసత్వ క్రీడా పర్యాటకానికి ప్రపంచ గమ్యస్థానంగా సుస్థిరం చేయాలనేదే మా లక్ష్యం.' అని అన్నారు. హైదరాబాద్ నగర వాసులు, యువత క్రీడాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని, హైదరాబాద్ హెరిటేజ్ రన్‌ను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి క్రాంతి వల్లూరుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి

### ఎఐఎస్ఎఫ్- ఒయు 25వ మహాసభలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం




ప్రజాపక్షం/హైదరాబాద్: దేశవ్యాప్తంగా నెలకొన్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ రంగ సమస్యల పై విద్యార్థులు పిడికిలి బిగించి ఉద్యమించాలని ఎంఎల్‌సి, సిపిఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్–ఒయు) 25వ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అటు స్వాతంత్ర్య పోరాటం, ఇటు మలితెలంగాణ ఉద్యమాల్లో ఎఐఎస్ఎఫ్ పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం (ఎన్ఇపి 2020) అమలు చేస్తూ పేద, బలహీనవర్గాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని మండిపడ్డారు. ఇక, పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటి అభివృద్ధికి సరైన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించి, నిర్వీర్యం చేసే కుట్ర చేసిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఇటీవల ఒయు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఇచ్చిన హామీలను నెరవేర్చి వర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. దివంగత భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని అందుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఎంఎల్‌సి సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్, సైబర్ నేరాల నివారణ ' అంశం పై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ సాంస్కృతిక మండలి సభ్యులు పల్లె నరసింహ తన బృందం చేపట్టిన కళా ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంజాయ్ పేరుతో గంజాయి సేవించవద్దు. తల్లిదండ్రులు, సమాజానికి హాని తలపెట్టవద్దు అంటూ నరసింహ పాటలు ఆలపించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ సిఐ రవికుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ పై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్, అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య, నాయకులు ఉప్పల ఉదయ్ కుమార్, భగత్, రమేష్, దొండి రామ్, ఆర్. శ్రీశైలం మధు, మహేష్, అనిల్, ఉదయ్, ఉమ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శం

### టైగర్ ప్రొటెక్షన్ సెల్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/హైదరాబాద్: టెక్నాలజీని ఉపయోగించి వన్యప్రాణి సంరక్షణ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలో వన్యప్రాణి భద్రతా టీం చేస్తున్న పనిని ఆమె అభినందించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం తన చాంబర్‌లో... దేశంలోనే మొదటిసారి ఇలాంటి టైగర్ ప్రొటెక్షన్ సెల్‌ను ఆమె ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ అంశాన్ని నవంబర్ 28న ఐసిసిసి, హైదరాబాద్‌లో జరుగబోయే తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని మంత్రి ఫారెస్టు ఉన్నతాధికారులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. అటవీ, జూ శాఖల అధికారులు, సిబ్బంది వన్యప్రాణి రక్షణ కోసం ఇంకా ఎక్కువ నిబద్ధతతో పనిచేయాలని ఆమె ప్రోత్సహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో, వన్యప్రాణుల భద్రతకు, ప్రజల రక్షణకు కొత్తగా హైటెక్ టైగర్ మానిటరింగ్ సెల్ మరియు కమాండ్ హబ్ ఏర్పాటయిందని మంత్రి వివరించారు. ఈ పరిణామంతో పులుల సంచారం, టైగర్ రిజర్వులను తక్షణమే పర్యవేక్షించవచ్చని తెలిపారు. హైదరాబాదులోని స్టేట్ కమాండ్ సెంటర్‌కు, మన్ననూరు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), మంచిర్యాల (కవల్ టైగర్ రిజర్వ్) లోని కొత్త రీజినల్ సెంటర్లు జత చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. పులుల కదలికలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు సిసిటివిలు, కెమెరా ట్రాప్స్, జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను ఉపయోగిస్తున్నామని మంత్రి చెప్పారు. దీంతో వేటగాళ్ల ప్రవేశం లేదా అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి అడ్డుకోవచ్చని వివరించారు. దాంతోపాటు, అటవీ ప్రాంతాల పక్కన నివసించే ప్రజల రక్షణ కూడా ఈ వ్యవస్థతో మరింత బలపడుతుందని తెలిపారు. పులి గ్రామాలకు చేరువైనప్పుడు వెంటనే అలర్ట్ వచ్చి, బృందాలు త్వరగా స్పందించి ప్రమాదాన్ని నివారించగలవని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

ప్రతి రోజూ సాయంత్రం 5:30లోపు ఫీల్డ్ ఆఫీసర్లు తమ నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సమావేశంలో మంత్రికి అధికారులు వివరించారు. దాంతో ప్రభుత్వం ప్రతిరోజూ పక్కా సమాచారం పొందుతూ వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డేటాను టిజిఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు. టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణ మరింత బలపడుతున్నదని గుర్తు చేశారు. ఈ కొత్త టైగర్ మానిటరింగ్ సెల్ అటవులను మరింత సురక్షితం చేస్తుందని, సిబ్బందికి మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో వన్యప్రాణుల భవిష్యత్తును కాపాడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ, వైల్డ్‌ఫ్ చీఫ్ వార్డెన్ ఎలు సింగ్ మేరు, డైరెక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సంబంధం లేదు (మొదటి పేజీ తరువాయి)

పంపుతున్నారు..? ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యం. ఒకసారి ఆర్మీ యూనిఫాం ధరించాక వ్యక్తిగత అభిప్రాయాలు, విశ్వాసాలకు తావుండకూడదు. ఆ వ్యక్తి అత్యుత్తమంగా విధులు నిర్వర్తించే అధికారే అయ్యుండొచ్చు.. ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరించేటువంటి దుందుడుకు స్వభావం ఆర్మీకి సరిపోదు అని కోర్టు పేర్కొంది. ఈ కేసు విచారణ సందర్భంగా కమలేశన్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఒకేఒక్క ఉల్లంఘనకే ఆయన్ను తొలగించారు. హోలీ, దీపావళి వంటి పండగల్లో పాల్గొని ఇతర మతాల వ్యక్తులతో గౌరవంగా వ్యవహరిస్తుంటారు. అన్ని రెజిమెంటల్ కేంద్ర కార్యాలయాల్లో సర్వ ధర్మస్థలం (అన్ని మతాలకు చిహ్నమైన నిర్మాణం) ఉంటుంది. అలాగాకుండా పంజాబ్‌లోని మమున్‌లో గురుద్వారా, ఆలయం మాత్రమే ఉన్నాయి. అధికారులు ఇచ్చిన ఆదేశాల్లో గర్భగుడిలోకి ప్రవేశించడానికి మాత్రమే ఆయన నిరాకరించారు. ఆయన దుందుడుకు స్వభావం ఉన్న వ్యక్తి కాదు. ఆర్మీలో చేరడం వల్ల తన మతపరమైన గుర్తింపును కోల్పోయారు. ఆయన గుడి, గురుద్వారాలోకి వెళ్లారు కానీ.. పూజ చేయమన్నప్పుడే ఆగిపోయారు. ఆ మాత్రం స్వేచ్ఛను రాజ్యాంగం ఇచ్చింది అని కోర్టుకు వెల్లడించారు. అయితే ఈ వాదనతో కోర్టు అంగీకరించలేదు.

## నేడు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు (మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి అధ్యక్షత వహిస్తుండగా, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు హాజరుకానున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కార్యక్రమంలో, స్పీకర్, ఉపరాష్ట్రపతి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగిస్తారని ఆ ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ శాసనసభ విభాగం రూపొందించిన మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీ అనే తొమ్మిది భాషలలో భారత రాజ్యాంగాన్ని డిజిటల్‌గా విడుదల చేయనున్నారు. మూల రాజ్యాంగంలోని కాలిగ్రఫీపై ఒక స్మారక బుక్‌లెట్ కూడా విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా, అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, వాటి అధీన, అనుబంధ కార్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్‌పై జాతీయ ఆన్‌లైన్ క్విజ్, బ్లాగ్ లేదా వ్యాస పోటీలను కూడా ప్లాన్ చేస్తున్నారు. సమావేశాలు, సెమినార్లు, చర్చలు, లఘు చిత్రాలు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోస్టర్, పెయింటింగ్ మరియు రంగోలి పోటీలు, పంచాయతీ నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇతర రాజ్యాంగనేపథ్య కార్యకలాపాలు కూడా జరగనున్నాయి.

## వ్యవస్థకే మచ్చ (మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటోంది?' అని జస్టిస్ విక్రమ్ నాథ్ అడిగారు. దీంతో కోర్టును ఎవరూ తేలికగా తీసుకోలేరని తుషార్ మెహతా అన్నారు. కేంద్రం మూడు వారాల్లోగా కంప్లియెన్స్ అఫిడవిట్ దాఖలు చేస్తుందని చెప్పారు. '2025లో మొదటి ఎనిమిది నెలల్లో రాజస్థాన్‌లో పోలీస్ కస్టడీలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వాటిలో 7 ఘటనలు కేవలం ఉదయ్‌పుర్ డివిజన్‌లోనే జరిగాయి' మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు సెప్టెంబర్ నెలలో దీనిని సుమోటోగా స్వీకరించింది. వాస్తవానికి 2018లోనే సుప్రీంకోర్టు పోలీసు స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలను తనిఖీ చేయడానికి వీలుగా పోలీసు స్టేషన్‌లలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇక మంగళవారం సుప్రీంకోర్టు మరో కేసు (2020 ఉత్తర్వులు) విషయంలో అమికస్ క్యూరీగా సుప్రీంకోర్టుకు సాయం చేస్తున్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు కూడా విన్నది. ఈ క్రమంలోనే సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సహా అన్ని దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

### అమెరికాలో ప్రత్యక్ష ప్రసారం

విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికాలోని పోలీసు స్టేషన్లలో, జైళ్లలోని జరిగే వాటిని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారని పేర్కొంది. దీంతో 'అమెరికాలో దాదాపు రిసార్ట్ స్థాయి సౌకర్యాలు అందిస్తున్న ప్రైవేట్ జైళ్లు కూడా ఉన్నాయని' సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు. 'కస్టడీలో హింస, మరణాలపై సమోటో రిట్ పిటిషన్‌పై 11 రాష్ట్రాలు మాత్రమే సమ్మతి అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా అఫిడవిట్‌లను దాఖలు చేయలేదు. ఇందులో యూనియన్ ఆఫ్ ఇండియా కూడా ఉంది' అని సర్వోన్నత న్యాయస్థానం తన ఉత్తర్వులో పేర్కొంది. అందుకే ఇంకా అఫిడవిట్లు దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మూడు వారాల సమయం మంజూరు చేస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఒకవేళ గడువులోగా అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, ఆ రాష్ట్రాల, యూటీల హోంశాఖలోని ప్రధాన కార్యదర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com